307763

వినోదానికి కథలు, సీరియల్స్
విజ్ఞానానికి వివిధ శీర్షికలతో
రంగుల బొమ్మలతో పిల్లలను, పెద్దలను
రంజింప చేసే....
తెలుగు కామిక్స్ మాస పత్రిక
నవచిత్రకథ

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA — Regd. H/HD 231

సంపుటం: 77 సంచిక: 261 — ఉదయం — హైదరాబాదు శనివారం 22-12-90 — పుటలు: 8 వెల: 1-30 పైసలు (విమానంద్వారా సర్వత్రి 50 పైసలు అదనం)

రుచిలో నెం.1
కేన్ వక్కపొడి
దక్షిణ భారతదేశపు నెం.1 వక్కపొడి

కొత్తకాబినెట్ ప్రమాణస్వీకారం నేడే

తొలివిడత 18మంది

న్యూఢిల్లీ, డిసెంబర్ 21: రెండంచెలమంత్రివర్గాన్నిఏర్పాటు చేస్తామనీ, మొదటి దఫాగా శనివారం 18 మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేస్తారని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దన్‌రెడ్డి ఇక్కడ ప్రకటించారు.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రాజీవ్‌గాంధీతో రెండోసారి చర్చలు జరిపిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ క్యాబినెట్ మంత్రులసంఖ్య మంత్రివర్గసభ్యుల పేర్ల విషయమై తన ప్రతిపాదనలను పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ ఆమోదించినట్లు ఆయన తెలిపారు. ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ ముఖ్యమంత్రి శ్రీ జనార్దన్‌రెడ్డి త్వరలో క్యాబినెట్‌ను విస్తరించగలమని చెల్లడించారు.

మంత్రివర్గం జాబితాను రాష్ట్ర గవర్నర్ శ్రీ కృష్ణకాంత్‌కు సమర్పించేవరకూ వారి పేర్లని వెల్లడించనని శ్రీ జనార్దన్‌రెడ్డి స్పష్టం చేశారు. శ్రీ జనార్దన్ రెడ్డి హైదరాబాద్ బయలుదేరివెళ్లారు. మంత్రివర్గసభ్యుల జాబితా ఖరారు చేసేందుకు ఆయన గత రెండు రోజులుగా పార్టీ హైకమాండ్‌తో చర్చలు జరిపారు.

రేపు ఉదయం లాల్‌బహదూర్ స్టేడియంలో మంత్రుల స్వీకారోత్సవం జరపడానికి ఏర్పాట్లు చేయవలసిందిగా సాధారణ పరిపాలనాశాఖకు ఆదేశాలు జారీ అయినట్లు తెలుస్తోంది. రాజ్‌భవనంలో పచ్చికబయలులో మంత్రుల పదవీప్రమాణస్వీకారోత్సవం నిర్వహిస్తే అహూతులకు స్థలం చాలదనే ఉద్దేశంతో స్టేడియంలో ఏర్పాటుకు నిర్ణయించినట్లు తెలిసింది.

డాక్టర్ చెన్నారెడ్డి గత ఏడాది మంత్రివర్గ ప్రమాణస్వీకారోత్సవాన్ని నిజాంకళాశాల మైదానంలో ఏర్పాటు చేశారు. అంతకుముందు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ఒక పర్యాయం లాల్‌బహదూర్ స్టేడియంలోను, 1985 సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లోను మంత్రివర్గ ప్రమాణస్వీకారోత్సవాలు జరిగాయి.

మంత్రి పదవులను ఆశించేవారిలో అధికసంఖ్యాకులు కొత్తఢిల్లీలోనే మకాంచేసి వున్నారు. వారంతా ఈరాత్రికి, రేపు ఉదయానికి రాష్ట్ర రాజధానికి చేరుకుంటారు. ఒక విధంగా రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయములాలు తాత్కాలికంగా తమ కార్యకలాపాలను ఢిల్లీకి మరలించాయి. వీరితోపాటు పార్లమెంట్ సభ్యులముఠాలుకూడా ఢిల్లీలోనే వుండి, తమ కోటాలకోసం అధిష్ఠానవర్గంపై ఒత్తిడులు తెస్తున్నట్లు చెబుతున్నారు. మంత్రివర్గ నిర్మాణం ముఖ్యమంత్రి స్వయం నిర్ణయంపైనాక, వివిధ ముఠాలు, కాంగ్రెస్ అధిష్ఠానవర్గం సిఫార్సులు ఆధారంగా వుండగలవని అనుకుంటున్నారు. మంత్రిపదవులు ఆశించేవారి సంఖ్య బాగా పెరిగిపోవడంతో అంతా అయోమయంగా తయారయినట్లు చెబుతున్నారు. డాక్టర్ చెన్నారెడ్డి మంత్రివర్గంలో పని చేసిన తొమ్మిది మందికి ఇప్పుడు శ్రీ జనార్దన్‌రెడ్డి మంత్రివర్గంలో స్థానం కల్పించవలసివుంటుందని చెబుతున్నారు. ఎ.ఐ.సి.సి(ఐ) ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల పరిశీలకుడు శ్రీ హెచ్.కె.ఎల్.భగత్ డాక్టర్ చెన్నారెడ్డి వర్గాన్ని మంత్రి వర్గంలోకి తీసుకోవలసిన విషయంలో పట్టుదలతో వున్నట్లు చెబుతున్నారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ వై.ఎస్.రాజశేఖరరెడ్డితోపాటు సుమారు 30 మంది శాసనసభ్యులు, మాజీ మంత్రులు, సర్వశ్రీ కె.రోశయ్య, జె.సి. దివాకరరెడ్డి, ఆర్.చెంగారెడ్డి, డి.కె. సమరసింహారెడ్డిగార్లను మంత్రివర్గంలోకి తీసుకోరాదని, గట్టిపట్టుపట్టినట్లు తెలుస్తోంది.

డాక్టర్ చెన్నారెడ్డిసైతం తొలుత సర్వశ్రీ రోశయ్య, జె.సి.దివాకరరెడ్డి, ఆర్.చెంగారెడ్డి, డి.కె.సమరసింహారెడ్డి విషయంలో పట్టుపట్టారనీ ఇప్పుడు

(మిగతా 7వ పేజీలో)

లాల్‌బహదూర్ స్టేడియంలో శనివారం జరిగే మంత్రివర్గ ప్రమాణస్వీకారోత్సవానికి సన్నాహాలు. ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. పి. రామారావు.

నేదురుమల్లి ప్రకటన

పర్కాలఎమ్మెల్యే కిడ్నాప్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 21: వరంగల్ జిల్లాలో బిజెపి ఎమ్మెల్యే శ్రీ వి.జైపాల్‌తోపాటు మరో ఏడుగురిని పీపుల్స్‌వార్ గ్రూపుకు చెందిన నక్సలైట్లు ఈ రోజు కిడ్నాప్ చేసినట్లు అధికారవర్గాలు తెలిపాయి.

వరకాల ఎమ్మెల్యే శ్రీ జైపాల్‌ను ఆయన మేనల్లుడు రవీందర్‌ను నక్సలైట్లు అపహరించుకుపోయారు.

ఇటీవల అరెస్టుచేసిన తమ అనుయాయులైన నక్సలైట్లను విడుదల చేయాలని వరకాలలో నిషేధాజ్ఞలను ఉపసంహరించాలని పీపుల్స్ వార్ గ్రూపుకు చెందిన నక్సలైట్లు డిమాండ్ చేశారు.

నక్సలైట్లు కిడ్నాప్ చేసిన వారిలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఎస్.బాలకృష్ణ, వరకాలలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ టి.విద్యాసాగర్‌రెడ్డి, మొగలపల్లి మండల అభివృద్ధి అధికారి శ్రీ పి.రామచంద్రరావు, విలేజి అభివృద్ధి అధికారులు శ్రీ శ్రీనివాసమూర్తి, ఎన్.రామకృష్ణయ్య, జూనియర్ అసిస్టెంట్ శ్రీ పి. శంకరయ్య ప్రభృతులు ఉన్నారు.

వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీ బి.పి. చార్య ఇతర అధికారులు ఈ విషయం తెలిసిన వెంటనే వరకాల వెళ్లారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో వార్ తీవ్రవాదులు జరపతలపెట్టిన సభకు పోలీసులు అనుమతి నిరాకరించడం, పోలీసుల ఆజ్ఞలను ధిక్కరించి సభకు జనసందోహం తరలిరావటం, పోలీసులు కాల్పులు జరపటం, ఈ కాల్పుల్లో దాదాపు 15 మంది మృతి చెందిన నేపథ్యంలో శ్రీ జైపాల్ కిడ్నాప్ సంఘటన రాజకీయవర్గాలలో తీవ్రసంచలనం కలిగించింది.

రాష్ట్రాలకు 'చంద్ర'హెచ్చరిక

బ్లాక్ మెయిల్ చేస్తే భయపడేదిలేదు!

కలకత్తా, డిసెంబర్ 21: రాష్ట్ర ప్రభుత్వాల బెదిరింపులకు కేంద్రం లొంగబోదని ప్రధాని శ్రీ చంద్రశేఖర్ స్పష్టం చేశారు. అదే సమయంలో రాష్ట్రాల పాలన వ్యవహారాలలో కేంద్రం జోక్యం చేసుకోదని కూడా తనకు మెమొరాండం సమర్పించిన కాంగ్రెస్ బృందాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ చెప్పారు.

రాష్ట్రాలకు చెందిన 'వార్ లార్డ్' కేంద్రాన్ని ప్రభావితంచేసి, బ్లాక్‌మెయిల్ చేసే రోజులు వెళ్లిపోయాయని ఆయన వ్యాఖ్యానించారు. ప్రాధాన్యతల ఆధారంగానే రాష్ట్రాలకు సంబంధించిన నిర్ణయాలు కేంద్రం తీసుకుంటుందంటూ అవసరమైతే కఠినమైనరీతిలో వ్యవహరించడానికి కూడా వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం శాంతిభద్రతలు కాపాడడంలో విఫలమైనందునే అస్సాంలో కేంద్రం జోక్యం చేసుకోవలసివచ్చిందని ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మతపరమైన ఉద్రిక్తతల కారణంగా నెలకొన్న పరిస్థితులగురించి ప్రస్తావిస్తూ ఈ విషయమై అనేక చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఇవి కొంత ఫలితాన్నిచ్చాయని కూడా ఆయన పేర్కొన్నారు. మతతత్వం రెచ్చగొట్టే వ్యక్తులపై చర్యలు తీసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు.

ప్రధాని శ్రీ చంద్రశేఖర్ శుక్రవారం ఉదయం పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసుతో ఒక గంటసేపు చర్చలు జరిపారు. ప్రధాని హోదాలో శ్రీ చంద్రశేఖర్ కలకత్తా పర్యటించడం ఇదే ప్రథమం. ఈ పర్యటనలో ప్రధాని వెంట శ్రీయుతులు సుబ్రహ్మణ్యస్వామి, ఓంప్రకాష్‌చౌతాలా, అశోక్‌సేన్ ఉన్నారు.

కేంద్రంలో కాంగ్రెస్‌తో కలిసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశంలేదని ప్రధాని శ్రీ చంద్రశేఖర్ చెప్పారు. ఈ వార్తలన్నీ పుకార్లేనని ఆయన అన్నారు. కాంగ్రెస్‌తో తమ ప్రభుత్వాన్ని అస్థిరం పాలు చేసే విభేదాలు ఏమీలేనని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఉత్తర ప్రదేశ్‌లో శ్రీ ములాయంసింగ్ ప్రభుత్వానికి ఎటువంటి ముప్పులేదని ఆయన చెప్పారు.

వెంకయ్యనాయుడుమాస్టర్ ప్లాన్

పాతబస్తీకికొత్తరక్తం!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 21: పాతబస్తీలో రోడ్లను వెడల్పు చేసే రింగు రోడ్లు నిర్మాణం పూర్తి చేయాలనీ, అక్రమంగా ఉన్న షిడ్యుల్ నీటి కనెక్షన్లను తొలగించాలనీ, నగరంలో అక్రమంగా ఉన్న 25 వేల మంది పాకిస్తానీయులను వెంటనే వెంపించివేయాలనీ భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వెంకయ్యనాయుడు సూచించారు. పాతబస్తీలో అల్లర్లకు అవకాశం లేకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి వివిధ నాయకుల నుండి ఆశించిన మేరకు శ్రీ వెంకయ్యనాయుడు కొన్ని సూచనలు చేశారు. కొన్ని ఉద్రిక్తప్రాంతాల్లో పోలీస్ పికెటింగ్‌ని మరికొంతకాలం కొనసాగించాలనీ, ప్రభుత్వ కార్యాలయాలను, మంత్రుల నివాసాలను, డిజిపి, సిఆర్‌పి క్యాంపులను పాతబస్తీలోనే ఉంచాలనీ ఆయన సూచించారు. అలాగే రాయ్‌చూర్, బీదర్, గుల్బర్గాల నుండి వచ్చిన ప్రజలు ప్రభుత్వ స్థలాలలను ఆక్రమించుకుంటున్నారనీ, వెంటనే ఈ ఆక్రమణలను అరికట్టాలనీ, ప్రార్థనామందిరాల్లో రాజకీయనాయకుల ప్రసంగాలకి అనుమతి ఇవ్వరాదనీ, అన్ని మతాల ప్రార్థనా మందిరాలను తనిఖీ చేయాలనీ, మతోన్మాద ప్రభుత్వ అధికారులను దూరప్రాంతాలకు లదిలీ చేయాలనీ పోలీసు విధిలో రాజకీయనాయకుల జోక్యాన్ని అరికట్టాలనీ, పోలీస్ సంఖ్యనుకూడా పెంచాలనీ శ్రీ వెంకయ్యనాయుడు ముఖ్యమంత్రికి సూచించారు.

పాతబస్తీలో అల్లర్లు ఎవరిద్వారా మొదలైనప్పటికీ మజ్లిస్ పార్టీ ఈ అల్లర్లను కొనసాగించిందనీ, మున్సిపాలిటీలో మజ్లిస్ పార్టీకి ఇస్తున్న మద్దతును తెలు

(మిగతా 7వ పేజీలో)

పాతబస్తీమారణకాండకుకరసేవేకారణం

నేదురుమల్లి విచారణలో అసమ్మతి నిర్దోషి

న్యూఢిల్లీ, డిసెంబర్ 21: అయోధ్యలో విశ్వహిందూపరిషత్ తలపెట్టిన 'కరసేవ' హైదరాబాద్ పాతబస్తీలో అల్లర్లకు కారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.జనార్దన్ రెడ్డి. ఆరోపించారు. మతపరమైన హింసాకాండను అరికట్టడానికి రాష్ట్రప్రభుత్వం దీర్ఘకాలికమైన ప్రణాళికలు చేపడుతుందని యు.ఎన్.ఐ.కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చెప్పారు.

ఇటువల జరిగిన అల్లర్లు పునరావృతం కాకుండా తీసుకోవలసిన చర్యల గురించి ప్రణాళిక తయారుచేయవలసిందిగా పాలనాయంత్రాంగాన్ని ఆదేశించినట్లు శ్రీ రెడ్డి వెల్లడించారు. పాతనగరంలో మతపరమైన హింసాకాండ ప్రజ్వరిల్లి 100 మందికిపైగా బలితీసుకోవడంతో శ్రీ చెన్నారెడ్డి రాజీనామా వ్యాపసంగా శ్రీ జనార్దన్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టారు.

కాంగ్రెస్‌కు తెలిసే హైదరాబాద్‌లో అల్లర్లు జరిగాయంటూ మాజీప్రధాని శ్రీ వి.పి.సింగ్ చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. వీటిని అరికట్టాలనే రాజకీయ దృఢ సైఖరి కాంగ్రెస్‌కు లేదంటూ శ్రీ సింగ్ చేసిన ఆరోపణలపై తీవ్రంగా ప్రతిస్పందిస్తూ 1984, 85 లలో తెలుగుదేశం అధికారంలో ఇటువంటి సంఘటనలే జరిగాయని ఆయన చెప్పారు.

తనను అధికారం నుండి దించడానికి కాంగ్రెస్ అసమ్మతివాదులు హింసాకాండ రెచ్చగొట్టారంటూ మాజీముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి చేసిన ఆరోపణలపై వదవి చేపట్టిన వెంటనే విచారణ జరిపించినట్లు ఆయన వెల్లడించారు. విచారణలో ఆరోపణలు వాస్తవం కాదని తేలినట్లుకూడా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చెప్పారు.

తెలంగాణా ప్రాంతంలో నక్సలైట్ల పట్ల అనుసరించే వైఖరిలో ఎటువంటి మార్పు ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. సామాన్య పౌరులు చట్టం ఉల్లంఘించినపుడు చర్యలు తీసుకొన్నట్లుగానే నక్సలైట్లపై చర్యలు తీసుకొంటామని ఆయన పేర్కొన్నారు.

కృష్ణా జలాల పంపిణీ వివాదం పరిష్కారం నిమిత్తం కర్ణాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులతో చర్చలు జరపనున్నట్లు ఆయన వెల్లడించారు. సమావేశస్థలి, తేది త్వరలో ఖరారు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాజకీయచిత్తశుద్ధి కనబరిస్తే ఈ సమస్య అందరికీ ఆమోదయోగ్యంగా పరిష్కృతం కాగలదన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు.

మద్రాసు నగరానికి మంచినీరందించే 'తెలుగుగంగ' పథకం ఆలస్యం కావడానికి గత ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. ప్రభుత్వం కారణమని శ్రీ జనార్దన్‌రెడ్డి ఆరోపించారు. తమిళనాడు ప్రభుత్వం సహకరిస్తే 1993 నాటికి ఈ పథకం పూర్తికాగలదని ఆయన పేర్కొన్నారు.

డాక్టర్ చెన్నారెడ్డిని ముఖ్యమంత్రి పదవినుండి కాంగ్రెస్ అధిష్ఠానవర్గం తొలగించిందంటూ వచ్చిన వార్తలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.జనార్దన్‌రెడ్డి ఖండించారు.

అచ్చంపేటమృతులు 15

మహబూబ్‌నగర్, డిసెంబర్ 21:(న.వా.) జిల్లాలో గత రెండు మూడు రోజులుగా నక్సలైట్లు కిడ్నాప్‌చేసిన 14 మందిలో 11 మందిని వదిలిపెట్టగా, ఇంకా ముగ్గురు వారి నిర్బంధంలో ఉన్నారు. ఇంకా తమ నిర్బంధంలో ఉన్న ముగ్గురు సహకార బ్యాంక్ సూపర్‌వైజర్లని వదిలిపెట్టడానికి నక్సలైట్లు మూడు షరతులు విధించారు.

ఇక ముందు ఎప్పుడూ తాము జరుపుకునే బహిరంగ సభలకు అడ్డుతగలకూడదనీ, అచ్చంపేట, కొల్లాపూర్‌లలో పోలీసులు జరిపిన కాల్పుల మీద న్యాయవిచారణ జరిపించాలనీ, బలపాలగండి ప్రాజెక్ట్ నిర్మాణపు పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలనీ నక్సలైట్లు షరతులు విధించారు.

ఈ షరతులకు సంబంధించి కలెక్టర్ శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ ఇస్తూ ప్రజాస్వామ్య బద్ధంగా జరుపుకునే సభలకు అభ్యంతరం ఉండదనీ, పోలీసులు నిన్న జరిపిన కాల్పులమీద ఇప్పటికే మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించామనీ, బలపాలగండి ప్రాజెక్ట్ సర్వే జరుగుతున్నదని పేర్కొన్నారు.

వ్యవస్థలో సమూల మార్పులు రావాలంటే తాము చేయగలిగేది ఏమీలేదనీ, రాజ్యాంగ బద్ధంగా మాత్రమే తాము నడుచుకోగలమనీ కలెక్టర్ స్పష్టం చేశారు.

ఇది ఇలా వుండగా కన్నాడ ఎం.ఆర్.ఓ. శ్రీ సోమనాథ్ రావూర్‌ని విడుదలచేస్తూ కలెక్టర్‌కు ఒక లేఖను ఇవ్వవలసిందిగా ఆయనకు ఇచ్చి పంపించారు.

గ్రామాల్లో అమలు జరుపుతున్న నిర్బంధాన్ని ఎత్తివేయవలసిందిగా ఎం.ఆర్.ఓ.లు ఎం.పి.పి. అధ్యక్షులూ ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావలసినదిగా వారు ఆలేఖలో కోరినట్లు తెల్పింది. అయితే ఈ కాల్పుల్లో మరణించింది ముగ్గురు మాత్రం కాదనీ, 15 మందిపై చిలుకు మరణించారని తెలుస్తోంది ఇంకా పోలీసు నిర్బంధంలో ఉన్న తమ సహచరులు 31 మందికీ ప్రభుత్వమే బెయిల్ మంజూరు చేసి విడిపించవలసినదిగా వారు ఆలేఖలో డిమాండ్ చేశారు. ఇంకా అచ్చంపేటలో టైగర్ ప్రాజెక్ట్‌ని ఎత్తివేయవలసిందిగా కూడా వారు కోరారు.

ఇది ఇలావుండగా, మొదట పోలీసులు లారీఛార్జీ జరిపి, బాష్పవాయువు ప్రయోగించారని అయితే జనంలోనుంచి ఒక వ్యక్తి తపంచాతో పోలీసులపై కాల్పులు జరపగా, పోలీసులు ఆత్మరక్షణ కోసమే ఎదురుకాల్పులు జరిపినట్లు జిల్లా పోలీస్ అధికారులు తెలిపారు.

కొల్లాపూర్ స్టేషన్‌పై దాడిచేసి, సహచరులను విడిపించుకోవడానికి ప్రయత్నిం

(మిగతా 7వ పేజీలో)

న్యాయవిచారణకు 'పీపుల్స్'డిమాండ్

ఎదురుకాల్పులుకానేకాదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 21: మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేటలో నిరాయుధులైన ప్రజలపై పోలీసులు కాల్పులు జరిపారనీ, అవి ఎదురు కాల్పులు ఎంతమాత్రం కావనీ ఆంధ్రప్రదేశ్ జననాట్యమండలి సభ్యుడు శ్రీ గద్దర్ తెలిపారు. గురువారంనాడు మహబూబ్‌నగర్ జిల్లా రైతుకూలీ సంఘం తలపెట్టిన బహిరంగసభలో పాల్గొనడానికి తాను, తన సహోదరులతో నల్గొండ జిల్లా మల్లెపల్లి మీదుగా డిండి మీదుగా అచ్చంపేట చేరుకున్నట్లు శ్రీ గద్దర్ తెలిపారు. అచ్చంపేట పోలీస్‌స్టేషన్‌కు ఒక కిలోమీటరు దూరంలో తమ బస్సును ఆపి లారీచార్జి చేశారనీ, తనను తుపాకీ మడమతో కొట్టారనీ, తన సహచరునికి లారీటెబ్బలతో ఎడం చెయ్యి వాచిపోయిందనీ ఆయన తెలిపారు. తదనంతరం తమ బృందాన్ని కస్టడీలోకి తీసుకొని గురువారం రాత్రి 8.30 నుంచి 11 గం.ల దాకా పోలీస్‌స్టేషన్‌లో ఉంచినట్లు ఆయన తెలిపారు. 'మేమిక్కడ చూసిన, విన్న దృశ్యాలు, వార్తలు, సంఘటనలను బట్టి జిల్లాలో కొల్లాపూర్, గద్వాల, అచ్చంపేట మొదలైన ప్రాంతాల్లో నలువైపుల, అటవీ ప్రాంతాల్లోనూ పలుహోట్ల పోలీసులు కాల్పులు జరిపారు. పేల సంఖ్యలో అరెస్టులు చేశారు. వేలాది మందిని లారీలతో, తుపాకీ మడమలతో కొట్టారు. పదకొండు గంటలకు హైద్రాబాద్‌కి వచ్చే బస్సులో మమ్మల్ని పోలీసు ఎస్కార్ట్‌తో బలవంతంగా ఎక్కించి గొలిగూడా బస్‌స్టేషన్ దాకా పంపించారు. ఈ కాల్పుల్లో ఐదుగురో ఇంకా ఎక్కువగానో మరణించి ఉంటారు. ఎంతమంది మరణించి ఉంటారో ఇప్పుడే చెప్పడం కూడా కష్టసాధ్యం' అని శ్రీ గద్దర్ తెలిపారు.

19వ తేదీ ప్రాంతీయ వార్తల్లోను, 20వ తేదీ ప్రాంతీయ వార్తల్లోను అచ్చంపేట సభకు అనుమతి ఇచ్చినట్లు కలెక్టర్ చేసిన ప్రకటన విన్నాకనే గుంటూరులో ఉన్న జననాట్యమండలి బృందం అచ్చంపేటకు బయల్దేరిందనీ, జిల్లా నలువైపుల నుండీ వేలాది మంది ప్రజలుకూడా ఈ వార్తలు విన్నాకనే సభకు తరలరనీ అచ్చంపేట చేరుకొన్నాక తాను అర్థం చేసుకొన్నట్లు ఆయన తెలిపారు. అంటే జనానికి తప్పుడు సమాచారం స్వయంగా రేడియో ద్వారా అందించిన అధికారులు తీరా జనం కదిలివచ్చాక నిషేధాజ్ఞలు, అప్రకటిత కర్ఫ్యూ విధించి వేధింపు చర్యలు, లారీఛార్జీలు, కాల్పులు జరపతలపెట్టారనేది స్పష్టం అని శ్రీ గద్దర్ అన్నారు.

అమాయకులు నిరాయుధులైన ప్రజల్ని చంపి విప్లవోద్యమంపై బాధ్యత నెట్టాలని ప్రభుత్వం కుట్ర చేస్తున్నదనీ ఈ కాల్పుల చర్య రుజువు చేస్తున్నదనీ, ప్రజల వాక్, సభా స్వాతంత్ర్యాలపై ఈ సరికొత్తదాడిని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పోలీసు కాల్పులపై న్యాయవిచారణ చేసి నేరస్తులను శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. సభ జరుపుకొనే జన్మహక్కుకోసం ప్రాణాలర్పించిన ప్రజలకు ఆయన జోహార్లర్పించారు.

గుమ్మడినర్సయ్యఖండన

అచ్చంపేటలో పీపుల్స్‌వార్ గ్రూపుకు చెందిన రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో జరిగే సభకు వస్తున్న ప్రజలపై 'విచక్షణా రహితంగా కాల్పులు జరిపి భీతావహం సృష్టించిన పోలీసుల పైశాచిక దాడిని' ఖమ్మం జిల్లా ఇల్లెందు శాసనసభ్యుడు శ్రీ గుమ్మడి నర్సయ్య ఖండించారు. ఈ కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన ఏడుగురి కుటుంబాలకు ఆయన తన సానుభూతిని తెలిపారు. ఈ సంఘటనపై న్యాయవిచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అచ్చంపేట సంఘటనపై గద్దర్

అగ్నివేశ్ ఆరోపణ అబద్ధం: సుధీర్

ఆపాపంమాదికాదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 21: పాతనగరంలో మారణకాండ వెనుక కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీయుతులు పి. సుధీర్‌కుమార్, ముఖేష్ హస్తం ఉన్నదని రాష్ట్ర పౌరహక్కులసంఘం అధ్యక్షుడు శ్రీ కన్నాభిరాన్, బంధుముక్తి మోర్చా నాయకుడు స్వామి అగ్నివేశ్ ప్రభృతులు చేసిన ఆరోపణలను కాంగ్రెస్‌పార్టీకి చెందిన తొమ్మిదిమంది ఎమ్మెల్యేలు తీవ్రంగా ఖండించారు.

పాతనగరంలో జరిగిన మారణకాండపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచేత విచారణ జరిపించాలని, ఈ విచారణాసంఘం పరిధిలోనాంశంలో మారణకాండలో ఇద్దరు శాసనసభ్యుల హస్తం ఉన్నదని వచ్చిన ఆరోపణలను కూడా చేర్చవలసిందిగా వారు ముఖ్యమంత్రి శ్రీ జనార్దన్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

శుక్రవారం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు శ్రీయుతులు పి.సుధీర్‌కుమార్, సంగీత వెంకటరెడ్డి, కందుల నాగార్జునరెడ్డి, వనమా వెంకటేశ్వరరావు, మంగిన గంగయ్య, కె.లక్ష్మీనారాయణ, అంబటి రాంబాబు, వై.వెంకటరెడ్డి, గోపీనాథ్ ప్రభృతులు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పాతనగరంలో హింసాకాండలో కాంగ్రెస్‌పార్టీకి చెందిన అసమ్మతివాదుల హస్తం ఉన్నదని వచ్చిన ఆరోపణలను ఖండించారు.

పాతనగరంలో దాదాపుమారణకాండపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచేత విచారణ జరిపించవలసిందిగా 29మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డాక్టర్ చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే కోరడం జరిగిందని న్యాయవిచారణలో అసలు నిందితులు ఎవరో బయటపడతారని వారు అన్నారు.

వాస్తవాలు తెలియకుండా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల హస్తం ఉన్నదని ఆరోపణలు చేయడం ఎంతమాత్రం సమంజసంకాదని వారు అన్నారు.

పాతనగరంలో హింసాకాండ విషయంపై విచారణ చేశామని ఈ నివేదికలో సుధీర్‌కుమార్, ముఖేష్ హస్తం ఉన్నట్లు తేలిందని పౌరహక్కుల సంఘం నాయకులు చేసిన విమర్శలు విచిత్రంగా ఉన్నాయని వారు అసలు వాస్తవాలు ఏ విధంగా నిర్ధారించాలో తెలియకుండా ఉన్నదని వారు అన్నారు.

ముఖ్యమంత్రి పదవినుంచి డాక్టర్ చెన్నారెడ్డిని దించాలని కొందరు అసమ్మతివాదులు పాతనగరంలో మతఘర్షణలను సృష్టించారని శ్రీ కన్నాభిరాన్ తదితర నాయకులు చేసిన విమర్శలను చూస్తుంటే వారికి డాక్టర్ చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరుకుంటున్నారా? లేక డాక్టర్ చెన్నారెడ్డి తరపున వకాల్తా తీసుకుని ప్రకటనలు చేస్తున్నారా తెలియడంలేదని కాంగ్రెస్ శాసనసభ్యులు అన్నారు.

డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వ హయాంలో

(మిగతా 7వ పేజీలో)

రాష్ట్రాలకుకేంద్రంసలహా

కమాండోదళాలు ఏర్పాటుచేయండి!

న్యూఢిల్లీ, డిసెంబర్ 21: మతపరమైన హింసాకాండను ఎదుర్కోవటానికి జాతీయభద్రతాదళాలు (నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్) తరహాలో రాష్ట్రాలుకూడా ప్రత్యేక భద్రతాదళాలు (కమాండో ఫోర్స్) ఏర్పాటు చేసుకోవలసిందిగా త్వరలో కేంద్రం రాష్ట్రప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేస్తుంది.

భద్రతాదళాలు ఏర్పాటు చేసిన ఉత్సవంలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి శ్రీ సుబోధ్‌కాంత్‌సహాయ్ ప్రసంగిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. వివిధ రాష్ట్రాలలో పరిస్థితిని అదుపుచేయటానికి ఇక్కడి నుంచి భద్రతాదళాల్ని పంపించటం కష్టసాధ్యమవుతున్నదనీ, అందువలన రాష్ట్రాలే ఈ ఏర్పాటు చేసుకోవటం మంచిదని ఆయన పేర్కొన్నారు.

అగ్రస్థానం

27నపాం ప్రభుత్వం బలనిరూపణ

పాండిచ్చేరి, డిసెంబర్ 21: పాండిచ్చేరిలోని తొమ్మిదినెలల ద్రవిడమున్నేట్రకజగం, జనతాదళ్‌ల సంకీర్ణ ప్రభుత్వం డిసెంబర్ 27న శాసనసభలో తన బలం నిరూపించుకోవాలని నిర్ణయించింది. ముగ్గురు జనతాదళ్ శాసనసభ్యులు ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవడంతో మైనారిటీలోపడిన పాండిచ్చేరి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ముఖ

ఈనెల 17న కర్నూల్ స్టేడియంలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న కర్నూల్ మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎం.సుధాకర్ బాబు.

పామాయిల్ రాగానే దుకాణాలకు సప్లయి

హైదరాబాద్, డిసెంబర్ 21: పామాయిల్ డిసెంబర్‌కోటా కేంద్రం నుంచి ఇంకా రాలేదని అదిరాగానే రాష్ట్ర దర దుకాణాలకు పంపిస్తామని ప్రధాన రేషనింగ్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

కర్ఫ్యూ అమలులో వుండిన 18పోలీసు రాణాల అధీనప్రాంతాలలో 19వ తేదిన 18 వాహనాల నిండా 750క్వింటాళ్ల నిత్యం సప్లయి చేసినట్లు తెలిపారు.

పిల్లలకు,మహిళలకు రక్షణకల్పించాలి

హైదరాబాద్, డిసెంబర్ 21: పిల్లలకు, మహిళలకు రక్షణకల్పించి భూకబ్జాదారులు, గూండాల ఆటలు సాగనివ్వరాదని మతంపేరున కల్లోలం రేపే ఆ ముఠాలపై కఠినచర్యలు గైకొనాలని నగర జనతాదళ్ కార్యదర్శి శ్రీ పాండుయాదవ్ ప్రభుత్వానికి విన్నవించారు. మృతుల కుటుంబాలకు, గాయపడినవారికి పరిహారం చెల్లించాలని సూచించారు.

'ఉల్ఫా' ప్రతీకారచర్యలు

గౌహతి, డిశంబరు 21: "ప్రభుత్వ హింసను సహిస్తూ ఉల్ఫా మౌనంగా చూస్తూ వుండిపోలేదు. అందుకు తగిన సాయుధమైన ప్రతీకార చర్య సాగిస్తాం" అని ఉల్ఫా అంటే అస్సాం సమైక్య విమోచన ఫ్రంట్ ప్రచార విభాగం ప్రధాన కన్వీనర్ శ్రీ సిద్ధార్థ వ్యుకాన్ పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రజలపై సైన్యం యుద్ధాన్ని ప్రకటించినట్లే వ్యవహారం సాగుతున్నదని ఆయన బుధవార్ (డిసెంబర్ 19) అనే వారపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఉల్ఫా సిబ్బందిని, ఆ సంస్థ ప్రాతిపదిక నిర్మాణంను అన్వేషించి అణిచివేసే కార్యకలాపాలు సాగిస్తున్న భద్రతా దళాల చర్యకు ప్రతీకారం జరుగుతుందని ఉల్ఫా హెచ్చరిస్తున్నది.

ఒక అగ్రశ్రేణి ఉల్ఫా నాయకుడు "ఆపరేషన్ బజ్రంగ్" దరిమిలా ఇచ్చిన మొదటి ఇంటర్వ్యూ ఇదే. ఇంటర్వ్యూ దిబ్రుఘర్ జిల్లాలో మారుమూల ప్రాంతంలో గడిచిన వారంలో జరిగింది.

"ఈనాటి పరిస్థితిలో భారత ప్రభుత్వంతో సంభాషణలు కేవలం అస్సాంకు సార్వభౌమాధికారం బదలాయించే పద్ధతులపైనే జరగాలి" అనే "అస్సాం-భారత్" మధ్య వుండవలసిన సంబంధం తీరుపై ప్రసిద్ధమైన ఉల్ఫా వైఖరిని శ్రీ సిద్ధార్థ పునరుద్ఘాటిస్తూ, సైన్యం చర్య వలన ఉత్పన్నం అయిన తక్షణ పరిస్థితిని ఉల్ఫా ఏ రీతిగా బేరీజు వేస్తున్నదో సూచించారు.

ఉల్ఫాకు సుమారు 3 వేల సైనిక సిబ్బంది వుందని వెల్లడించారు. ఇంకా వెల్లడించిన మరి కొన్ని అంశాలు ఏదో యథాలాపంగా చెప్పినట్లు పైకి కనపడినా, ఇంటర్వ్యూలో చెప్పిన ప్రతి మాటా, ఆచితూచి అతి జాగ్రత్తగా చెప్పినది అంతా తీవ్రంగా పరిగణించవలసిందే అని స్పష్టీకరించినట్లు సిద్ధార్థ వ్యుకాన్ చెప్పారు.

లకీంపత్తర్ ప్రాంతంలో జరిగిన చర్యల మొదటి ఘట్టంలోనే 150 మంది సిబ్బందిని సైన్యంపోగొట్టుకొని ప్రాథమిక డ్రిల్స్‌కు మాత్రం పుపయోగించే 300 కీదాని రైఫిల్స్‌ను స్వాధీనం చేసుకోగల్గిందని ఆయన అన్నారు.

అయితే అంత పెద్దస్థాయిలో సైనికుల నష్టం సంభవించిన మాటను సైనికాధికారులు పలుమారులు ఖండించారు. ఇప్పటివరకు కేవలం ముగ్గురు జవానులు మాత్రమే యీ చర్యలలో మృతి చెందినట్లు, సైనికాధికారులు తెల్పారు.

లకీంపత్తర్ ప్రాంతంలో కనుగొన్న సామూహిక సమాధుల గురించి అడిగిన ప్రశ్నలకి జవాబిస్తూ, ఎగువ అస్సాంలోని గ్రామీణ ప్రాంతాలలో అమాయిక యువతులను వ్యభిచారంలోకి దింపిన నేరానికి దోషులుగా నిర్ధారించి ఖురణశిక్షకు గురిఅయిన వారికే ఆ సమాధులలో అధికంగా వున్నాయని ఆయన పేర్కొన్నారు.

అయితే అడవుల మధ్య ఉల్ఫా శిబిరాలలో జీవన పరిస్థితులు, జీవనసరళి వలన ఏర్పడిన అవస్థకతతో సవాజ మరణం పొందిన "ఉల్ఫా" సభ్యులను కూడా అదేరీతిగా ఖననం చేయటం పరిపాటిని శ్రీ సిద్ధార్థ చెప్పారు. వాళ్ళు ఉల్ఫా సభ్యులు అయినా లేక ఉల్ఫాచే మరణశిక్ష విధించబడిన వారయినా వారి ఆత్మశాంతికి ప్రార్థన చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

గౌహతి యూనివర్శిటీ క్యాంపస్‌లో భద్రతలో వుండి మాట్లాడే మేధావులు, ఎవరి ద్వారానో తెలిసిందని వినికిడి ఆధారంగా చెప్పే మాటలను ఖాతరు చేయవలసిన పని లేదనీ, వారు తమ సంస్థను భారత ప్రభుత్వ ఏజెంట్లు అని విమర్శించటం గర్హనీయమని శ్రీ సిద్ధార్థ ఖండించారు. ప్రభుత్వవరంగా సాగే హింసాకాండను తక్కువ అంచనా వేసేందుకు చేసే ప్రయత్నాలను ఆయన మరీ ఎక్కువగా దుయ్యబట్టారు. ఇట్లా ప్రభుత్వ హింసను ఉపేక్షించి విమిలేదని చెప్పే మేధావులను భద్రతాదళాలు ప్రారంభించి చెలరేపుతున్న "మనోభావాలను కలవిచేసే వైఖరికి" వంతపల్కుతూ వత్తాసు ఇస్తున్న మేధావులను ఆయన మరికత నిశితంగా విమర్శించారు.

పైగా పత్రికా సంపాదకులూ చిలేకర్లు, ఉల్ఫా వార్తలను "నిష్పక్షపాతంగా" అందించాలనీ, "అభిప్రాయాలను" కేవలం సంపాదకీయాలకు పరిమితం చేయాలనీ అదే "బుధవార్" వార పత్రికలోని మరొక ప్రకటనలో హెచ్చరించటం యీ సందర్భంలో గమనార్హం. ఈ ఇంటర్వ్యూలో ముఖ్య విషయం ఎక్కువ ఆసక్తిజనకం అయిన అంశం అందులో వ్యక్తం అయిన ఆత్మవిశ్వాసం ధైర్యం. దేశంలో చీలికలు సైనిక దళాలలో కూడా ప్రభావం కల్గిస్తుందని అన్నారు. సైనిక దళాలలో సిక్కులు, కాశ్మీరీలు, టోడోలు, అస్సామీలు, తమిళులు కూడా వున్నారనీ, రాజకీయరంగంలో దేశవిచ్ఛిత్తి, సైన్యంలో తప్పక ప్రతిబింబిస్తుందనీ, అందుకని, భారత సైన్యంపై తాము పోరాటం సాగించినా ప్రమాదం వుండదనీ అన్నారు. ఆందోళన చేసే బోడోలను కూడా కల్పుకొని వచ్చే ప్రయత్నం ఉల్ఫా నాయకుని ఇంటర్వ్యూలో వ్యక్తపడింది.

సమస్యలసాధనకోసం నిరాహారదీక్షలు

జోగిపేట, డిశంబరు 21: (నవవా

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉ 20 సమస్యలను సాధించడానికి రెండో చరణం అని నిరాహారదీక్ష కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జోగిపేట పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శ్రీ పి.రాధాకృష్ణ గౌడ్ అన్నారు. రాష్ట్రశాఖ పిలుపు మేరకు అందోలు మండల ప్రజాపరిషత్ కార్యాలయం ముందు సామూహిక నిరాహారదీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 76 మంది ఉపాధ్యాయులు, 25 మంది ఉపాధ్యాయినులు హాజరైనారు. ఈ కార్యక్రమానికి అందోలు తాలూకా జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ శ్రీ పి.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ విజ్ఞప్తులు విన్నపాల ద్వారా ప్రభుత్వం ఉపాధ్యాయుల, ఎన్.జి.వో.ల సమస్యలు పరిష్కరించడంలేదని, ఉద్యమాలకు, అందోళనలకు దిగితేనే ప్రభుత్వం ఒప్పుకుంటున్నప్పుడు ఈ ఉద్యమాలు, అందోళనల తప్పవని అన్నారు. ఉపాధ్యాయుల కోరికలపట్ల ప్రభుత్వం పట్టువిడుపుతో వ్యవహరించి పరిష్కరించాలని శ్రీ పి.కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

సంఘటితశక్తి అవసరాన్ని జిల్లాశాఖ కార్యదర్శి శ్రీ కె.వెంకటేశం పేర్కొన్నారు. అదనపు అర్హతలకు, అదనపు ఇంక్రిమెంట్లు ఇంతకుపూర్వం ఉన్నవేనని ప్రస్తుతం ప్రభుత్వం ఉపసంహరించుకోవడంలోగల ఔచిత్యాన్ని ఆయన ప్రశ్నించారు. ప్రోత్సాహం లభించినవారే ఉపాధ్యాయుడు అమితోత్సాహంతో పనిచేస్తారన్న వాస్తవాన్ని గుర్తించాలన్నారు. సంఘం చేరులో పంచాయత్ ఉన్నందున ప్రభుత్వం ఎప్పుడు మనతో "పంచాయతి" పెట్టుకోవిదే సమస్యలను పరిష్కరించడంలేదని మండలశాఖ మాజీకార్యదర్శి శ్రీ పి.నరసింహులు చమత్కరించారు. పంచాయతీలకు అలవాటుపడ్డ ఉపాధ్యాయులు వెనుకాడే ప్రశ్న ఉండదన్నారు. శ్రీ కె.మల్లారెడ్డి, శ్రీ ఎం.పాపయ్య, శ్రీ ఎం.డి.ఖలీల్ తదితరులు ప్రసంగించారు.

'పీపుల్స్‌వార్'కు డి.జి.పి. హెచ్చరిక

హైదరాబాద్, డిశంబరు 21: లారీ యజమానులను, అర్టీసి డిపో మేనేజర్లను పీపుల్స్‌వార్ బెదరించడం, అమాయకుల కిడ్నాప్ జరుగుతున్నందున అచ్చంపేటలో 20న జరగవలసినవున్న పీపుల్స్‌వార్ బహిరంగసభకు అనుమతి విషయం పునఃపరిశీలించాల్సి వచ్చిందని డి.జి.పి. తెలిపారు. ఆ గ్రూప్ బందీలందరినీ విడుదల చేయాలని, వారికి ఏదైనా హాని తలపెట్టితే తీవ్రపరిణామాలు తప్పవని హెచ్చరించారు.

చట్టాన్ని ధిక్కరించనివారికే ప్రజాస్వామ్యహక్కులు అనుమతించవలసి వుంటుందని వామపక్ష ఉగ్రవాదుల ఎత్తుగడలు చర్యలు సహించేది లేదని స్పష్టం చేశారు.

పాలకుర్తిలో క్రీడాపోటీలు

హన్మకొండ, డిసెంబర్ 21:(నవవార్త)

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య దశ వార్షికోత్సవాల సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలో ఈనెల 28నుండి 31వరకు తెలంగాణా సాయుధ పోరాట సమితి నాయకురాలు శ్రీమతి చిట్యాల ఎలమ్మ స్మారక జిల్లా స్థాయి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్స్ కమిటీ అధ్యక్షులు చిట్యాల [illegible] ఒక ప్రకటనలో తెలిపారు. [illegible]నులలో వున్న క్రీడా స్ఫూర్తికి అభిలాషకనుగుణంగా పెద్దఎత్తున ఈ క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు, ఈ పోటీలలో విజేతలకు శాశ్వతపతకాలు ప్రదానం చేయడం జరుగుతుందని తమ ఎంట్రీ ఫీజులను ఈనెల 25లోపు చెల్లించాలని కమిటీ అధ్యక్షులు తెలిపారు.

హిందీసాహిత్యరత్న పరీక్షలువాయిదా

నారాయణపేట, డిశంబరు 21: ప్రతి ఏడాదీ డిసెంబర్ నెలలో జరిగే హిందీ సాహిత్యరత్న(ఎం.ఏ) ప్రథమ, ద్వితీయ భాగం పరీక్షలు వాయిదా వేసినట్లు, 91 ఫిబ్రవరి నెలలో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లూ హిందీ ప్రచార సమితి నారాయణపేట కార్యదర్శి శ్రీ జనార్దనరావు కాంబ్లే ఒక ప్రకటనలో తెలిపారు.

3హత్యలతోసంబంధంవున్నహంతకుడు

అనకాపల్లి, డిశంబరు 21: (నవవార్త): మూడేళ్ల క్రితం మాయమైన మహిళ హత్యకు గురైన సంఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది. అనకాపల్లి నుండి తీసుకెళ్లిన మహిళను బీహార్ రాష్ట్రంలో హత్యచేసి తప్పించుకొని తిరుగుతున్న కె. ప్రసాదరావు(35) అనే హంతకుడిని పోలీసులు అరెస్టుచేశారు. బంగారం కోసం మూడు నిండుప్రాణాలు బలితీసుకున్న ప్రసాదరావు ద్వారా పోలీసులు మరిన్ని వివరాలు రాబట్టగలిగారు. అనకాపల్లికి చెందిన శ్రీమతి మద్దిల సావిత్రమ్మ(53) 1987 సెప్టెంబరు 8వ తేదీన అదృశ్యమై బీహార్‌లో శవమై తేలిందనీ, ఇందుకు కారకుడు ప్రసాదరావు అని పోలీసులు తెలిపారు.

ఈ కేసు దర్యాప్తు చేస్తున్న ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. అమ్మిరెడ్డి కథనం ప్రకారం నిందితుడైన ప్రసాదరావు(35) రైల్వే టూరిస్టు ట్రావెల్ ఏజెంటుగా పనిచేస్తూ వుండేవాడని, చాలామంది యాత్రికుల అభిమానాన్ని మూటగొన్నాడని, శ్రీమతి సావిత్రమ్మ కూడా మూడుసార్లు యాత్రలు చేసిందని ప్రసాదరావు అంటే ఆమెకు మంచి నమ్మకం ఏర్పడిందని పోలీసులు తెలిపారు. 1987 సెప్టెంబరు 8వ తేదీన శ్రీమతి సావిత్రమ్మను మండపేటలోవున్న ఆమె కుమార్తె శోభ రమ్మనట్లుగా ఒక లేఖ వచ్చిందని ఆ లేఖ తీసుకొని ఆమె ప్రసాదరావుదగ్గరకు వెళ్ళి మండపేట వెళ్తున్నట్లుచెప్పి, అదేరోజు సాయంత్రం మండపేట వెళ్ళిందని, ఆమెను వెంటాడిన ప్రసాదరావు ఆమెను శ్రీకాకుళం [illegible] ఎక్కించి, ఆమెతోపాటు ప్రసాదరావుకూడా బస్సు ఎక్కాడని, ఇదే మిటని శ్రీమతి సావిత్రమ్మ అడిగితే కొన్ని పుణ్యక్షేత్రాలు చూపించాలన్న వెనంతోనే ఈ ఉత్తరం తనే వ్రాశానని చెప్పాడని, అక్కడనుండి ఆమెను బీహార్‌లోని వైద్యనాథధాం తీసుకువెళ్ళి ఒక ధర్మసత్రంలో వుంచాడని పోలీసులు తెలిపారు. మరునాడు సత్రం ఖాళీచేసి మరో లాడ్జికి తీసుకున్నాడని, 16వ తేదీ రాత్రి ఆమెకు నిద్రమాత్రలు యిచ్చి, ఆమెను హత్యచేసి ఆమె శరీరంపైవున్న సుమారు 8 తులాల బంగారం ఆభరణాలు అపహరించినట్లు ప్రసాదరావు అంగీకరించాడని పోలీసులు తెలిపారు.

అయితే బీహార్ పోలీసులు శవాన్ని పోస్టుమార్టంచేసి కేసు ఫైలు మూసివేసారని, మండపేట వెళ్ళిన సావిత్రమ్మ రాకపోవడంతో ఆమె కుటుంబీకులు విచారించి ఆమె కనపడకపోవడంతో అనకాపల్లి పోలీసులకు ఫిర్యాదుచేసారని, వారుకూడ శ్రీమతి సావిత్రమ్మ అదృశ్యం అయినట్లు ఈ కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

ఈ ఏడాది నవంబరులో విజయనగరంజిల్లా మొండెంకల్లు గ్రామంలో జరిగిన దంపతుల హత్యకేసులో ప్రసాదరావు నిందితుడని తెలుసుకున్న శ్రీమతి సావిత్రమ్మ కుటుంబ సభ్యులకు అనుమానస్పదచేశారు.

మొండెంకల్లు దంపతుల కేసులోను, ఈ కేసులోను కూడా నిందితుడు లేఖలు వ్రాయటం, మాయమాటలు చెప్పి తీసుకువెళ్ళటం, చంపటం వంటి ఒకేవిధమైన పద్ధతిని అనుసరించాడని ఇనస్పెక్టరు శ్రీ అమ్మిరెడ్డి చెప్పారు. నిందితుడు శ్రీ ప్రసాదరావు ఆర్.టి.సి, రైల్వే, మిలటరీలలో పనిచేశాడని, వివిధ భాషలు అనర్గళంగా మాట్లాడటమేకాకుండా, మంచి తెలివితేటలు కూడా ప్రసాదరావుకి వున్నాయని శ్రీ రెడ్డి చెప్పారు.

శవమై తేలిన సావిత్రమ్మ

పలు హత్యలతో సంబంధం

ఈ మూడు హత్యకేసులే కాకుండా మరికొన్ని హత్యలతోకూడా ప్రసాదరావుకి సంబంధం వుందని, వాటిలో అతనితోపాటు మరి కొందరు భాగస్వాములుగా వున్నారని, అవన్నీ అవసరమైనప్పుడు తప్ప వాటిని బైటపెట్టబోనని ఈ నిందితుడు శ్రీ ప్రసాదరావు పోలీసుల సమక్షంలో చెప్పినట్లు తెలిసింది.

ఆకలితోఅలమటిస్తున్నహాస్టల్‌విద్యార్థులు

హన్మ[illegible] డిసెంబర్ 21: పాలకుర్తిమండల పరిధిలోని చెన్నూరు గ్రామ గిరిజన విద్యార్థుల హాస్టల్లో అవకతవకలు జరుగుతున్నట్లు తెలుసుకున్న చెన్నూరు శాసనసభ్యుడు శ్రీ యతి రాజారావు ఆ హాస్టల్‌ను తనిఖీ చేసినట్లు పత్రికలవారికి తెలిపారు.

హాస్టల్ వార్డెన్ చిలకయ్య అవకతవకలకు పాల్పడుతూ విద్యులకు హాజరుకావడంలేదని అధికారులు వెంటనే చిలకయ్యను సస్పెండ్ చేయాలని శ్రీ యతి రాజారావు కోరారు. విద్యార్థులకు తక్కువ బియ్యం ఇచ్చి ఎక్కువగా రాసినట్లు, పదిరోజులవరకు హాస్టల్ ముఖంచూడకుండా నిర్లక్ష్యం వహించడంతో విద్యార్థులు పస్తులుంటున్నారని శ్రీ రావు వివరించారు. వార్డెన్‌ని సక్రమంగా ప్రవర్తించమని ఎం.పి.పి శ్రీ సిద్దం రాజయ్య హెచ్చరించినా వార్డెన్ ప్రవర్తన మార్చుకోవడంలేదని శ్రీ రావు తెలిపారు. హాస్టల్ సక్రమంగా నడిచేందుకు తాము సరైన చర్య తీసుకోదలిచినట్లు శ్రీ యతిరాజారావు హామీ ఇచ్చారు.

చెన్నారెడ్డి చేసిన నియామకాలు సవాలుచేస్తూ హైకోర్టులో రిట్

(లీగల్ కరస్పాండెంట్)

హైదరాబాద్, డిశంబరు 21: ప్రభుత్వ యాజమాన్యంలోగల వివిధ కార్పొరేషన్లకు, బోర్డులకు చైర్మన్‌లను నియమించడాన్ని సవాలుచేస్తూ యీనెల 17న శ్రీ మంకు బలరాం, శ్రీ మల్లిఖార్జునశర్మ దాఖలుచేసిన రిట్‌ను హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎం. ఎన్. రావు విచారణకు స్వీకరించారు.

శ్రీ చెన్నారెడ్డి పదవి నుంచి తప్పుకునేముందు పాడాపిడిగా కొన్ని నిర్ణయాలు చేశారని దరఖాస్తులో ఆరోపించారు. 14, 15తేదీలలో కంట్రాక్టులకు అనుమతించారని, వాటిపిలువ కొన్నివందల కోట్ల రూపాయలురుటుందని ఇదంతా రాజకీయలబ్ధి కోసం చేసిన పనేనని తెలిపారు.

చైర్మన్‌లుగా నియమితులైన వారిని కూడా దరఖాస్తుదారుల తరపు న్యాయవాది శ్రీ ఎస్. రామచంద్రరావు కోరికపై యీ దావాలో ప్రతివాదులుగా చేర్చారు. ప్రభుత్వం తరపున అడ్వకేటు జనరల్ శ్రీ వేణుగోపాలరెడ్డి నోటీసు అందుకున్నారు.

జనవరి 21 తేదీకి విచారణ వాయిదా వేస్తూ న్యాయమూర్తి ఆ నియామకాలు మున్ముందు తాము యిచ్చే వుత్తర్వులకు లోబడి వుండాలని ఆదేశించారు.

కల్యాణమండపానికి రోజుఅద్దె వేయిరూపాయలా!

హైదరాబాద్, డిసెంబర్ 21: తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా నిర్మించబడి, నిర్వహించబడుతున్న సత్రములు, కళ్యాణమండపాలు ప్రకోపయోగ సముదాయాల నిర్వహణలో లోపాలున్నాయని ప్రజాభ్యుదయసమితి తెలిపింది. దేవస్థానం భవనాలు, కళ్యాణమండపాలు భక్తులు అపారంగా సమర్పించుకొన్న నిధుల ద్వారా నిర్మింపబడినవేనని ఇందులో ప్రభుత్వ ప్రమేయం ఏమీ లేదని దానిమీద రాబడికూడా దేవస్థానంకే చెందుతుందని వారు పేర్కొన్నారు. అటువంటి ఈ ధర్మసంస్థల ఉపయోగం సామాన్య జనాలకే ఎక్కువగా వుంటుంది. అటువంటి సామాన్య జనుల నుండి అద్దెల రూపంలో తిరిగి పెద్దమొత్తాలు వసూలుచేయడం ధర్మసంస్థల మూల ఉద్దేశాలకే విరుద్ధం. దానిని నూతన చెయిర్మన్ శ్రద్ధగా గమనించి ప్రస్తుతం అద్దెలరూపంలో లేదా ధార్మిక రూపంలో విపరీతంగా వసూలు చేస్తున్న ఈ పరిస్థితిని తొలగించవలసిందని వేద ప్రజలకు ఉపయోగకరంగా వుండునట్లు కనీసపు చార్జీలను నిర్ణయించాలని కోరారు.

గుంటూరు జిల్లా సత్తెనపల్లిలాంటి చిన్న పట్టణంలోకూడ కళ్యాణ మండపానికి ఒక రోజుకి అద్దె రు.1000 వసూలు చేయడం పేదప్రజలపట్ల తీవ్రమైన అన్యాయమని తెలుపుతూ ఇటీవల ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫోరం ఫార్ ఎకనమిక్లీ వీకర్ సెక్షన్సు, ప్రజాభ్యుదయ సమితి (గాంధేయ ఉద్యమ సంస్థ) లాంటి లాభాపేక్షలేని ప్రకోపయోగ సంస్థలు సమావేశం కోసం కళ్యాణమండపమును ఇవ్వమని అడుగగా రు. 1000 బ్యాంకు డ్రాఫ్టును డిమాండు చేయడం జరిగిందని, వందరూపాయలు కూడా ఇచ్చుకోలేని ప్రజాహిత సంస్థలు, పేద ప్రజల నుండి రు. 1000 కోరడం దేవస్థానం లాంటి సంస్థకు ఉచితం కాదని యీ సమితి వివరించింది.

హైదరాబాదులో రవీంద్రభారతి లాంటి కళాభవనం అద్దె రు.1000 చెల్లించుకోలేమని అనేక సాంస్కృతిక సంఘాలు మొర పెట్టుకోవడం మీకు తెలియని దికాదు. అటువంటప్పుడు సత్తెనపల్లి లాంటి చిన్న పట్టణంలో రు.1000 అద్దె నిర్ణయించడం అతి శోచనీయమైన విషయం. దీనిని మీరు శ్రద్ధగా గమనించి రాష్ట్రంలోని కళ్యాణ మండపాలన్నింటికి రు.100లకు మించని అద్దెను నిర్ణయించి తగిన ఆదేశాలు వెంటనే పంపవలసిందిగా ప్రజల తరపున, ప్రజాభ్యుదయ సమితి తరుపున ఫోరం ఫర్ ఎకనమికల్లీ వీకర్ సెక్షన్స్ తరుపున మిమ్మలను కోరుతున్నాము" అని సమితి నూతన చెయిర్మన్ శ్రీ సుబ్బిరామిరెడ్డికి విజ్ఞప్తి చేసింది. చైర్మన్‌గా ఎన్నికైనందుకు హార్దం పెల్లడించింది.

యువకులశ్రమదానంతో రోడ్డుశుభ్రం

తుంగతుర్తి, డిశంబరు 21: తుంగతుర్తి మండలంలోని వస్నూరు గ్రామ నేతాజీ యువజన సంఘ సభ్యులు గ్రామంలోని రోడ్డుని శ్రమదానంతో బాగుచేసి శుభ్రం చేశారు.

నేపాల్‌లోఉద్యోగుల మెరుపుసమ్మె

కాట్మండు, డిశంబరు 2

నేపాల్ చరిపాలనా వ్యవస్థ చరిత్రలో మున్నెన్నడు జరగని విధంగా, దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులలో మూడొంతులమంది ఆకస్మిక సమ్మెకు పూనుకున్నారు.

ఉద్యోగులకు గృహసౌకర్యాలు, రవాణా వారి పిల్లలకు విద్యా సౌకర్యాలు [illegible] గురవరాలని నారు [illegible] తమ డిమాండ్‌లు తీర్చేవరకూ లేదా పనులకు హాజరుకారని సమ్మెకు ప్రాతినిధ్యం వహిస్తున్న 'సివిల్ సర్వెంట్స్ అసోసియేషన్' సభ్యుడు ఒకరు తెలిపారు. నేపాల్ టెలికమ్యూనికేషన్ కార్పొరేషన్ ఉద్యోగులకు ప్రభుత్వం అనేక నదుపాయాలు కల్పించినదనీ అన్ని శాఖలు, సంస్థల ఉద్యోగులకు ఇదేమాదిరి సౌకర్యాలు కల్పించాలని ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది.

ఆసుపత్రులు, పోస్టల్, టెలికమ్యూనికేషన్ తదితర అత్యవసర సంస్థల ఉద్యోగులను సమ్మెనుండి మినహాయించారు. ఉద్యోగుల డిమాండ్లు తీర్చేందుకు ప్రభుత్వం నాయకులతో చర్చలు జరిపేందుకు ముందుకు వచ్చింది.

కృష్ణదేవరాయవర్శిటీ ఇంటర్‌కాలేజియేట్ క్రీడాపోటీల సందర్భంగా ఛాంపియన్‌గా ఎన్నికయిన కర్నూలు కె.వి.ఆర్. కళాశాల విద్యార్థినులకు షీల్డ్‌ను బహూకరిస్తున్న కర్నూల్ జిల్లా యస్.పి. సతీమణి శ్రీమతి వసంత చంద్రశేఖర్ రెడ్డి. చిత్రంలో యస్.పి. చంద్రశేఖర్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ యస్.నీక్షణభవో తదితరులున్నారు.

అందోలు-జోగిపేటకు కొత్తకళ 'గ్రామసభ'లో సర్పంచ్ వెల్లడి

జోగిపేట, డిశంబరు 21: (నవవార్త)

అందోలులో పారిశుద్ధ్యం లోపించడంతో మురికిపేరుకుపోతుందని, ఈ విషయం అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడంలేదని శుక్రవారంనాడు జరిగిన అందోలు-జోగిపేట 'గ్రామసభ'లో మాజీఉపసర్పంచ్ శ్రీ పావయ్య సభదృష్టికి తెస్తూ ఈ విషయంలో సర్పంచ్ చొరవ తీసుకొని మురికిని పారదోలాలని విజ్ఞప్తి చేయగా సభకు అధ్యక్షత వహించిన సర్పంచ్ శ్రీ పి.శివచందర్ సమాధానమిస్తూ అందోలు-జోగిపేటలో మురికిని పారదోలడంకోసం లేబర్ సంఖ్యను పెంచామని, గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న రోడ్లలో పొదలను, గడ్డిని తీసివేశారని, దేవాలయాలలో, పార్కులలో శుభ్రం చేయిస్తుండడంతో అందోలు-జోగిపేటకు కొత్తకళ వచ్చిందని ప్రజలు ప్రశంసిస్తున్నారని అన్నారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా అందోలు శాసనసభ్యుడు శ్రీ పి.ఆర్.దామోదర్ హాజరైనారు. రోజ్‌గార్ నిధులతో చేపట్టే మురికికాలువల నిర్మాణంలో నాణ్యతలేదని శ్రీ ప్రదీప్‌గౌడ్ ఆరోపించారు. ఈ ఆరోపణ నిజం కాదని సర్పంచ్ శ్రీ పి.శివచందర్ ఖండిస్తూ నిధులు లేకపోవడంతో తాము గ్రామాభివృద్ధికి పాటుపడలేకపోతున్నామని, అయితే బకాయి ఉన్న పన్నులు చెల్లిస్తే అభివృద్ధి చేయటం సాధ్యమవుతుందని చెప్పారు. రోజ్‌గార్ నిధుల నుంచి అందోలు-జోగిపేటలో తారు రోడ్డు వేయటానికి నిర్ణయించామని సర్పంచ్ ప్రకటించారు. జోగిపేటలో శ్మశానవాటికకు స్థలం ఇవ్వడానికి ఆర్డీవో శ్రీ నరేంద్రరెడ్డి అంగీకరించారని సర్పంచ్ వెల్లడించారు. గ్రామ పంచాయతీ దుకాణ సముదాయానికి పదివేల రూపాయల అడ్వాన్సు, నాలుగు వందల రూపాయల కిరాయికి ఇవ్వటానికి తీర్మానించినట్లు సర్పంచ్ శ్రీ పి. శివచందర్ సభలో తెలిపారు.

సభలో పాల్గొన్న జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీడైరెక్టర్ శ్రీ బి.గాలయ్య మాట్లాడుతూ అందోలు-జోగిపేట సర్పంచ్‌గా శ్రీ పి.శివచందర్ ఎన్నికైన తరుణంలో మంచినీటి సమస్య పరిష్కారమయ్యిందని, గాంధీ పార్కు ముందు దుకాణ సముదాయం, చెట్ల పెంపకం, రోడ్లు, మురికికాలువలు, కల్వర్టులు, మరుగుదొడ్లు మూత్రశాలల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అనగానే సభకు హాజరైన ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

బకాయిలువసూలు చేయనివిద్యుత్‌సిబ్బంది

నిర్మల్, డిశంబరు 21: అదిలాబాద్ జిల్లాలో విద్యుత్‌బకాయిలు కోట్లకు పడగలెత్తుతున్నాయని ఈ ఏడాదిలోపల కోటి రూపాయలు వసూలు చేయాలని నిర్ణయించినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. నిర్మల్ డివిజన్‌లో బకాయిలు వసూలుకు గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు.

నిర్మల్ డివిజన్‌లో సుమారు 4 కోట్ల విద్యుత్ బకాయిలు ఉన్నట్లు పై అధికారుల ఆదేశాలమేరకు వివియోగదారులపై ఒత్తిడి తెస్తున్నట్లు నిర్మల్ విద్యుత్ డివిజన్ ఇంజనీర్ మోహన్ రావు తెలిపారు. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ కార్యాలయాలనుంచి బకాయిలు రావలసివుందని ఆయన తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని, దాని అనుబంధసంస్థలనుంచి సుమారు రెండున్నర లక్షల రూపాయలు బకాయిలు రావలసివుందని అన్నారు. నిర్మల్, భైంసా, ఆదిలాబాద్, మున్సిపాలిటీలనుంచి, బోథ్, ఖానాపూర్, సిరిపూర్, ఉట్నూర్ మేజర్ గ్రామపంచాయతీలనుండి అధికమొత్తంలో బకాయిలు రావలసివుందని వివరించారు.

ప్రధాని మద్రాసు పర్యటన

మద్రాసు, డిశంబరు 21

ప్రధాని శ్రీ చంద్రశేఖర్ 22వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో పాల్గొనేందుకు జనవరి 10న మద్రాసు వెడుతున్నారు. గత నెలలో శ్రీ చంద్రశేఖర్ అధికారంలోకి వచ్చాక ఇదే మొట్టమొదటి పర్యటన. ఈ సందర్భంగా తన్నీరు చలనచిత్ర చరిత్రపై ఒక గ్రంథాన్ని విడుదలచేయాలన్న తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం.కరుణానిధి అభ్యర్థనను శ్రీ చంద్రశేఖర్ మన్నించారని రాష్ట్ర సమాచారశాఖ మంత్రి శ్రీ కె.ఎన్. నెహ్రూ తెల్పారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు

లారీడ్రైవర్	దేవి70,మనోహర్,మీరా, పరమేశ్వరి,అరాధన,శోభన, కోణార్క,శ్రీరమణ,సత్యం, లక్ష్మీకళ,ద్వారకామాయి, గీత(రామచంద్రాపురం)
అభిసారిక	సప్తగిరి,ప్రశాంత్, అమరావతి,శ్రీదేవి,వెంకటాద్రి, శిష్మహాల్,రామచంద్ర, జ్యోతి(రామచంద్రాపుర

వేలంప్రకటన

1. జె.భవర్‌లాల్ సోహన్‌రాజ్ జైన్ పాన్‌బ్రోకర్ లైసన్సు నెం. సి.జి.ఆర్.నెం.44 డోర్‌నెంబర్ 213 ,బజారు వీధి, తిరుపతివారి వద్ద కుదవ యుంచి వాయిదా పోయిన నగలు, ఇతరములు 2.1.91వ తేది నగలు 10.

2. జె.బి.సోహన్‌రాజ్ అండ్ కో పాన్‌బ్రోకర్ లైసన్సు నెం. సి.జి.ఆర్. నెం.10, డోర్ నెం.10,రోడ్ నెం.122, నిమ్మలకాయలవీధి తిరుపతివారి వద్ద కుదవ యుంచి వాయిదాపోయిన నగలు, ఇతరములు 3.1.91వ తేదీ నగలు 10 గం.లు

3. మోహిని అండ్ కో పాన్‌బ్రోకర్ లైసెన్సు నెం. సి.జి.ఆర్.నెం.45, డోర్ నెం. 191, సేతాజీరోడ్డు తిరుపతివారివద్ద కుదవ యుంచి వాయిదాపోయి నగలు, ఇతరములు 4.1.91వ తేది నగలు 10.గం.లు

4. జె.ప్రేమ్‌రాజ్ జైన్ పాన్‌బ్రోకర్ లైసెన్సు నెం. సి.జి.ఆర్.నెం. డోర్ నెం. 210, బజారువీధి తిరుపతివారివద్ద కుదవ యుంచి వాయిదాపోయి నగలు, ఇతరములు 20.1.91వ తేది నగలు 10.గం.లు

5. మహావీర్ అండ్ కో పాన్‌బ్రోకర్ లైసెన్సు నెం. సి.జి.ఆర్.నెం.228, డోర్ నెం. 18-2-234, అక్కారంపల్లిరోడ్డు తిరుపతివారివద్ద కుదవ యుంచి వాయిదాపోయి నగలు ఇతరములు 20.1.91వ తేది మధ్యాహ్నం 3.గం.లు

6. సప్తగిరి అండ్ కో పాన్‌బ్రోకర్ లైసెన్సు నెం. సి.జి.ఆర్.నెం.245, డోర్ నెం. 129, కోలాపీధి తిరుపతి వారివద్ద కుదవ యుంచి వాయిదాపోయి నగలు ఇతరములు 30.1.91వ తేది నగలు 10.గం.లు

7. కె.జి.షణ్ముగం పాన్‌బ్రోకర్ లైసెన్సు నెం. సి.జి.ఆర్.నెం.219, డోర్ నెం. 6-11-100, చెన్నారెడ్డి కాలనీ తిరుపతివారివద్ద కుదవ యుంచి వాయిదాపోయి , నగలు ఇతరములు 31.1.91వ తేది నగలు 10.గంటలకు పై ఏడు ఐటములు అన్నియు పై అడ్రసులో నాచే బహిరంగంగా వేలంవేయబడును.

గమనిక:- ఇందులో ఎవరికైనా ఆక్షేపణఉన్న యెడల నాకు ముందుగా తెలియచరచిన యెడల దానిని వేలం నుండి మినహాయించబడును.

కె.ఎం.రామచంద్రయ్యశెట్టి,
గవర్నమెంట్ అప్రూవర్ వేలందారు,
17 బజారువీధి,తిరుపతి.

దామోదర్ రెడ్డికి మంత్రిపదవికై విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, డిశంబరు 21:

నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన శాసనసభ్యుడు శ్రీ ఆర్.దామోదర్‌రెడ్డికి నూతన మంత్రివర్గంలో స్థానం కల్పించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ డి.రమేష్‌రెడ్డి, నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ జి.ప్రమోద్‌రెడ్డి ఒక ప్రకటనలో ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. 1985 నుండి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికోసం శ్రీ దామోదరరెడ్డి ఎంతో కృషి చేశాడనీ, జిల్లాలోని కిందిస్థాయి కార్యకర్తలతోనూ ప్రజల్లో ఆయనకి మంచి పట్టుఉందనీ వారు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

నక్సలైట్ల కిడ్నాపులపట్ల వసంతరెడ్డి విచారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, డిశంబరు 21:

కొండవల్లి సీతారామయ్య వర్గానికి చెందిన నక్సలైట్లు మహబూబ్‌నగర్ జిల్లాకి చెందిన ఎనిమిది మందిని కిడ్నాప్‌చేయడంపట్ల రాష్ట్ర ఎన్.ఎన్.యు.ఐ. కార్యదర్శి శ్రీ పట్లోళ్ళ వసంతరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మానవతా దృక్పథంతో వారిని తక్షణమే వదిలేయాలని ఆయన నక్సలైట్లకు విజ్ఞప్తి చేశారు.

నేవల్ ప్రాజక్టు విశాఖపట్నం

విశాఖపట్నం, నేవల్‌డాక్‌యార్డువద్ద ఎలక్ట్రికల్ మెజరింగ్ ఇన్‌స్ట్రుమెంట్స్ Eletrical Measuring Instruments నిర్వాటుచేయుటకు టెండరు డాక్యుమెంట్లు జారికై ఎం.ఇ.ఎన్., సి.పి.డబ్ల్యు.డి., డి.జి.ఎన్.పి., రైల్వే మరియు పోర్టుట్రస్టుల జాబితాలోగల తగిన తరగతికి చెందిన కాంట్రాక్టర్ల నుండి 10.1.91నాటికి డైరెక్టర్‌జనరల్, సి.డబ్ల్యు.ఇ(1) వారిచే దరఖాస్తులు కోరబడుచున్నవి. అంచనా ఖరీదు రు.15 లక్షలు. దరావత్తు సొమ్ము రు.18,500/-. వివరములకు 19.12.90 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి. ట్రేడ్‌జర్నల్‌లో తెలిపిన వివరములతో జతపరచని దరఖాస్తులు పరిశీలించబడవు.

davp 681(124)90.

మతసామరస్యాన్ని కాపాడండి

అనంతపురం, డిశంబరు 21:

ప్రకృతికి లేని కులం మనిషికెందుకు! గాలికి కులంలేదు. నీటికి కులంలేదు, జంతు జీవాలకు కులంలేదు. మానవునికెందుకు అని శ్రీ గణపతి సచ్చిదానందస్వామిజీ అనంతపురంలో శ్రీ దత్త మందిరంలో జరిగిన విశేషరుల సమావేశంలో అన్నారు. అయోధ్యలో మసీదు, రామాలయ ప్రదేశంలో ఆధ్యాత్మిక ప్రదర్శనశాల నిర్మాణంచేస్తే ఈ మతకలహాలు ఈ ఘర్షణలు సద్దుమణుగుతాయని స్వామిజీ సూచించారు.

వివాదాన్ని వీడి రామాలయాన్ని మరోచోట నిర్మించితే సహనం, ప్రేమ, అనురాగాలకు ప్రతీక హిందూ మతానికి మరింత గుర్తింపు రాగలదని ఆయన అన్నారు.

నూతన ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీ ఎన్.జనార్దన్‌రెడ్డికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ అనంతపురం జిల్లా యూనిట్ కార్యదర్శి శ్రీ బి.కమల్‌నాయక్, అనంతపురం జిల్లా మైనారిటీ సెల్ కన్వీనర్ శ్రీ ఎస్.మహబూబ్ రెండు వేర్వేరు ప్రకటనలో తమ అభినందనలు తెలిపారు. ప్రజాశ్రేయస్సుకు మరింత పాటుపడుతూ, నిరుద్యోగులకు వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించే చర్యలు తీసుకోవాలని వారు ముఖ్యమంత్రిని కోరారు.

శ్రీనివాసులు హర్షం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, డిశంబరు 21:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నూతన ముఖ్యమంత్రిగా శ్రీ నేదురుమల్లి జనార్దన్ రెడ్డి పదవీబాధ్యతలను చేపట్టినందుకు రాష్ట్ర ఆయుర్వేద కార్యాచరణ సమితి కార్యనిర్వాహక కార్యదర్శి డా.యాలగందుల శ్రీనివాసులు హర్షం ప్రకటించారు. నాలుగు ఏండ్లనుండి దిననరి వేతనంపై పని చేస్తున్న ఆయుర్వేద వైద్యుల సర్వీసులను క్రమబద్ధం చేయాలని ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

ద.మ.రైల్వేఅడిషనల్ జి.ఎంగా.నరసింహన్

హైదరాబాద్, డిశంబరు 21:

ద.మ.రైల్వే క్రొత్త అడిషనల్ జనరల్ మేనేజరుగా శ్రీ పి.ఆర్. నరసింహన్ యీనెల 17వ పదవీస్వీకారం గావించారు. శ్రీ నరసింహన్ మెకానికల్ ఇంజనీరింగులో పట్టభద్రుడు. 1957లో రైల్వే సర్వీసులో చేరారు. చీఫ్ మెకానికల్ ఇంజనీరుగా, సీనియరు డివ్యూటీ జనరల్ మేనేజరుగా పనిచేశారు.

మతోన్మాదమంటల్లో చిక్కుకున్న దేశం!

నూర్యాపేట, డిసెంబర్ 21:

నల్లగొండజిల్లా నూర్యాపేటడివిజన్ ఎస్.ఎఫ్.ఐ. 10వ మహాసభ పట్టణంలోని అరుణ్‌దేవ్‌నగర్‌లో జరిగింది.

కుమారి బి.ఇక్ష్మి, సి.హెచ్.విశ్వనాథం, కొండయ్య అధ్యక్షవర్గంగా వ్యవహరించిన ఈ సభలో 150మంది ప్రతినిధులు పాల్గొన్నారు. సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నూర్యాపేట మండలప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ వకేల్, మదన్‌మోహన్‌రెడ్డి ప్రసంగిస్తూ దేశం మతోన్మాదఘర్షణలలో రక్తపుటేరులు పారిస్తున్న కీలకసమయంలో ఎస్.ఎఫ్.ఐ. డివిజన్ మహాసభ జరుగుతున్నదని, విద్యార్థులంతా కులం, మతంతో సంబంధంలేకుండా మతసామరస్యాన్ని కాపాడుటకొరకు తోడ్పడాలని కోరారు.

డివిజన్ రైతుసంఘం కార్యదర్శి మేరెడ్డి చంద్రయ్య ప్రసంగిస్తూ పట్టణంలో రౌడీమూకల బెడద ఎక్కువైందని, విద్యార్థులంతా సంఘటితపడి రౌడీ మూకలను ప్రతిఘటించాలని కోరారు.

ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వెంకటస్వామి ప్రసంగిస్తూ, నాటి నైజాం నవాబులకు వ్యతిరేకంగా జమీందార్లు, జాగీర్దార్లకు వ్యతిరేకంగా నాటి తెలంగాణా వీరోచిత పోరాట పారదులకు వారసులువున్న మన ఎస్.ఎఫ్.ఐ. శాస్త్రీయ విద్యావిధానం కొరకు మహత్తర పోరాటాలు సాగిస్తూ అగ్రభాగాన నిలిచిందని దేశ సమైక్యతకు,సమగ్రతకు పాటుపడుతూ మతసామరస్యాన్ని కోరుతూ అనేక ప్రదర్శనలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు.

సభలో సి.ఐ.టి.యు. జిల్లా అధ్యక్షులు వై.వెంకటేశ్వర్లు, డి.వై.ఎఫ్.ఐ. డివిజన్ అధ్యక్షులు ఎన్.మధుసూదన్ రెడ్డి, ఎన్.సుదర్శన్‌రెడ్డి, అడ్వకేట్, డి.వై.ఎఫ్.ఐ. పట్టణకార్యదర్శి పతాని వెంకటేశ్వర్లు, మేరెడ్డి సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. సి.హెచ్. విశ్వనాథం, డి. రమ అధ్యక్ష కార్యదర్శులుగా 22మందితో నూతనకమిటీ ఎంపికైనది.

సివిల్‌కోర్టు న్యాయవాదులఖండన

హైదరాబాద్, డిసెంబర్ 21:

నగరంలో సంఘవిద్రోహశక్తులు విజృంభించి అమాయకులను వధించి ఆస్తిపాస్తులకు నష్టం కలిగించడాన్ని సిటీ సివిల్‌కోర్టు బార్ అసోసియేషన్ ఖండించింది. న్యాయవాదులు శ్రీ సక్సెనా, శ్రీ గులాం యాజ్‌దాని తదితరులపై జరిగినదాడులను నిరసించింది. నేరస్థులను పట్టుకుని అటువంటి సంఘటనలు నివారించాలని కోరింది.

ఎస్.బి.ఐ. మేనేజింగ్ డైరెక్టరుగా టి.కె.సిన్హా

హైదరాబాద్, డిశంబరు 21::

స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా ఎం.డి.గా శ్రీ టి.కె.సిన్హా నియమితులయ్యారు. ఇదివరలో ఆయన డిప్యూటీ ఎం.డి.గా వున్నారు. స్టేట్‌బాంక్ ఆఫ్ బికనీర్ ఎం.డి.గా, చండీఘడ్ సర్కిల్ జనరల్ మేనేజరుగా పనిచేశారు. ఆయన 1953లో ఆఫీసరుగా సర్వీసులో చేరారు.

బి.జె.పి.బియ్యంపంపిణీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, డిశంబరు 21:

భారతీయ జనతాపార్టీ గురువారం నాడు నగరంలోని ముషీరాబాద్ నియోజకవర్గంలో గల "హరినగర్"లోనూ, చాంద్రాయణగుట్ట (పాతబస్తీ) నియోజకవర్గంలోని గౌలిపురా, కమేలా, ఉప్పుగూడా మహంకాళి దేవాలయం, జంగంమెట్ క్రాస్‌రోడ్డు, కుమ్మరివాడ, సోమనాథ్‌మందిరం, లలితాబాగ్, బజ్జీనగర్ ప్రాంతాల్లో 50 క్వింటాళ్ళ బియ్యాన్ని 200 కుటుంబాలకు పంచిందని బిజెపి నగర ప్రధాన కార్యదర్శి శ్రీ కె.లక్ష్మణ్ ఒక ప్రకటనలో చెప్పారు.

రచయితలూ కృషిచేయాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, డిశంబరు 21:

దేశంలోని అనేక రాష్ట్రాలలో చెలరేగిన మతకల్లోలాలను అరికట్టడానికి పాత్రికేయులే కాక రచయితలందరూ కృషి చేయాలనీ, మానవత్వ విలువల్ని కాపాడాలనీ రచయితల, పాత్రికేయుల సంఘం అధ్యక్షుడు శ్రీ హరీష్‌చంద్ర విద్యార్థి కోరారు. ఈ కల్లోలాలకు కారణం స్వార్థపూరిత రాజకీయాలేనని ఆయన అన్నారు. మతసామరస్యాన్ని, శాంతిని పరిరక్షించడానికి ప్రభుత్వం అన్నిచర్యలూ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

లంచం పట్టిన మేనేజర్‌కి 2ఏండ్లు శిక్ష, జరిమానా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, డిశంబరు 21:

రాజమండ్రి మున్సిపల్ ఉన్నత విద్యాపాఠశాలలోని తెలుగుపండితునికి రావలసిన 'ఎరియర్స్'ని జిల్లా విద్యాశాఖాధికారితో ఇప్పిస్తానని చెప్పి అందుకు 500 రూపాయల లంచం అడిగిన రాజమండ్రి మున్సిపాలిటీ మాజీ మేనేజర్ ఎన్.జె. జ్ఞానేశ్వరరావుకి విశాఖపట్నం ఎ.సి.బి కేసుల ప్రత్యేక న్యాయమూర్తి రెండు సంవత్సరాల జైలుశిక్షను, వెయ్యి రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించనిపక్షంలో మరోనెల అదనంగా జైలుశిక్ష అనుభవించాలని న్యాయమూర్తి ఆదేశించారు.

వదంతులపట్ల అప్రమత్తంగా ఉండండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, డిశంబరు 21::

నగరంలోని కొన్ని ప్రాంతాల్లో కొందరు పనిగట్టుకొని వదంతులను వ్యాపింపజేస్తున్నారనీ, ప్రజలు ఈ ప్రయత్నాల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ ఎన్.ఎన్.యు.ఐ. రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సంతోష్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీ జి. సతీష్, ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రజలు వివిధ వర్గాల మధ్య సామరస్యాన్ని కాపాడాలనీ వారు కోరారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

జి.ఒ.ఆర్.టి.నెం.884, ఎ అండ్ సిఎడి(పి.డబ్ల్యు)శాఖ

తేది 25-10-90

పైలు నెం./B/874/1989

ఫారం నెం-2ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన వరంగల్ జిల్లా మండలం హనన్‌పర్తి గ్రామం నాగారంలోవున్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే డి.బి.ఎం.24, ఆర్-9 మైనరు క్రింద సబ్‌మైనరు, ఆర్-8 త్రవ్వకము నిమిత్తం అవసరమైనట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923, భూసేకరణ సవరణ చట్టం 1923 లో 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా ఉండే 1984 భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు(1)వ ఉపవిభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎరుకనిమిత్తం ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 4వ విభాగపు 2వ ఉపవిభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు ప్రత్యేక ఉపకలెక్టరు, వరంగల్‌గారికి ఆయన సిబ్బందితి ఇందుమూలంగా అధికారమిస్తున్నారు.

(ఎ) ఆ చట్టంలోని 3వ విభాగపు(సి) ఉపవిభాగం క్రింద కలెక్టరు, ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ప్రత్యేక ఉపకలెక్టరు, వరంగల్ గారు ఆ చట్టంలోని 5(ఎ) కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ఇందుమూలంగా నియమిస్తున్నారు.

(బి) ఆ చట్టంలోని 17వ విభాగపు (4)వ ఉపవిభాగం క్రింద ఈ విషయములో సత్వరమే చర్య తీసుకోవాల్సిన అవసరమున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 5ఎ విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని ఇందుమూలంగా ఆదేశించడమైనది.

షరా:

1) జరూరు నిబంధనను అమలుపర్చినపుడు (ఎ) విభాగాన్ని వదలివేయాలి.

2) జరూరు నిబంధనను అమలుపర్చినపుడు (బి) విభాగాన్ని వదలివేయాలి.

మెమోరాండం నెం.33087/L-A-R-1/90-1తేది:25-10-90

ఫారం నెం.-5ఎ

భూసేకరణ చట్టం సెక్షన్ 6 ననుసరించి దిగువ నిర్దేశించిన వరంగల్ జిల్లా హనన్‌పర్తి మండలం నాగారం గ్రామంలో గల భూమి సుమారు (0-16న్నర) విస్తీర్ణం మేరకు కాకతీయ కాలువ కిలోమీటరు 0.000 నుండి 0.165 వరకు డిబిఎం 24 ఆర్-9 మైనరు క్రింద సబ్ మైనర్ ఆర్-8 త్రవ్వకము నిమిత్తమై సదరు చట్టం సెక్షన్ 3 మరియు 7 విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ప్రత్యేక కలెక్టరు భూసేకరణ వరంగల్ విభాగంగారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వు జారీ చేయవలసిందిగా ఆదేశించడమైందని ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారు ఆ చట్టంలోని 17 విభాగం (1)(2)వ ఉపవిభాగంలో క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 4వ విభాగపు(1)వ ఉపవిభాగంలో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేదీ నుండి (15) రోజులు ముగిసిన మొదట తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందనికూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్రత్యేక ఉపకలెక్టరు భూసేకరణ వరంగల్ విభాగంగారి కార్యాలయంలో ఉండడమైంది. దీనిని కార్యాలయ పనివేళలో ఏ సమయంలోనైనను తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా:వరంగల్ మండలం:హనన్‌పర్తి గ్రామం:నాగారం

సర్వే నం.	భూమి విధము	పట్టా లేక ప్రభుత్వం	పట్టాదారు పేరు	అనుభవదారు పేరు	విస్తీర్ణం ఎకరా లలో	కట్టడాలు ఒకవేళ ఉన్నచో
746	ఖుష్కి	పట్టా	శ్రీమతి ఇన్గాల సుజాతాబాయి	-	0-16	-
747	,	,,	శ్రీ పిసంబాజిరెడ్డి శ్రీ పిసంజన్నారెడ్డి శ్రీ పిసంసమ్మిరెడ్డి శ్రీ పిసంమోహన్ రెడ్డి	-	0-001/2	
				మొత్తం:	0-16న్నర ఎకరాలు	

(సం) కలెక్టరు, భూసేకరణయూనిట్, వరంగల్.
(సం)ప్రత్యేకకలెక్టరు, శ్రీరామసాగర్ ప్రాజెక్టు, పోచంపాడు
(సం)ప్రభుత్వకార్యదర్శి, నీటిపారుదలశాఖ, ఆం.ప్ర.హైదరాబాద్.

DIPR RO NO.15-343/WRG/ADI/C1/90.

UPSC

Advt. No. 24

Applications on prescribed form are invited by the 10th January, 1991 (17th January, 1991 for applicants from abroad and to those posting applications from Andaman & Nicobar Islands, Lakshadweep, States/Union Territories in the North Eastern region, Ladakh division of J&K State, Sikkim, Pangi sub division of Chamba, Lahaul & Spiti districts of Himachal Pradesh). Pay Scale (Approx Total Emoluments excluding HRA & CCA) & Upper age limits immediately follow the name of the post.

AGRICULTURE MINISTRY

1. One Dir, Central Sheep Breeding Farm, Hissar, Deptt of Agri & Coop. Rs. 3700-5000 (T.E. Rs. 5205). 45 yrs. EQ : (i) Deg in Animal Husbandry or Veterinary Sc or eqv. (ii) Post Grad deg in Animal Sc with specialisation in Sheep Husbandry Sc/Wool Technology or eqv. (iii) About 10 yrs exp in sheep development work and management of sheep farms with exotic sheep or in an Orgn of sheep dev programmes. SPECIAL CONCESSIONS : Govt quarters available at Sheep Breeding Farm, Hissar.

2. Two Sr Microbiologist-cum-Regional Dirs, National/ Regional Bio Fertilisers Dev Centres, Deptt of Agri & Coop. *(1 post resvd for SC).* Rs. 3700-5000 (T.E. Rs. 5205). 45 yrs. EQ : (i) M.Sc. in Soil Sc/Chemistry or Agril Chemistry or Microbiology or eqv. (ii) 7 yrs exp in the field of fertiliser use/recycling of organic waste/use of bio-fertilisers and their quality control/ agronomy or agril extension.

DEFENCE MINISTRY

3. *One Registrar, National Defence Academy.* Rs. 3000-5000 (T.E. Rs. 4290). 45 yrs. EQ : (i) Master's deg in Arts/Sc or eqv. (ii) 5 yrs exp of teaching and admn in a college or a public school which is a member of the Public School Association of India. SPECIAL CONCESSIONS : (a) Married Accommodation is provided as per rules and entitlements. (b) Facilities for medical, (c) Transport (d) Ration (e) Petrol and Canteen are available. *In addition* (f) Recreation facilities like Tennis, Golf, Sailing, Badminton, Windsurfing, Squash, Riding and Polo, Swimming and Rowing etc are available. OTHER BENEFITS : Benefit of added yrs of service is admissible under Rule 30 of CCS (Pension) Rules to the post, only to direct recruits provided that this benefit shall not be admissible. If such a direct recruit before his appointment as 'Registrar' NDA has held a post under the Central or a State or a Union Territory Govt or in an autonomous body under any such Govt where he has been given the benefit of added years of service under rule 30 of the CCS (Pension) Rules 1972 or has been given the benefit of counting that period of service rendered under the Central or State or Union Territory Govt or an autonomous body under any such Govt with the Govt of India service.

4. One Curator, Army Cadets College Wing of Indian Military Academy. Rs. 2000-3500 (T.E. Rs. 2860). 30 yrs. EQ : (i) Deg in Archaeology or History or eqv. (ii) Dip in Museology or eqv. (iii) 2 yrs practical exp of working in a Museum.

HEALTH & F.W. MINISTRY

5. One Prof of ENT, Deptt of Health. Rs. 4500-5700 plus NPA @ Rs. 950/- p.m. (T.E. Rs. 7194). 50 yrs. EQ : (i) A recog medical qual. (ii) Post Grad deg quals in the speciality. (iii) 12 yrs standing exp in the profession out of which atleast 4 yrs exp shd be in the concerned speciality as Associate Professor in a Medical College/Teaching Instn after the requisite Post Grad deg quals. (iv) Extensive pract and admin exp. NOTE : Teaching exp in any other post like the post of GDMO/MO shall not be considered for eligibility purpose for rectt to teaching post.

6. One Associate Prof of T.B., JIPMER, Pondicherry, Deptt of Health. Rs. 3700-5000 plus NPA @ Rs. 950/- p.m. (T.E. Rs. 6056). 45 yrs. EQ : (i) A recog medical qual. (ii) Post Grad deg in the speciality. (iii) At least 3 yrs exp in the speciality as Asstt Prof in a recog teaching Instn after the requisite Post Grad deg quals. NOTE : Teaching exp in *any other post like the post of GDMO/MO shall not be* considered for eligibility purpose for rectt to teaching posts.

7. One Asstt Prof of Thoracic Surgery, JIPMER, Deptt of Health. *(Resvd for SC).* Rs. 3000-5000 plus NPA (T.E. Rs. 5355). 50 yrs. EQ : (i) A recog medical qual. (ii) Post Grad deg quals in the speciality. (iii) Atleast 3 yrs teaching exp as Lecturer/Tutor/ Demonstrator/Registrar/Sr Resident in the concerned speciality after the post grad deg quals. NOTE I : Teaching exp in any other post like the post of MO/GDMO shall not be considered for eligibility purpose for rectt to the teaching posts. NOTE II : After 31st May, 1977 for all teaching appointments to posts higher than tutor in higher specialities i.e. Thoracic Surgery, the candidates must possess post grad deg qual in the speciality concerned i.e. DM/M.Ch after MD/MS or other eqv quals as may be approved by the Council from time to time. The existing alternative quals i.e. MD/MS or eqv quals with two yrs special trg in a recog trg centre in the speciality concerned, shall cease to be sufficient quals for appointment to aforesaid teaching posts from that date. Provided that the requirements of possessing post grad deg quals in the concerned higher speciality shall not be applicable for higher appointment in the case of existing teachers holding regular teaching posts where appointment was initially made on the basis of two yrs special trg in the speciality after the requisite MD/MS. NOTE III : For all teaching posts of Asstt Prof of Specialities for which possession of Doctorate in Medicine or Magister Chirurgue *is essential the teaching exp of three yrs shall be after the* post graduation of MD and not after DM or M.Ch. in the concerned speciality.

8. One Asstt Prof of Surgery, Deptt of Health. Rs. 3000-5000 plus NPA (T.E. Rs. 5355). 45 yrs. EQ : (i) A recog medical qual. (ii) Post Grad quals in the speciality i.e. MS (Surgery), MS (General Surgery), Speciality Board of Surgery (USA), FRCS or eqv. (iii) Atleast 3 yrs teaching exp in the concened speciality as Tutor/Demonstrator/ Registrar/Sr Resident/Lecturer after the requisite Post Grad deg quals. NOTE : Teaching exp in any other post like the psot of GDMO/MO shall not be considered for eligibility purpose for rectt to teaching post.

9. Two Asstt Depot Managers, Govt Medical Store Depot, D.G.H.S. Rs. 2000-3500 (T.E. Rs. 2860). 30 yrs. EQ : Master's deg in Chemistry or Bio Chemistry or Pharmacy or Pharmaceutical Chemistry or a Deg in Chemical Engg/ Chemical Technology or eqv. OTHER CONDITIONS : Private practice of any kind whatsoever is prohibited.

HUMAN RESOURCE DEV MINISTRY

10. One Asstt Chemist (Preservation), National Museum, Deptt of Culture. Rs. 2200-4000 (T.E. Rs. 3146). 35 yrs. EQ : (i) Master's deg in Chemistry or eqv. (ii) 3 yrs exp of conservation of delicate Museum objects. OR (i) B.Sc. deg in Chemistry or eqv. (ii) 5 yrs exp of conservation of delicate Museum objects. (iii) Knowledge of the use of modern scientific equipment in preservation of Museum objects.

11 One Dir, Anthropological Survey of India, Deptt of Culture. Rs. 5900-7300 (T.E. Rs. 7552). 50 yrs. EQ : (i) Doctorate deg in Anthropology or eqv. (ii) About 12 yrs res exp in modern methods and techniques in the field of Anthropology. (iii) Evidence including published work of important contribution made in anthropology.

INDUSTRY MINISTRY

12. One Audit Offcr/Asstt Official Liquidator (Accounts)/Registrar of Companies/Asstt Registrar of Companies/Asstt Inspecting Offcr, Gr IV of Accounts Branch of Cantral Company Law Service. *(Resvd for ST).* Rs. 2200-4000 (T.E. Rs. 3146). 35 yrs. EQ : A qual recog for enrolment in the Register of Members of the Instt of Chartered Accountants of India or of the Instt of Cost & Works Accountants of India or Membership of the Instt of Company Secretaries of India or eqv. OR Master's deg in Commerce with Advanced Accountancy or Management Accountancy or Financial Management or eqv with two yrs exp in a Commercial or Industrial Orgn or in a Govt Deptt connected with the Admn of the Companies Act, 1956.

LAW & JUSTICE MINISTRY

13. One Superintendent (Legal), Deptt of Legal Affairs. *(Resvd for ST).* Rs. 2375-3500 (T.E. Rs. 3396). 40 yrs. EQ : (i) Deg in Law or eqv. (ii) Shd have 4 yrs exp as an Offcr of the State Judicial Service OR Shd have atleast 4 yrs exp in a legal deptt of a State. OR Shd be a Central Govt Servant who has had 4 yrs exp in Legal Affairs. OR Shd be a qualified legal practitioner. NOTE i : The term 'qualified legal practitioner' in relation to this clause, means an advocate or a Pleader who has practised as such for 4 yrs or an Attorney of the High Court of Bombay or Calcutta who has practised as such for 3 yrs. NOTE II: In computing the period during which a person has held any office in the State Judicial Service or in the Legal Deptt of a State or under the Central Govt there shall be included any period during which he has held any of the other aforesaid offices or any period during which he has been a legal practitioner. NOTE III : In computing the period during which a person has been a qualified legal practitioner there shall be included any period during which he has held any office in a State Judicial Service or has held a supervisory post in the legal deptt of a State or has been Central Govt Servant having exp in legal affairs.

LABOUR MINISTRY

14. One Jr Scientific Offcr/Psychologist, DGE&T. *(Resvd for SC).* Rs. 2000-3500. (T.E. Rs. 2860). 35 yrs. EQ : (i) 2nd Cl Master's deg in Psychology/Education or eqv with (1) a paper in Mental Testing or (2) Dip in Guidance. (ii) 2 yrs exp in the application of psychological techniques of appraisal of aptitudes and interests or exp in tests construction.

RAILWAYS MINISTRY

15. One Lecturer (Mechanical), Indian Railway Instt of Mechanical & Electrical Engg (Railway Board). Rs. 2200-4000 (T.E. Rs. 3146). 35 yrs. EQ : (i) Deg in Mechanical Engg or eqv. (ii) About 3 yrs teaching exp.

TEXTILES MINISTRY

16. One Dy Dir (Technology), O/o The Dev Commissioner (Handicrafts). Rs. 3000-4500 (T.E. Rs. 4290). 45 yrs. EQ : (i) Deg in Mechanical Engg or eqv. (ii) About 5 yrs pract exp *in a workshop manufacturing small tools and implements.*

PLANNING COMMISSION

17. Two Sr Res Offcrs (Electrical Engg). Rs. 3000-4500 (T.E. Rs. 4290). 40 yrs. EQ : (i) Deg in Electrical Engg of a recog Univ or eqv qual. (ii) 5 yrs exp in handling problems relating to planning and/or design of power systems, power generation, transmission and distribution.

DELHI ADMN

18. One Prof (Pharmaceutics/Hospital Pharmacy), Dte of Trg & Technical Education, Delhi. Rs. 4500-7300 (T.E. Rs.5830). 50 yrs. EQ : (i) Ph.D. deg with Ist Cl Master's deg in Pharmaceutics/Hospital Pharmacy or eqv. (ii) 10 yrs teaching exp at Post Grad/deg level and/or res/post grad res guidance exp.

19. One Asstt Prof in Electrical Engg Deptt (Part Time B.E. Tech Courses), Delhi College of Engg. Rs. 3700-5700 (T.E. Rs. 5030). 45 yrs. EQ : 1st Cl Master's deg/doctorate deg in Electrical Engg with minimum of 5 yrs exp in teaching/res in Instn of Univ standard. Specialised knowledge in the field of Electrical Machines/Ppwer Systems/Instrumentation & control system/power electronics and Drives with outstanding teaching/res exp and doctorate deg or published work of equal standard would be preferred.

20. One Asstt Prof in Maths (Part Time B.E. Technical Courses), Delhi College of Engg. Rs. 3700-5700 (T.E. Rs. 5030). NOTE : *The post is for Part Time deg courses* at the Delhi College of Engg., Delhi. 45 yrs. EQ : Good academic record with first or high 2nd Cl Master's deg in Maths, Computer Sc/Applications with a Doctorate deg or eqv published work. Independent published work (in addition to the published work mentioned above) with atleast 5 yrs teaching exp in Honours/post grad classes is essential.

21. One Asstt Prof in Mechanical Engg (Part Time B.E. Technical Deg Courses), Delhi College of Engg. Rs. 3700-5700 (T.E. Rs. 5030). 45 yrs. EQ : First C

విశ్వదర్శనం

పొగాకు, మద్యం ప్రకటనలపై నిషేధాలు

పొగాకు, మద్యానికి సంబంధించిన వ్యాపార ప్రకటనలపై కఠినమయిన ఆంక్షలను విధించాలని ఫ్రెంచి ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకు సంబంధించిన కొత్త శాసనాన్ని ఈ వారంలో పార్లమెంటు ఆమోదించింది. దినపత్రికలు, పొగాకు సంబంధించి ప్రత్యక్ష, పరోక్షప్రచారాలను, ప్రకటనలను స్పాన్సర్‌షిప్‌ను 1993 నుంచి పూర్తిగా నిషేధిస్తారు. అంతవరకు క్రమేపీ ఈ ప్రకటనల పరిమాణాన్ని తగ్గిస్తారు. మద్యానికి సంబంధించినంతవరకు పెద్దలు చదివే పత్రికలలోను, మేగజైన్లలోను అప్పుడప్పుడు రేడియోలోను ప్రకటనలు చేసుకోవచ్చు. అయితే మద్య ఉత్పత్తి సంస్థలు వివిధ కార్యక్రమాలను (రేడియో, టివిలలో గాని, బయటగాని) స్పాన్సర్ చేయడం నిషిద్ధమవుతుంది.

సిగరెట్ల ప్రకటనలపై 1976 నుంచి ఆల్కహాలు ప్రకటనలపై 1985 నుంచి ఆంక్షలు అమలులో వున్నాయి. రేడియో, టెలివిజన్‌లలో పొగాకు ఉత్పత్తుల ప్రకటనలను ఇది వరకే నిషేదించారు. పత్రికలలో పొగాకు ఉత్పత్తుల ప్రకటన పరిమాణాన్ని కూడా 1975 నుంచి తగ్గించారు. ఆల్కహాలు ఉత్పత్తుల వ్యాపార ప్రకటనలను టి.వి.లోను, క్రీడా ప్రాంగణాలలోను, యువజనులకు ఉద్దేశించిన పత్రికలలోను, ఇంతకుముందే నిషేధించారు.

పార్లమెంటు ఆమోదించిన కొత్త చట్టం ప్రకారం 1992 జనవరి ఒకటవతేది నుంచి ఫ్రెంచి విల్లర ధరల సూచికనుంచి పొగాకు ఉత్పత్తులను మినహాయిస్తారు.

ఆ తరువాత చెప్పా, పెట్ట కుండా సిగరెట్ల ధరలను 15 శాతం పెంచుతారు. అయితే వేతన నిర్లయ సంప్రతింపులకు ఉద్దేశించిన ధరల సూచికలలో మాత్రం సిగరెట్ల ధరను చేర్చుతారు.

ఆల్కాహాలు ఉత్పత్తుల ప్రకటనలు అన్నింటిపైనా 10 శాతం పన్ను విధిస్తారు. తద్వారా వసూలు అయ్యే మొత్తాన్ని మద్యపాన బాధితుల సేవకు వినియోగిస్తారు. ఫ్రాన్స్‌లో ప్రస్తుతం ఆల్కహాలు ఉత్పత్తుల సంస్థలు సాధారణ 30 కోట్ల పౌండ్ల మొత్తాన్ని ప్రకటనలకోసం ఖర్చు చెడుతున్నాయి. పొగాకు ఉత్పత్తుల సంస్థలు 40 కోట్ల ఫ్రాంక్‌లను ఖర్చుచెడుతున్నాయి.

ఫ్రాన్స్‌లోని 550 లక్షలమంది జనాభాలో చిత్తుగా త్రాగేవారి సంఖ్య 45 లక్షలు వుంటుందట!

ప్రతి ఏడాది 45 వేలమంది మందుకోట్టిన కారణంగా జరిగే ఘటనలలో మరణిస్తున్నారు. కాగా కాలేయంలో దెబ్బతిని మరణించేవారి సంఖ్య 1975 లో 17546 వుండగా, 1987 లో 10971 కి తగ్గింది.

పొగాకు ఉత్పత్తుల వాడకం మూలంగా 1974 లో 35 వేలమంది మరణించగా, 1982లో 54 వేలమంది, 1988లో 66 వేలమంది చనిపోయారు!

మాంసంతింటే క్యాన్సర్!

ఎర్రమాంసం, గొర్రె మాంసం లేదా పంది మాంసం తరుచుగా తినే స్త్రీలకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం వుందని ఒక పరిశీలనలో వెల్లడయింది. బోస్టన్ (అమెరికా) లోని బ్రిఘామ్, మహిళా ఆసుపత్రికి చెందిన డాక్టర్ వాల్టర్ విల్లెట్ బృందం ఆరేండ్లపాటు 88751 మంది నర్సుల ఆహారపు టలవాట్లను, దేహస్థితిని అధ్యయనం చేసింది. దాదాపు ప్రతి రోజూ మాంసం తినడానికి కొలోన్ క్యాన్సర్ రావడానికి దగ్గరి సంబంధం వుందని ఈ పరిశీలనలో తేలింది.

బ్రిటన్‌లో మేటా 9200 మంది స్త్రీలకు, 7500 మంది పురుషులకు ఈ రకమయిన క్యాన్సర్ వస్తోంది. తోలుతీసిన కోడిమాంసం, చేపలు, పీచు వుండే పండ్లు తినే స్త్రీలలో ఈ వ్యధి లక్షణాలు తక్కువగా వుంటునాయని కూడా వెల్లడయింది. రోజు మాంసం తినే వారికి ఈ క్యాన్సర్ వచ్చే అవకాశాలు వున్నాయంటున్నారు. అయితే పాలు, వెన్న, ఐస్‌క్రీమ్ వంటి పాలపదార్థాలవల్ల క్యాన్సర్ ప్రమాదం అంతగా లేదని చెబుతున్నారు. అంతే కాకుండా శాక సంబంధమైన క్రొవ్వు పదార్థాలు కూడా ప్రమాదకరం లేదని పరిశోధనలు తెలిపాయి.

పాములభక్షణపై నిషేధం!

హాంగ్‌కాంగ్ ప్రభుత్వం ప్రజలకు ఓ విజ్ఞప్తి చేస్తోంది. "పాములను భక్షించవలదు" అన్నది ఆ విజ్ఞప్తి! పాములను వివిధ రకాలుగా వండి కడుపార ఆరగించడం హాంగ్‌కాంగ్ వాసులకు అలవాటు, అభిరుచి! ముఖ్యంగా శీతాకాలంలో పాములతో చేసిన వంటకాలకు విందులు, వినోదాలలో మంచి గిరాకీ వుంది. యిందుకోసం మేలి జాతి పాములకు విచక్షణా రహితంగా చంపివేస్తుంటారు. అరుదయిన ప్రాణుల పరిరక్షణకు ఉద్దేశించిన అంతర్జాతీయ సదస్సు తీర్మానాలను పురస్కరించుకుని హాంగ్‌కోబ్రా ఆసియా టిక్‌కోబ్రా, రాట్‌స్నేకల వంటి పాములకు భక్షించడానికి హాంగ్‌కాంగ్ ప్రభుత్వం నిర్లయించింది. దీని ప్రకారం పాములను భక్షించడాన్ని నిషేధించాలని సంకల్పించారు. హాంగ్‌కాంగ్‌లోని చైనా సంతతివారికి పాముల మాంసంతో చేసిన సూప్ అంటే మహా యిష్టం. ముఖ్యంగా శీతాకాలంలో ఈ సూప్‌త్రాగితే రక్తం వేడి ఎక్కుతుందని వారి నమ్మకం. పాములోని కొన్ని భాగాలు ఔషధంగా కూడా పనికివస్తాయట!

-విఆర్



వంగవీటి ద్వయానికి మంత్రిపదవులివ్వాలి

బందరు, డిశంబరు 20: (నవవార్త) : విజయవాడలో ఇప్పటికే 8 మంది కాంగ్రెస్ కార్యకర్తలు హత్యకు గురికాబడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలిగి కాంగ్రెస్ కార్యకర్తల రక్షణకు శ్రీమతి వంగవీటి రత్నకుమారి, శ్రీ వంగవీటి చలపతిరావులకు మంత్రిపదవులు ఇచ్చి కాంగ్రెస్ పార్టీని, కార్యకర్తలను రక్షించాలని, ప్రస్తుతంలో వీరికి హోదాలు లేనందునే ఈ దుస్థితి కార్యకర్తలకు ఏర్పడిందని, ఈ ఇరువురుకు మంత్రి పదవులు ఇవ్వనిచో తాను జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ముందు అమరణ నిరాహారదీక్ష చేస్తానని శ్రీ చలమలశెట్టి గంగయ్య ఇటీవల ఇక్కడి కాంగ్రెస్ భవనంలో జరిగిన యువజన కాంగ్రెస్ జిల్లా కార్యకర్తల సభలో పేర్కొంటారు.

జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సామినేని ఉదయభాను అధ్యక్షత వహించిన ఈ సభలో అన్ని వర్గాల వారు పాల్గొనటం, సమావేశం అల్లర్లు లేకుండా ప్రశాంతంగా సాగిపోవటం విశేషం.

శ్రీ ఉదయభాను మాట్లాడుతూ తాను కుల, మత, వర్గ విభేదాలు లేకుండా అని స్లాయిల్లో అందరికీ జిల్లా కమిటీలో స్థానాలు కల్పించానని, ఎక్కడైనా లోపాలుంటే రాష్ట్ర అధ్యక్షునితో సంప్రదించి మార్పులు జరుపుతామని, ఇది ప్రథమ కార్యవర్గ సమావేశమని, అంతా పార్టీ సభ్యత్వం ముమ్మరంగా చేర్పించాలని, మండల కమిటీలు మార్పులతో పునఃనిర్మాణం జరుగుతాయని, రెవెన్యూ మండలాల రద్దు విషయమై ప్రజాభిప్రాయ సేకరణ జరగాలని, అయిదు అశ్వశక్తి విద్యుత్ మోటార్లపై పన్ను రద్దువల్ల మెట్ట ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో రైతులకు లాభం చేకూరిందని అంటూ, నైతిక బాధ్యత వహించి డాక్టర్ చెన్నారెడ్డి పదవికి రాజీనామా చేసి, కాంగ్రెస్ సంస్కృతికి గౌరవం ఇనుమడింపజేశారని అన్నారు.

హైదరాబాద్‌లో అల్లర్లు, హింస మారణ, దారుణకాండలో కాంగ్రెస్‌కు ఏ సంబంధం లేదని, కొందరు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని, వంగవీటి మోహనరంగారావు హత్యానంతరం జరిగిన అల్లర్లు వగైరాలలో కూడా కాంగ్రెస్ పాత్ర లేదని, అదంతా జరిపినవారు, జరిపించినవారు ఎవరో అందరికీ తెలుసునని, కాని బాధలు పడింది మాత్రం కాంగ్రెస్ వారేనని శ్రీ ఉదయభాను చెప్పారు.

హత్యాప్రయత్నమా?

డా. పి. కోటేశ్వరరావు మాట్లాడుతూ తనపై హత్యాప్రయత్నాలు జరుగుతున్నాయని, బహుశా ఇదే నేను పాల్గొనే ఆఖరు సమావేశం కావచ్చునని అంటూ, దీని కారకులని శ్రీ కావూరి, పాలడుగు వగైరా పేర్లు పెల్లడించారు.

రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బోడపాటి బాబురావు ప్రభుత్వం నిర్వహించే సంక్షేమ కార్యక్రమాలు ప్రజల వద్దకు వెళ్లి వివరించి, ప్రజల అవసరాలు, సమస్యలు తెలుసుకొని పరిష్కారాలకు కృషి చేసే కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠ పెంచాలన్నారు. సర్వశ్రీ ఎం. వినయబాబు, నర్రా గోపీచంద్ తదితరులు కూడా ప్రసంగించారు.

జూదగాండ్రపై కఠినచర్యలు

డి.ఎస్.పి. హెచ్చరిక

గుడివాడ, డిసెంబరు 19 (నవవార్త): స్థానిక పోలీసు సబ్ డివిజన్ పరిధిలో పేకాట, జూదాలు, కోడిపందేలు, ఇతర జూదాలు నిర్వహించినట్లయితే చట్టపరంగా కఠినచర్యలు తీసికోబడతాయని, గుడివాడ డి.ఎస్.పి. శ్రీ ఆర్. ఏకాంబరం బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. జూదగృహాలు నిర్వహించేవారి గురించి, జూదగృహాల గురించి సమాచారం తెల్పిన వారికి తగు విధంగా బహుమతులివ్వ బడతాయని, వారిపేర్లు రహస్యంగా ఉంచబడతాయని, ఈ నేరాలను అదుపుచేయుటలో పోలీసు వారితో సహకరించవలసిందిగా డి.ఎస్.పి. ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ, సమాచారం స్వయంగా అందజేయలేని పరిస్థితులలో టెలిఫోనుద్వారా గుడివాడ 3333 నంబరుకు, పామర్రు 391 నంబరుకు, కైకలూరు 33 నంబరుకు సమాచారం అందించవచ్చని పేర్కొన్నారు.

అదే విధంగా రోడ్లపై వరికుప్పలు నూరుస్తూ, వరిగడ్డి, ధాన్యం ఆరబెట్టుతూ, వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగజేసే వ్యక్తులపై కూడ తగువర్య తీసికోబడుతుందని డి.ఎస్.పి. తన ప్రకటనలో హెచ్చరించారు.

సినిమా



"ప్రేయసి"లో హరిష్, సోనియా

మరో ప్రేమైకచిత్రం "ప్రేయసి"

హరిష్, ఫ్రాన్స్ మందరి సోనియా నటించిన లండాల ప్రేమైక చిత్రం "ప్రేయసి" ఇళయరాజా పాటలు అందించిన ఈ ప్రేమ కావ్యాన్ని ఏ.ఎం. ప్రొడక్షన్స్ సంస్థ తెలుగులో అందిస్తోంది.

త్వరలో విడుదలయ్యే ఈ చిత్రంలో మిగిలిన పాత్రలను అశ్వనీకుమార్, శివకుమార్, జనక్‌రాజ్, రవి, సులక్షణ పోషించారు.

రాజశ్రీ, సుందరం, రాజగోపాల్, నందిపాటి గోవిందరావు, నాగభైరవ, శ్రీను, సాంకేతిక సారథ్యం వహించిన ఈ చిత్రానికి నిర్మాత కె. ఆనందమోహన్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం మలేసియా వాసుదేవన్.



"ఈశ్వర్" లో సితార, పి.ఆర్. వరలక్ష్మి, శ్రీలేఖ.

పూర్తి కావచ్చిన "ఈశ్వర్"

కె. భాగ్యరాజా శిష్యుడై తెలుగులో ప్రస్తుతం దర్శకుడవుతున్న యువకుడు విజయరాజా తొలిసారి అందిస్తున్న వెరైటీ చిత్రం "ఈశ్వర్".

ఈ చిత్రం షూటింగ్ దాదాపు పూర్తయింది. ఇక మిగిలింది క్లయిమాక్స్ పాటలే. వాటిని కూడా డిశంబర్ నెలాఖరు నుండి 15 రోజుల పాటు నెల్లూరులో పూర్తి చేస్తారు.

నవతార 'సితార' ఒక ప్రధాన పాత్ర నటించే ఈ చిత్రంలో విజయరాజా, ఎవన్‌కుమార్, కోట, రవి రాజ్, శ్రీదేవి, పి.ఆర్. వరలక్ష్మి ఇతర తారాగణం. సీతారామశాస్త్రి, వి.పి. కృష్ణన్, పవిన్‌దాస్, లాజ్‌కుమార్, ప్రతాప్, కె. ధ్రువకుమార్, ఎస్. జగన్ ఈ చిత్ర సాంకేతికవర్గం సంగీతం: కె. భాగ్యరాజా.

నిర్మాత: కె. కోటేశ్వరరావు, కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: విజయరాజా.

-కె. ఉమామహేశ్వరరావు

మొక్కపాటికి మంత్రి పదవి దక్కేనా?

కంచికచర్ల, డిశంబరు 20: (నవవార్త): గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండి కాంగ్రెసు కష్టకాలంలో ఉన్నప్పుడు, కృష్ణాజిల్లాలో ముఖ్యంగా పశ్చిమకృష్ణాలో 'దేశం' అరాచక విధానాలకు భయపడకుండా నందిగామ, జగ్గయ్యపేట నియోజక వర్గాలలో కాంగ్రెసు కార్యకర్తలకు అండగా నిలవి 'దేశం' సవాళ్ళను ఎదుర్కొన్న ఏకైక నాయకునిగా రాష్ట్ర మార్కెటింగ్ మంత్రి శ్రీ మొక్కపాటి వెంకటేశ్వరరావుకు ఈ ప్రాంత ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆ కారణంగా కాంగ్రెసుపార్టిని కాపాడిన నాయకునిగా పశ్చిమకృష్ణాలో శ్రీ మొక్కపాటిని గుర్తించి రాష్ట్ర మార్కెటింగ్ మంత్రి పదవి యివ్వటం జరిగింది. అయితే చెన్నారెడ్డి ప్రభుత్వం ఉన్నప్పుడు కూడ మొక్కపాటి పదవికి ఎసరుపెడదామని శ్రీ కావూరు, శ్రీ పాలడుగు వర్గాలు తీవ్ర ప్రయత్నాలు చేసినా విఫలమైన సంగతికూడ ఉంది. ఇదిలా ఉండగా ప్రస్తుతం రాష్ట్రంలో జనార్దన రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టిన తరువాత శ్రీ మొక్కపాటికి పదవి దక్కుతుందా లేదా అనేది రాజకీయనాయకులకు ప్రశ్నగా ఉదేది. విజయవాడ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి చెన్నుపాటి విద్య, శ్రీ మొక్కపాటికి పదవికోసం తీవ్రకృషి చేస్తూన్నట్టు తెలుస్తున్నది. పశ్చిమకృష్ణాలో కాంగ్రెసు అనుమతివర్గం శ్రీ మొక్కపాటికి పదవిదక్కకుండా తీవ్రకృషి చేస్తున్నట్టు తెలియవచ్చింది. ఈ నేపద్యంలో శ్రీ మొక్కపాటికి పదవి దక్కుతుందో లేదో అని రాజకీయ పరిశీలకులు, ప్రజలు ఎదురు చూస్తున్నారు.

విశాల భారతం

కష్టాలకడలిలో లల్లూ ఇక్కట్లు

బీహార్‌లో 72 మంది సభ్యులు గల లాలూప్రసాద్ యాదవ్ మంత్రివర్గం గడ్డురోజులను ఎదుర్కోనున్నది. ఆ రాష్ట్రంలో ఆర్థిక పత్తిళ్లు, కులమత కలహాలు అల్లకల్లోలం సృష్టిస్తున్న తరుణంలో శ్రీ లాలూ ప్రసాద్ యాదవ్ మంత్రివర్గంలో 72మందిని చేర్చుకుని కొత్త ఇబ్బందులు తెచ్చిపెట్టుకున్నారు. ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బి.జె.పి.లు ఒక ప్రక్క కత్తులు దూస్తుండగా మిత్రపక్షాలైన సి.పి.ఐ., సి.పి.ఎమ్.లు కూడా 'చెప్పుముకలేని అవకాశవాది' అని, 'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి కించిత్తు కూడా ఆలోచించని' వ్యక్తిగా ఆరోపిస్తున్నారు.

ఇరుపక్షాల విమర్శలను ఖాతరు చేయకుండా శ్రీయాదవ్ తన మంత్రివర్గంతో పాటు ముందుకు పోతున్నారు. కేంద్రంలో స్నేహపూర్వక ప్రభుత్వం లేకపోయినా, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దిగజారుతున్నా ఆయన మంత్రుల సంఖ్యను తగ్గించేది లేదని ఖచ్చితంగా చెప్పారు.

మంత్రివర్గ విస్తరణ మూలంగా ఇప్పుడు నెలకు 50 నుంచి 60 లక్షల రూపాయల ఖర్చు అవుతుంది. అది కాకుండా టి.ఎ. బిల్లులు, పెట్రోలు, వసతి సౌకర్యాల కోసం మరో 25 నుంచి 30 లక్షలు ఖర్చవుతాయి.

మంత్రులు సచివాలయంలో గదులు కోసం పోటీ పడాల్సి వస్తోంది. నివాసాల కోసంకూడా వేట ప్రారంభమైంది.

ఈ మంత్రులకు ఆయా శాఖలు కేటాయించడంలో కూడా శ్రీ యాదవ్ ఇబ్బందులు పడుతున్నారు. మానవ వనరుల శాఖలో ఎనిమిది మంది, పరిశ్రమల శాఖలో ఆరుగురు, నీటి వనరుల శాఖలో ముచ్చటగా ఐదుగుర్ని కేటాయించారు. సంక్షేమ ఆరోగ్య శాఖల్లో చెరొక నలుగురు మంత్రులను నియమించారు.

ఇన్ని ఇబ్బందులు ఎదురవుతున్నా శ్రీ లాలూ నిశ్చింతంగా వున్నారు. 'వారిని సాధారణమైన జీవితం గడిపి ఎక్కువ సమయం జిల్లాల్లో ఉండాలని తెలిపినట్లు' ఆయన హామీ ఇచ్చారు.

కొలిక్కి రానిన నన్స్ హత్య కేసు

బొంబాయిలో ఇద్దరు నన్స్ హత్య జరిగి నెలదాటిపోయింది. అయితే ఇంతవరకు ఈ సంచలన కేసులో పోలీసులు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేకపోయారు. హత్యలకు కారణమేమిటో, హంతకులెవరన్నది బొంబాయి పోలీసులకు అంతుపట్టడం లేదు. స్నేహసదన్ (నన్స్ పని చేస్తున్న అనాథ శరణాలయం)కు చెందిన 100 మందిని, నన్స్ సన్నిహితులను పోలీసులు ఇంతవరకు ప్రశ్నించారు. ఈ కేసు తమ కంతుపట్టడం లేదన్న విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులు కూడా ఒప్పుకుంటున్నారు. దోపిడీ చేయడానికి హత్య చేయలేదన్న విషయం తెలిసిపోయిందని అలాగే నన్స్‌ను రేప్ చేశారనే విషయం కూడా ఫోరెన్సిక్ నిపుణులు అబద్ధమని తేల్చారని వారు చెప్పారు. పోలీసులు సంఘ వ్యతిరేకశక్తులను ప్రశ్నించిచూశారు. ఇదిలా వుండగా, స్నేహసదన్‌కు చెందిన కొందరు అధికారులు, సిబ్బంది కూడా పోలీసులకు సహకరించడం లేదు. కొందరయితే వెదని విప్పడం లేదు. కేసు తేలకపోవడంలో తమ అశ్రద్ధ ఏమీలేదని, దీనికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చి మరీ పరిశోధిస్తున్నామని పోలీసు కమీషనర్ చెప్పారు. సీనియర్ పోలీసు అధికారులు కూడా కేసు పట్ల శ్రద్ధచూపుతున్నట్లు ఆయన తెలిపారు. ఒక అధికారి నెల రోజుల నుండి స్నేహసదన్ ప్రాంతంలోనే మకాంచేసి వున్నారు.

సిబ్బందిలేకఅగచాట్లు పడుతున్నచెక్‌పోస్టుఅధికారి

అశ్వారావుపేట, డిశంబరు 20: (నవవార్త) : నానాటికి పెరిగిపోతున్న వాహనాలు ప్రమాదాల సంఖ్య కొత్తగూడెం చెక్‌పోస్టు సిబ్బందికి పనిభారం పెరిగిపోయింది. విస్తృతమైన పరిధి సిబ్బంది కొరతవల్ల వాహనాల అదుపు తప్పి అనేక ప్రమాదాలు పెరిగిపోతున్నాయి.

కొత్తగూడెం బూర్గంపాడు, మణుగూరుతాలూకాలకి కొత్తగూడెం కేంద్రంగా ఒకే ఒక తనిఖీ అధికారి వున్నారు.

దూరప్రదేశాలలో రోడ్డు ప్రమాదాల జరిగితే తనిఖీ అధికారి కార్యాలయం ఆరోజు మూతపడుతోంది. లైసెన్సుల కోసం వచ్చే వారు తిరిగి పోవల్సిందే. దారికాని వాహనాలు తనిఖీ చేయడానికి ఆయనకి కనీసం సహాయ ఉద్యోగి కూడా లేడు. తనిఖీ కోసం బండి ఆగకుంటే ఆయనే వాహనాన్ని వెంటాడాలి. తప్పట్టుకున్న వాహనాల వారిని వాహనాలతో సహా వెంట తీసుకొని కోర్టుకు హాజరుకావాలి.

ఈ దశలో పనిభారం ఎక్కువై వాహనాల తనిఖీ వ్యుగ్యమైంది. లైసెన్సులు కొత్త గూడెం అధికారి ద్వారా పొందవచ్చని కూడా ప్రజలకు తెలియదు. అధికారి పనిభారాన్ని అసరాచేసుకుని పైరవీకార్లు లైసెన్సులు కోరే ప్రజల్ని నిలువు దోపిడీ చేస్తున్నారు. యల్. ఆర్. కి పదిరూపాయలు ఫీజుకాగా 40 రూపాయలు, లైసెన్సుకు 30 రూపాయలు కాగా 150 రూపాయల వంతున వసూలు చేస్తున్నారు. కనీస లైసెన్సులకు దరఖాస్తులు కూడా అందుబాటులో లేవు. నెలకి వెందువందల మందికిపైగా లైసెన్సుల కోసం దరఖాస్తులు చేస్తున్నారు.

ఆటోలకి మీటర్లు లేవు. బొగ్గు, పిచ్చయం, ముఖ్యంగా కలప అక్రమ రవాణాపై అదుపులేదు. అయితే ఇటీవల పొందిన పాక్కులతో పోలీసులు నెలలో ఒకేసారి లక్ష్యంగా పెట్టుకొని అడ్డదిడ్డంగా కేసులు నమోదుచేస్తున్నారు. కొత్తగూడెంలో నెలకి వెయ్యి, ఎం.వి. యాక్టు కేసులు నమోదు చెయ్యాలని పోలీసు వర్గాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఒకేరోజు లక్ష్యం పూర్తి చేసి పోలీసులు చేతులు దులుపుకుంటున్నారు. అందువల్ల వాహనాలపై అదుపు తగ్గి కొత్తగూడెం డివిజన్‌లో నెలకి కనీసం వందరోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. పై అధికారులు [illegible] కునేందుకు రికార్డు పని కోసం [illegible] బ్రోకర్స్ తనిఖీ అధికారి కార్యాలయంలో ప్రభుత్వం గుర్తింపు లేని ఉద్యోగులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

వాహనాల విభాగంలో సిబ్బంది పరమైన ఇబ్బందుల వల్ల తనిఖీ లేకపోవటంతో వాహనాలు కనీస నిబంధనలు పాటించటంలేదు. చట్టపరమైన నిబంధనలకి కట్టుబడాలని యజమానులకు వున్నా తనిఖీ శాఖ అందుబాటులో లేక అవస్థపడుతున్నారు. కనుక కొత్తగూడెం వాహనాల తనిఖీ కార్యాలయాన్ని అదనపు సిబ్బందితో విస్తృతపరచాల్సిన్ది స్థానికుల చిరకాల వాంఛ.

తీరగ్రామాల్లో సమస్యల కెరటాలు

భీమునిపట్నం డిశంబరు 20: నవవార్త) : బలహీనవర్గాల వారికోసం ప్రభుత్వం తలపెట్టిన ఇళ్లకాలనీల విషయంలో చేవలుప్పాడ, కాపులుప్పాడ పంచాయతీలలో గురువారం జరిగిన ప్రజా సదస్సులపై ప్రజలు నుంచి ఫిర్యాదులందాయి. ఈ ప్రజా సదస్సులో భీమిలి ఎమ్మెల్యే ఆర్.ఎస్.డి.ఐ. అప్పల నరసింహరాజు మండలాధ్యక్షుడు ఎస్. బి. ఎస్. ఎస్. శర్మ, ఎమ్. ఆర్.వో. కె. జానకిరాం తదితర అధికారులు పాల్గొన్నారు.

ఈ సదస్సులో తమకు ఇళ్లపట్టాలు ఇవ్వలేదని, ఇచ్చిన పట్టాలలో ఇళ్లు నిర్మాణం కాలేదని పలువురు ఫిర్యాదు చేశారు.

చేవలుప్పాడలో 228 ఇళ్లు మంజూరైతే 18 ఇళ్ల నిర్మాణం ఇంకా ఇంకా పూర్తి కాలేదని సత్వరమే పూర్తి చేయాలని లబ్దిదారులు కోరారు. దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే, ఎమ్మార్వో హామీ ఇచ్చారు.

చేవలుప్పాడలో ఎనిమిది లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించిన ఉప్పునీటిని మంచినీరుగా మార్చేడిశాలినేషన్ రక్షిత మంచినీటి పథకాన్ని కాపులుప్పాడ ప్రజలకు విస్తరింపజేయాలని ప్రజలు కోరారు.

అలాగే చేవలుప్పాడ గ్రామంలో ఇళ్ల మంజూరు కోసం లబ్దిదారులు ఎంపిక జరిగినా ఇంతవరకు కనీసం పట్టాలు కూడా ఇవ్వలేదని పలువురు ఫిర్యాదు చేశారు.

కాగా చేవలుప్పాడలో రెండు చెరువులను వెంటనే మరమ్మతు చేయించాలని పలువురు కోరారు. ఒక చెరువుకు గెడ్డకట్టు నిర్మించాలని వారు అభ్యర్థించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే అప్పల నరసింహరాజు మాట్లాడుతూ, పి. డబ్ల్యు.డి. నుంచి గెడ్డకట్టు నిర్మాణానికి అక్ష రూపాయల నిధులు విడుదలయ్యేలా కృషి చేస్తానని చెప్పారు. చేవలుప్పాడలోని హరిజనవాడలో అతి తరగతి లేనందున విద్యార్థులు భీమిలి ఆనందపురం ప్రాంతాలకు వెళ్లి చదువుకొంటున్నారని తెలిపారు. మండల విద్యాశాఖాధికారి డి.ఎస్. రామచంద్రరావు ఈ విషయం పరిశీలించి తగిన చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు.

కాపులుప్పాడ గ్రామంలో నిర్వహించిన ప్రజా సదస్సుకు సమస్యలు వచ్చిపడ్డాయి. కాపులుప్పాడలోని రేవళ్ల చెరువుపై గెడ్డకట్టు లేనందున వందలాది ఎకరాలు నీటి ముంపునకు గురిఅవుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే చెరువుకు గెడ్డకట్ట నిర్మించాలని వారు కోరారు. పాతపరదేశిపాలెం నుంచి అయిదో నెంబరు జాతీయ రహదారి మధ్యలో ఉన్న ఒక గెడ్డకు కాజ్‌వే నిర్మించాలని పలువురు కోరారు.

కాపులుప్పాడ పంచాయతీ భవనం మరమ్మత్తుకు 30 వేల రూపాయలు క్రూషియల్ బేలన్స్ నిధుల నుంచి ఇచ్చేందుకు ఎమ్మెల్యే అప్పల నరసింహరాజు హామీ ఇచ్చారు.

ఇదే గ్రామంలో మహిళలకు సామూహిక మరుగుదొడ్డులు ప్రజలు కోరారు. పి.ఆర్.డి. ఎ. పథకం కింద కాపులుప్పాడ నుంచి 36 మందిని చేసినా ఇంతవరకు వారికి ఎటువంటి సమాచారం అందలేదని వచ్చిన ఫిర్యాదుని అధికారుల దృష్టికి తీసుకొస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

చిన మంగమారిపేట, పెదమంగమారిపేట బలహీనవర్గాల కాలనీలకు విద్యుత్ సౌకర్యం ఇంతవరకూ సమకూర్చలేదని తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

గుడివాడలో రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు

గుడివాడ, డిశంబరు 20: (నవవార్త): స్థానిక చెస్ అసోసియేషన్, జేసీస్‌వారి సంయుక్త ఆధ్వర్యంలో ఎన్.టి.ఆర్. స్టేడియంలో 1991 జనవరి 6 నుండి 12 వరకు "ఆంధ్రప్రదేశ్ ఓపెన్ చదరంగం" పోటీలు నిర్వహించనున్నట్లు గుడివాడ చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కె. అశోక్, జేసీస్ అధ్యక్షుడు శ్రీ విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన మొదటి నల్గురు విజేతలకు నగదు బహుమతులతోపాటు మెమొంటోలు, ఇతర 12 కన్సోలేషన్ బహుమతులు ఇవ్వబడతాయని, ఇందులో పాల్గొనగోరువారు ఎంట్రీరుసుం రు. 20తో పాటు తమ ఎంట్రీలను జనవరి 5వ తేదీలోగా శ్రీ జి. శోభనాచలం కార్యదర్శి, చెస్ అసోసియేషన్, గుడివాడ వారికి పంపాలనీ, పోటీలో పాల్గొను స్త్రీ, పురుష అభ్యర్థులకు వేర్వేరుగా ఉచితవసతి సౌకర్యం కల్పించబడుతుందని నిర్వాహకులు తెలియజేస్తున్నారు.

భారమైనాతప్పని గృహనిర్మాణపథకం

సత్తుపల్లి, డిశంబరు 20: (నవవార్త) : రాష్ట్రంలోని బలహీనవర్గాలకు పక్కా గృహాలు ఏర్పాటుచేసే వారికి తలదాచుకోవడానికి నీడ కల్పించాలని ప్రభుత్వం సంకల్పించింది. ఈ సంకల్పం 1971 వ సంవత్సరంలో కార్యరూపం దాల్చి 1981 వరకూ అమలు జరిగింది. అయితే అప్పటి ప్రభుత్వం ఈ పథకం అమలులో అంత చొరవ తీసుకోకపోవడంతో పది సంవత్సరాలకు 46,630 గృహాలు మాత్రమే నిర్మించగలిగింది.

ఈగృహాల నిర్మాణంలో ప్రభుత్వం మూడు రకాల పద్ధతులను ప్రవేశపెట్టింది. సెమి పర్మినెంటు పథకం క్రింద రు. 4 వేలతో గృహం నిర్మించడం జరుగుతుంది. ఈ మొత్తం ప్రభుత్వమే భరిస్తుంది. రెండో పథకం క్రింద ఎనిమిది వేల ఖర్చుతో నిర్మించటం జరుగుతుంది. దీనిలో సగం ప్రభుత్వం భరిస్తుంది. మిగతాది రుణ రూపంలో ఇస్తుంది. మూడో పథకం క్రింద గృహాలు నగర ప్రాంతాలలో నిర్మిస్తారు. వీటి నిర్మాణానికి 12 వేలు ఖర్చు కాగా వెయ్యి రూపాయలు మాత్రం సబ్సిడీ మిగతాది రుణరూపంగా ప్రభుత్వం సమకూరుస్తుంది. ఈ విధంగా ప్రభుత్వం తమ వాటా ధనంతో పాటు రుణంగా ఇచ్చేది కూడా ప్రభుత్వం ఇచ్చి గృహనిర్మాణం చేసింది.

సత్తుపల్లిలో 500 గృహాలు నిర్మించగా దీనిలో ప్రభుత్వ సబ్సిడీ, యాజమానుదారు చెల్లించిన వాటాధనం పోను ఒక్కొక్క ఇంటి యజమాని 10,700 రూపాయలు ప్రభుత్వానికి చెల్లించవలసి ఉంది. రుణాల వసూళ్లను గృహనిర్మాణ సంస్థ స్వీకరించి వసూళ్లకు గాను వర్క్ ఇన్‌స్పెక్టర్లకు బాధ్యతలు అప్పగించింది. రుణాల వసూళ్ల కోసం యాజమానుల నుండి నెలకు కనీసం

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

జస్టిస్ చావ్లా జబర్దస్తీ!

న్యాయవ్యవస్థను నగుబాటు చేసేవిద్యలో విశేష ప్రావీణ్యం ప్రదర్శించిన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చావ్లాకు రాజీవ్-చంద్రశేఖర్‌ల రాజ్యం ఈ ఏడాది పద్మవిభూషణ్ బిరుదు ఇచ్చి ఘనంగా సత్కరించవచ్చు.

బోఫోర్స్ ముడుపుల పరమ రహస్య ఛేదన క్రమంలో విశేష విజయాలకు కారణభూతమైన ప్రాథమిక అభియోగపత్రాన్ని (ఎఫ్.ఐ.ఆర్.) దాని ఆధారంగా సాగుతున్న సి. బి. ఐ. దర్యాప్తునూ రద్దుచేయవలసిందని కోరుతూ భోక్తల తరపున దాఖలైన పిటిషన్‌ను త్రోసిపుచ్చినట్టే త్రోసిపుచ్చి ఎఫ్. ఐ. ఆర్.లో లొసుగులు వెతకడం పిటిషనర్‌కు చేతకాలేదంటూ సి. బి. ఐ. దర్యాప్తును నిరోధించే బాధ్యతను న్యాయస్థానమే చేపట్టడం భారత న్యాయవ్యవస్థ చరిత్రలో మున్నెన్నడూ జరగలేదు. ఈ కేసులో పిటిషన్‌దారు హెచ్. ఎస్. చౌదరికంటె ఘనంగా హిందూజాల కొమ్ము కాయాలని అందుకు న్యాయ సూత్రాలను, కోర్టును వాటిని పోషిస్తున్న ప్రజాధనాన్ని పక్షపాతంగా ఉపయోగించాలని జస్టిస్ చావ్లా సంకల్పించడం మన ప్రజాస్వామిక న్యాయమూర్తిమత్వానికి మాయనిమచ్చ.

బోఫోర్స్ ముడుపుల ప్రధాన భోక్తలుగా భావిస్తున్న హిందూజాల తరపున హెచ్. ఎస్. చౌదరి అనే ఒక అనామక న్యాయవాది 'పబ్లిక్ లిటిగేషన్' పిటిషన్ గత ఆగస్టులో దాఖలు చేశాడు. ఈ కేసుకు అసాధారణ ప్రాధాన్యమిచ్చి జస్టిస్ చావ్లా త్వరితగతిని విచారణ చేపట్టారు. అసలు దీనిని ప్రజా ప్రయోజనాల వ్యాజ్యంగా అంగీకరించి స్వీకరించడమే తప్పు. స్వీకరించారు పోనీ, విచారణ సవివరంగా నిష్పక్షపాతంగా జరగనిచ్చి వుంటే బాగుండేది. సి. బి. ఐ. తన వాదనను పటిష్ఠంగా వినిపించడానికి అవకాశం ఇచ్చిఉండవలసింది. అక్కడకూడా జస్టిస్ చావ్లా దురుద్దేశంతోనే వ్యవహరించారని పించుకున్నారు. ఆయా పత్రాలు దాఖలు చేయడానికి సి. బి. ఐ.కి తగిన వ్యవధి ఇవ్వకుండా నాటకమాడారు. ఇంతలోగా కేంద్రంలో అధికారం చేతులుమారి కాంగ్రెస్ భుజస్కంధాలమీద ఆశీనుడైన అనూరుడి ప్రభుత్వం అవతరించింది. దానితో సి. బి. ఐ. అధికార శ్రేణులలో కుత్సిత మార్పులు కొన్ని సంభవించాయి. కేసులో సి. బి. ఐ. తరపున వాదించ దానికి వచ్చిన ఒక న్యాయవాదికూడా భోక్తల బాకా పట్టుకున్నాడు.

ఢిల్లీలో మారిన పరిస్థితులు చావ్లా మహాశయుడికి మరింత ఊపును, ఉత్సాహాన్ని కలిగించి వుంటాయి. కేసు అడ్డుదోవ పట్టిన సంగతి పసిగట్టిన జనతాదళ్, బి. జె. పి, సి. పి. ఎం. పార్టీలు తదితరులు విచారణలో తమ వాదనలుకూడా వినాలని కోరుతూ దరఖాస్తులు చేసుకున్నారు. ప్రముఖ న్యాయవాది రామ్‌జెత్‌మలానీ సాక్షాత్తు న్యాయమూర్తులవారి నిష్పాక్షికతమీదనే తీవ్రమైన అనుమానాలు వ్యక్తం చేశారు. ఆయనను ఈ కేసు విచారణ బాధ్యతనుంచి తప్పుకోవలసిందిగా కోరారు. అప్పటి కప్పుడు అందుకాయన సంసిద్ధత వ్యక్తం చేసినట్టే చేసి మరునటి నాటికి మనసు మార్చుకున్నారు. అంతే కాదు న్యాయమూర్తి కక్షిదారుడి స్థాయికి దిగజారి ప్రతివాదుల తరపు న్యాయవాది ఒకరు తనను బెదిరిస్తున్నారని ఆరోపించారు. కాని దానికి తగిన ఆధారాలు చూపలేకపోయారు.

జనతాదళ్, బి. జె. పి, సి. పి. ఎం.ల తరపు వాదనలు వినడానికి నిరాకరించారు. వారి వాదనలు వినవలసిందని సుప్రీంకోర్టు న్యాయంగా మొట్టికాయ వేసి మందలించవలసి వచ్చింది. చివరికి వారి వాదనలు వినరాదనే దుష్ట దృఢ సంకల్పంతో శ్రీవారు మొత్తంకేసునే కొట్టివేసి తానే వాది పాత్ర వహించారు. జస్టిస్ చావ్లా దుస్తంత్రం నిరాటంకంగా సాగితే భోక్తల, వారి రాజకీయ అంతేవాసుల వంటపండడం ఖాయం. భోక్తల ఖాతాల గుట్టు రట్టుచేయడానికి ఇంతవరకు సాగిన కృషికి మంగళం పాడటం తథ్యం. జాయింట్ పార్లమెంటరీ కమిటీ ప్రకటించిన అభిప్రాయాలను త్రోసిపుచ్చి తాజా దర్యాప్తును చేపట్టే అధికారం సి. బి. ఐ.కి లేదట. అలాగే విదేశాలలో జరిగిందని భావిస్తున్న నేరంపై పరిశోధించే హక్కుకూడా దానికి లేదట. ముడుపులు చేరాయని భావిస్తున్న ఖాతాల రహస్యాలు తెలపవలసిందని కోరుతూ స్విట్జర్లాండుకు లెటర్ రొగేటరీ (అభ్యర్థన లేఖ) పంపడానికి అనుమతించే అధికారం స్పెషల్ కోర్టుకు లేదట- ఇవీ జస్టిస్ చావ్లా సి.బి.సి. ఎఫ్.ఐ. ఆర్.లో చూపించిన కొన్ని "లొసుగులు".

దేశాన్ని తెగనమ్మి, దేశ రక్షణను లాభపాటి బజారు సరుకుగా మార్చుకొని కోట్లాది రూపాయలు కైంకర్యం చేసిన దేశద్రోహుల ఆచూకీ, అరా తీసే అధికారం అవకాశం ఎవ్వరికీ ఉండరాదన్నది జస్టిస్ చావ్లాగారి అంతర్యమన్న మాట. చావ్లా బుధవారంనాడు వెల్లడించిన ఈ నిస్సిగ్గు అభిప్రాయాలపైన ఢిల్లీ హైకోర్టు న్యాయంగా భోక్తలను, వారి దుష్ప్రయోజనాలను భుజాని కెత్తుకోవాలని ఆయన చేసిన నిర్లజ్జయైన హెచ్చరిక 'స్టే'మంజూరు చేసిన సుప్రీంకోర్టు దేశంలో నిష్పాక్షిక న్యాయానికి ఇంకా నూకలు చెల్లలేదనే విశ్వాసాన్ని పాదుకొల్పింది.

కొత్త రైలు మార్గాల కోసం ఉద్యమించక తప్పదు

భారతీయ రైలు మార్గాల పొడవు ప్రస్తుతం 62 వేల కి.మీ.తో ఆసియాలో కెల్లా అగ్రగామిగా వుంది. మన రైలు మార్గాల వ్యవస్థ ప్రపంచంలో నాల్గవస్థానం ఆక్రమిస్తున్నది.- ఇది దేశంలోని అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ. రోజూ 99 లక్షల జనాభా రైళ్ల ద్వారా ప్రయాణం చేస్తున్నారు. అయితే పెరుగుతున్న జనాభాతో పాటు రైల్వే మార్గాలు పెరగడంలేదు.

మన రాష్ట్రంలో కరీంనగర్, మెదక్ జిల్లా కేంద్రాలకు రైలు మార్గం లేనందున అవి వెనుకబడి వున్నాయి. భద్రాచలం, అమలాపురం, నాగర్‌కర్నూల్, సిద్దిపేట పార్లమెంటు స్థానాలకు రైలు మార్గం లేదు. అలాగే ఉట్నూరు, లోత్, అసిపాబాద్, జగిత్యాల, చేవెళ్ల, నారాయణపేట, వనపర్తి, జమ్మలమడుగు, మదనపల్లి,కందుకూరు, కొత్తగూడెం, పర్కాల, నర్సీపట్నం, పాడేరు, పాలకొండ మొదలైన రెవిన్యూ డివిజన్ కేంద్రాలకు కూడా రైలుమార్గం విస్తరించలేదు.

కీర్తిశేషులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య గారు 1946లో "విశాలాంధ్రలో ప్రజారాజ్యం" అనే పుస్తకంలో 12 రైలు మార్గాలు వేయ్యాలని కోరారు. అవి ఈనాటికి కూడా నిర్మించబడలేదు. ఆయన కోరిక రైలు మార్గాలు ఇవి.

విశాఖపట్నం-భద్రాచలం-వరంగల్లు.
రాజమండ్రి-భద్రాచలం.
హైదరాబాద్-దేవరకొండ-మాచర్ల-దొనకొండ-పాదిలి-ఒంగోలు.
ఒంగోలు-అద్దంకి-నర్సరావుపేట- నందవల్లి-అచ్చంపేట
ఒంగోలు-పొదిలి- కనిగిరి- బద్వేలు-కడప-రాయచోటి-మదనపల్లి-బెంగుళూరు.
నెల్లూరు-బద్వేలు-ప్రొద్దుటూరు-అళ్లగడ్డ-నంద్యాల-ఆత్మకూరు
గూడూరు-రాపూరు-రాజంపేట- రాయచోటి-కదిరి.
రాయదుర్గ- కళ్యాణదుర్గ-అనంత పురతాడిపత్రి-కోయిలకుంట్ల-నంద్యాల.
బల్లారి- ఆదోని- కర్నూలు- ఆత్మకూరు-ఎర్రగొండపాలెం-మాచర్ల.
కదిరి- పులివెందుల-ఎర్రగుంట్ల- ప్రొద్దుటూరు.
ఖమ్మం-తిరువూరు-చింతలపూడి- జంగారెడ్డిగూడెం-నిడదవోలు.
వల్లపల్లి-పామర్రు- గుడివాడ-నూజివీడు-తిరువూరు.

ఆయన జీవిత కాలంలో ఈ రైలు మార్గాలను చూడలేకపోయారు. బొగ్గు, సిమెంటు, ఎరువులు, ముడి ఇనుము, ఆహారధాన్యాలు, పంచదార, చెక్కర, చేపలు, వండ్లు మొదలైన వస్తువులు మన రాష్ట్రం నుండి రవాణా అవుతాయి. ఈ రవాణాకోసంరైలు మార్గాలు ఎంతో అవసరం. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మన రాష్ట్ర ప్రభుత్వం 1960లో ఈ క్రింది కొత్తరైలు మార్గాలను ప్రతిపాదించారు.

కొవ్వూరు-భద్రాచలం-దంతెవాడ- (మధ్యప్రదేశ్).
గద్వాల-రాయ్‌చూర్.
రామగుండం-జగిత్యాల- నిజామాబాద్.
లింగంపల్లి-పట్నాచెర్వు-మెదక్-సిద్దిపేట-సిరిసిల్ల-కరీంనగర్- పెద్దపల్లి.
జగద్యుపేట-వాడపల్లి
నడికుడి-చినకొండ-దర్శి-పాదిలి- ఉయగిరి-ఆత్మకూరు-రాపూరు- గుడూరు.

ఈ మార్గాలన్నింటికీ ప్రాథమిక సర్వే పని పూర్తియింది. కాని కేంద్ర ప్రభుత్వ అమోదం లభించడంలేదు. ఇక ఆయాప్రాంతాల ప్రజలు క్రింది రైలు మార్గాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.

కొత్తగూడెం-ఖమ్మం-నూర్యాపేట-నల్గొండ-జడ్చర్ల.
కడప-రాయచోటి-మదనపల్లి.
కడప-అళ్లగడ్డ-నంద్యాల.
బాపట్ల-నిజాంపట్నం- రేపల్లె-అవనిగడ్డ-మచిలీపట్నం-
తెనాలి - ఉయ్యూరు - గుడివాడ - ఏలూరు.
నర్సాపురం-రాజోలు-అమలాపురం-కాకినాడ

ప్రజల ప్రయాణ అవసరాలను కేంద్రప్రభుత్వం శీఘ్రగా గమనిస్తే కనీసం మూడు లైనులు ఎంత ప్రాముఖ్యమైనవో తెలుస్తాయి.

మన రాష్ట్రంలో ప్రస్తుతం 4958 కి.మీ. ల రైలు మార్గాలున్నాయి. ఇందులో 1610 కి. మీ. మీటర్ గేజి, 37కి.మీ. నెరోగేజి మార్గాలు. మీటర్ గేజి మార్గాలను బ్రాడ్‌గేజిగా మార్చితే ఎన్నో కడుపాయాలు కలిసి వస్తాయి. 770 కి.మీ. దక్షిణ, ఆగ్నేయ రైల్వేల పరిధిలో ఉంది. దీన్ని కూడా దక్షిణ మధ్యరైల్వేల పరిధిలోకి తేవాలి. 1966లో సికిందరాబాద్ జోనల్ ఆఫీసు, 1974-90లో నడికుడి-పిడిసగర్ రైలు మార్గం మనం సాధించిన గొప్ప విషయాలు.

పార్టీలతో ప్రమేయం లేకుండా ప్రజాప్రతినిధులందరూ కలిసి పార్లమెంటులో కేంద్రంమీద ఈ రైలు మార్గాలకోసం వత్తిడి తేవాలి. 275 వేల చ.కి.మీ విస్తీర్ణం గల మన రాష్ట్రంలో ప్రతి స్క్వెయిలో మీటర్ల చొప్పున కేవలం 18 కి.మీ.రైలు మార్గం మాత్రమే ఉంది. సగటున ప్రతి ఆంధ్రుడు రైలు బండి ఎక్కాలంటే 45 కిలోమీటర్లు పోవలసి వస్తున్నది. కొన్నిచోట్ల అయితే దూరాన్ని 60 కి.మీ. వ్యాసార్థంలో రైలు సౌకర్యంలేదు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత బ్రిటిష్ వాడికంటే వేగంగా నిర్మాణం కావలసిన రైలు మార్గాలు నత్తనడక నడుస్తున్నాయంటే సిగ్గుచేటు. రైల్వే మంత్రి పదవి కూడా ఆంధ్రులకేతమరకు ఇవ్వలేదు. మన పార్లమెంటు సభ్యులు ఢిల్లీలో ఏం చేస్తున్నారో అర్థంకాదు. "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" అని ఉద్యమాలు చేసి ఉక్కు ఫ్యాక్టరీసాధించాం. మరి ఆ ఉక్కు ఇక్కడి రైలు మార్గాలకు, వంతెలకు ఉపయోగించాలని డిమాండ్ చేస్తే బాగుంటుంది. ఈ రైలు మార్గాల నిర్మాణం వల్ల మన రాష్ట్రంలోని పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి. నేలబారి పేద కార్మికులకు ఉపాధి అభిస్తుంది. రాష్ట్ర రవాణా సమస్యలు తీరుతాయి. రోడ్డు రవాణా గణనీయంగా తగ్గిరోడ్లు పటిష్ఠంగా ఉండి, ఎక్కువకాలం మన్నుతాయి. ఒక తాలూకా కేంద్రం కాస్మోపాలిటన్ కావటం (విజయవాడ) దేశ చరిత్రలో ప్రథమం. అది పెద్ద రైల్వే జంక్షన్ కావటం వల్లనే అంటే అతిశయోక్తి కాదు. కాబట్టి ఈ రైలు మార్గాల సాధన కోసం ఆంధ్రులంతా గట్టి కృషి సల్పాలి.

సూర్ బాషా రహంతుల్లా

నీటి అడుగు నేస్తాలు!

'ఫైటో ప్లాంక్టన్' అనేవి సముద్రాలలో పెరిగే అతి సూక్ష్మమైన వికసిత మొక్కలు. అవి అతి సూక్ష్మమైనవే అయినప్పటికీ.... వాతావరణంలోని కార్బన్ డయాక్సయిడ్ (బొగ్గుపులుసు వాయువు) స్థాయిని నిరంతరం ఒకేవిధంగా వుండేలా చూడడంతో లక్షలాది సంవత్సరాలుగా ఇవి ప్రధాన పాత్ర నిర్వహిస్తున్నాయట - అశ్చర్యకరమే! ఈ రహస్యం తెలుసుకున్న శాస్త్రజ్ఞులు ఇప్పుడివి పరిశ్రమలద్వారా జరిగే వాతావరణ కాలుష్యాన్ని అరికట్టడంలో కూడా ఎంతగానో ఉపయోగపడతాయని సంబరపడుతున్నారు. వాతావరణంలోని కార్బన్ డయాక్సయిడ్ స్థాయిలో సమతూకాన్ని నిర్వహించడంలో భూమిమీదవున్న మొక్కలు మాత్రమే తోడ్పడుతున్నాయని ఇన్నాళ్లూ అనుకునేవారు. ఈ విషయంలో 'ఫైటో ప్లాంక్టన్' కీలకపాత్ర ఈ శుద్ధనే పరిశోధనలలో వెల్లడైంది.

వృద్ధుల వృద్ధి!

మన దేశంలో ఇప్పుడు 4 కోట్ల 75 లక్షల మంది వృద్ధులువున్నారు. ఈ దశాబ్దాంతానికి (2001 సం.రం.) ఈ సంఖ్య ఇలాగే పెరుగుతూపోతే ఈ దేశంలోని వృద్ధుల సంఖ్య 7 కోట్ల 56 లక్షలకు మించుతుంది.

ఒక్క భారతదేశంలోనేకాదు, ఆసియా దేశాలన్నింటా వృద్ధుల సంఖ్య నిరంతరంగా పెరుగుతూనే వుంది. 2025 సంవత్సరానికి జపాన్ జనాభాలో 24 శాతం మంది 65 సం.లు దాటిన వృద్ధులే ఉంటారని అంచనా.

వృద్ధుల స్థితి ఇలావుంటే మన దేశంలో 14 ఏళ్ళలోపు బాలలు, శిశువుల సంఖ్య 1981 లెక్కల ననుసరించి జనాభాలో 38.8 శాతం మాత్రమే వుంది.

దూరదేశాల్లో తెలుగు సంస్కృతీ పతాక

(గత సంచిక తరువాయి)

మారిషస్ ఆంధ్రులకు మన సంస్కృతి సంప్రదాయాల పట్ల ఉన్న మక్కువను డిసెంబర్ 8వ తేదీన బియోవాలన్‌లో జరిగిన మహారామ భజనము నిరూపించింది. మహాసభలకు ప్రత్యేక ఆకర్షణగా, మన ఆచార వ్యవహారాలకు మహోన్నత దర్పణంగా ఈ మహారామభజనము జరిగింది. దాదాపు 10 వేల మంది తెలుగువారు ఆ రోజు సాయంత్రం 6 గంటల నుండి మరునటి రోజు ఉదయం 6 గంటల వరకు ఎంతో భక్తి ప్రపత్తులతో రామభజనము జరిపారు. మారిషస్ నలుమూలల నుంచి వచ్చిన 25 భక్త బృందాల వారు ఆకర్షణీయమైన 25 పెద్ద ఇత్తడి దీపపు సెమ్మెలు వెలిగించి రామభజనాన్ని నిర్వర్తించారు. తెలుగు మహాసభల ముద్రిక ముద్రించిన టీ షర్టులు ధరించి, మోకాలి వరకు పంచకట్టు కట్టి యువకులు ఉత్సాహంతో పాల్గొన్నారు. మారిషస్ ప్రభుత్వం వేలాది మంది కూర్చునే వీలుగా పెద్ద గుడారాన్ని వేసింది. రామభజనానికి వచ్చిన 10 వేల మందికి అరటి ఆకులు వేసి పంచభక్ష్య పరమాన్నాలతో కూడిన ఆంధ్ర భోజనం పెట్టడం విశేషం. మనదేశములో తిరునాళ్లవలే సాగిన మహారామ భజనము చూపరులకు కనువిందు చేయడమే కాకుండా తెలుగు వారి ఐక్యతకు, ఆచార వ్యవహారాలపట్ల వారికున్న ఆసక్తిని ప్రదర్శించింది. మన రాష్ట్రంలో మనం మరచిన ఆచార వ్యవహారాలను ఏనాడు తమ పూర్వీకులు తమకు చెప్పిన రీతిలో ఈనాటికి మరువక విడవక ఆచరిస్తున్న మారిషస్ తెలుగు వారిది నిజంగా ధన్యచరిత్రే.

ర్యాలీ, సాంస్కృతిక ప్రదర్శనలు

డిసెంబర్ 9వ తేదీన రోజ్ హిల్స్ నగరంలో ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా గొప్ప ర్యాలీ జరిగింది. దాదాపు 5 వేల మంది మారిషస్ తెలుగువారు ప్లాజా థియేటర్ నుంచి రోజ్ హిల్స్ స్టేడియం వరకు నిర్వహించిన ర్యాలీ నయనానందకరంగా ఆకర్షణీయంగా జరిగింది. తెలుగు సంస్కృతిని ప్రతిబింబించే విధంగా అలంకరించిన శకటాలు ర్యాలీలో పాల్గొన్నాయి. తెలుగు తల్లి బొమ్మ ముందు పెట్టుకుని ఆకర్షణీయమైన దుస్తులు ధరించి బాలికలు ఆడుతూ పాడుతూ కోలాటాలు వేస్తూ ముందు నడిచారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ ప్రారంభమైన కొద్ది నిముషాలకే వాన చినుకులు ప్రారంభమైనా ఆగకుండా తెలుగు తల్లికి జయజయ ధ్వానాలు చేస్తూ ముందుకు సాగారు. మారిషస్ ఆంధ్రుల భాషాభిమానానికి పులకించారు. గవర్నర్ జనరల్ శ్రీ వీరాస్వామి లింగడు ర్యాలీని తిలకించారు. మంత్రులు శ్రీయుతులు పరశురామన్, ఉచ్చన్న, రోజ్‌హిల్ మేయర్ శ్రీ భగవాన్ ర్యాలీకి నాయకత్వం వహించారు.

ర్యాలీ అనంతరం రోజ్‌హిల్ స్టేడియంలో సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. మారిషస్ లుగువడచు శ్రీమతి ప్రమీల రామన్న "కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు" కీర్తనతో సాంస్కృతిక ప్రదర్శనలు ప్రారంభమైనాయి. శ్రీమతి ప్రమీల రామన్నకు తెలుగు చదవడం రాకపోయినా ఇంగ్లీషులో కీర్తనను వ్రాసుకుని వీనులవిందుగా పాడింది. శ్రీ రాజన్ అప్పుడు "శంకరాభరణం" చిత్రంలోని పాటలను మధురంగా ఆలపించారు. మన ప్రసిద్ధ కళాకారులు శ్రీ ఆచంట వెంకట రత్నం నాయుడు "మయసభ" ఏకపాత్రాభినయం గోపాలరాజ్ భట్ బృందం వారి జానపద నృత్యాలు, సంపత్‌కుమార్ జాలరి నృత్యం, చుక్కా సత్తయ్య ఒగ్గుకథ శ్రోతలకు అలరింపజేశాయి.

ప్రపంచ తెలుగు మహాసభలలో మారిషస్ ప్రధానమంత్రి శ్రీ అనిరుద్ధ జగన్నాథ్, విద్యామంత్రి శ్రీ ఆర్ముగం పరశురామన్, ఇంధనశాఖామంత్రి శ్రీ మహేన్ ఉచ్చన్నలతో శ్రీ మండలి వెంకటకృష్ణారావు, శ్రీ బుద్ధప్రసాద్.

మహాసభల ప్రారంభ సభ

మోకాలోని మహాత్మాగాంధీ స్టేడియంలో డిసెంబర్ 10వతేదీ ఉదయం 9-30 గంటలకు ఆనందకర వాతావరణంలో వేద మంత్రోచ్చటనల మధ్య తృతీయ ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభమైనాయి.

గులాబీ, కాషాయ, ఆకుపచ్చ రంగుల చీరలు ధరించి బార్రులు తీరినిలబడి తెలుగు ఆడపడచులు ముకుళిత హస్తాలు జోడించి "నమస్కారం" అంటూ ఆదరంగా ఆహ్వానించారు. కుంకుమ, గంధం బొట్టులు అహ్వానితుల నుదుట పెట్టారు. మహాసభల ప్రాంగణంలో రంగు రంగుల రంగ వల్లులు తీర్చిదిద్దిన వాటి మధ్య "సుస్వాగతం" అని తెలుగులో చిన్నగా వ్రాశారు. బంతులూ దండలు, అరటి చెట్లతో ముఖ మండపాన్ని అలంకరించారు. పరాయి దేశమైనా పూర్తి తెలుగు వాతావరణం ప్రస్ఫుటమయ్యే విధంగా వేదికను తీర్చిదిద్దారు. "తెలుగు తల్లి" బొమ్మ పెట్టి ఇరువైపుల అరటి చెట్లతో అలంకరించారు. వేదిక ముందు భాగాన "దేశ భాషలందు తెలుగులెస్స", "సుస్వాగతం" అని వ్రాసిన బ్యానర్లను కట్టారు. నాదస్వరం వాయిస్తూ ముఖ్య అతిథులను వేదిక వద్దకు తీసుకువచ్చారు.

దక్షిణాఫ్రికా నుంచి 52 మంది భారత దేశం నుంచి 33 మంది, మలేసియా నుంచి 20 మంది, బట్స్‌వానా, బెల్జియం, రియూనియన్‌ల నుంచి ఒక్కరేసి ప్రతినిధులు పాల్గొన్నారు. మారిషస్ నుంచి 200 మంది ప్రతినిధులు, 100 మంది పరిశీలకులు సభలకు హాజరయ్యారు.

మారిషస్ ఆంధ్ర మహాసభ అధ్యక్షులు శ్రీ పూసరాజ్ నూరయ్య స్వాగత వచనాలతో మహాసభలు ప్రారంభమైనాయి.

మారిషస్ ప్రధాన మంత్రి మాన్యశ్రీ అనిరుద్ధ జగన్నాథ్ మహాసభలను ప్రారంభిస్తూ "మహాసభలలో పాల్గొనడానికి వివిధ దేశాల ప్రతినిధులు పచ్చినందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు. మారిషస్ చేసే అభివృద్ధికి తెలుగు వారు చేసిన సమసమాన సేవలను శ్రీ మన్నార్ ప్రస్తుతించారు. తెలుగు భాషా, సంస్కృతుల వికాసానికి తమ ప్రభుత్వం పూర్తి [illegible] నిస్తుందని చెప్పారు. మారిషస్‌లో వివిధ సంస్కృతులు, జాతులకు చెందిన ప్రజలు నివసిస్తున్నారని, వారి వారి భాషా సంస్కృతులను [illegible]డుకోవడానికి చేసే ప్రయత్నాలను తమ ప్రభుత్వం తప్పక ప్రోత్సాహాన్నిస్తుందని చెప్పారు. మారిషస్‌లో ఈ నేటి మహాసభలు జరిగాయని, కానీ ఈ తెలుగు మహాసభ మరువురాని మధురస్మృతిగా మిగిలిపోతుందని చెప్పారు."

గవర్నర్ జనరల్ శ్రీ వీరాస్వామి లింగడు శ్రీమతి ఎ. నృసింహులు అనంతన్ వ్రాసిన "The Primordial Link Telugu Ethinic Identity in Mauritius" అనే ఆంగ్ల గ్రంథాన్ని ఆవిష్కరించారు.

గవర్నర్ జనరల్ తమ ప్రసంగంలో ప్రపంచ తెలుగు మహాసభలలో తీసుకునే నిర్ణయాలు తెలుగు భాషా సంస్కృతుల వ్యాప్తికి ఉపకరిస్తాయనే ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. మారిషస్ తెలుగు వారు తమ సంస్కృతి వైభవాన్ని కాపాడుకొనడానికి, తెలుగు భాషా వ్యాప్తికి చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు.

నేషనల్ అర్గనైజింగ్ కమిటీ చైర్మన్, మారిషస్ విద్యా సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ ఆర్ముగం పరశురామన్ ప్రసంగిస్తూ మారిషస్‌లో నివసిస్తున్న వివిధ జాతుల జనులు తమ పూర్వీకుల భాషా సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలకు తమ ప్రభుత్వం పూర్తి తోడ్పాటునిస్తుందని, అందులో భాగంగానే ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణ జరిగిందని చెప్పారు.

(ఇంకా వుంది) -మండలి బుద్ధప్రసాద్

మాంసంతో కాన్సర్

గొర్రె, మేక వంటి జంతువుల మాంసాన్ని 'రెడ్‌మీట్' అంటారు. చేప, కోడి, గున్న వంటి వాటి మాంసాన్ని 'వైట్‌మీట్' అని అంటారు. జంతుసంబంధమయిన క్రొవ్వుమా - మాంసాన్నీ ఎక్కువగా తినేవారి పెద్దపేవు (కోలన్)కు కాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువట. వైట్‌మీట్‌లో ఆ ప్రమాదం వేదట.

అరేబ్భపాటు 88,751 మంది స్త్రీల ఆహార అలవాట్లను, వైద్య చికిత్సా వివరాలనూ నిరంతరంగా పరిశీలించి అమెరికన్ వైద్యబృందం ధృవపరచిన సమాచారం ఇది. (సర్వెస్ హెల్త్‌స్టడీ పథకంక్రింద జరిగిన ఈ పరిశీలనలో అందరూ పర్సులే పరీక్షించబడ్డారు.)

పరిశీలించబడ్డ ఈ 88,751 మందిలోనూ 150 మందికి 'కోలన్' కాన్సర్ వచ్చింది. జంతుమాంసాన్ని ప్రధాన ఆహారంగా తీసుకున్న స్త్రీలకూ వాటిని అసలు తీసుకోని (లేదా) కొద్దిగా తీసుకుంటూండిన స్త్రీలతో పోల్చితే కోలన్ కాన్సర్ అవకాశాలు రెండున్నర రెట్లు హెచ్చుగా కనిపించాయి. ఇదే సమయంలో కోడి, చేపవంటి వాటివల్ల కోలన్ కాన్సర్ వచ్చే అవకాశాలు ఏమాత్రం పెరగలేదు. కాగా వెజిటబుల్ ఫాట్ (కూరగాయలలోని క్రొవ్వు), సోయాబీన్ వంటి డెయిరీ ఉత్పత్తులలోని క్రొవ్వు పదార్థానికీ 'కోలన్ కాన్సర్'తో ఏలాంటి సంబంధంలేదని కూడా ధృవపడింది. స్త్రీలపైనే జరిగినా ఈ పరిశోధనా ఫలితాలు పురుషులకూ వర్తిస్తాయట.

కనుక మాంసాహారులు రెడ్‌మీట్‌ని అప్పుడప్పుడు మాత్రమే తీసుకోవాలని, దానికి బదులుగా వారు చర్మం తొలగించిన చేప, కోడి మాంసాన్ని తీసుకోవాలనీ వారన్నారు. రోజుకి కనీసం 5 సార్లయినా మనం పండ్లు, కూరగాయలు తినాలట!

-'జీ'

రెండ్డొచ్చె మొదలాడు...

"నా జిల్లాలో, నా నియోజకవర్గంలో, నా తాలూకాలో-చివ- నా మండలంలో, నా గ్రామంలో, నా వార్డులో, నా పార్టీలో, నా వర్గంలో నా కులంలో, నా మతంలో నా ప్రత్యర్థి పదవిలో వుండకూడదు! ది సేమ్ ఫిలాసఫీ!"

కాలక్షేపం

"అయితే నువు సహా!"
"అంటే...!"
"నీకు పదవి లేదు ఫో!"
"నువ్వెచడివి పొమ్మనడానికి-నేనే పోతా-సరాసరి అధిష్టానవర్గం దగ్గరికి, ఢిల్లీ నా అరచేతిలో వుంది. అధిష్టాన వర్గానికి స్వర్గం చూపిస్తా! సర్వం వివరిస్తా! నా అసమ్మతిని-చివ- మా అసమ్మతిని వ్యక్తం చేస్తా! అరవి గీపెట్టి..."
"ఏమని?"
"నాయకునిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి నీ కంటే నాకే ఎక్కువ అర్హతలు వున్నాయని! అసలు నీకు ఏ అర్హతా లేదని! అన్నదీయ..."
"ఏమిటా అర్హతలు?"
"నేనే నాయకుడిని అయితే..."
"గియతే!"
"ప్రతి ఒక్కడినీ ఏదో ఒక పదవిలోకి కాన్సేస్తా!"
"కాన్సేస్తావా?"
"అదే అదే చివరి క్షణంలో అయినా..."
"మరి నీ ప్రత్యర్థికి..."
"ఫస్తే పదవి దక్క నివ్వను. వాడు సంఘ ద్రోహి. నక్సలైట్. వెన్నుపోటు పొడిచేవాడు. గ్రూపులు కట్టేవాడు! తన్నదీయుడు. అనమ్మతివాది!"
"మరి నువ్వు?"
"త్యాగశీలిని! మా తాత దేశ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నాడు. నా బాబు అడుక్కుతిన్నాడు. నేను అలా దేహి అనను, దేశో బులావో అంటాను!"
"అంటే?"
"పదవి ఇస్తావా వస్తావా అని!"
"దచ్చినా ఇవ్వను!"
"ఇవ్వవా?"
"ఇవ్వను!"
"ఇంతకు ముందు ఇస్తానన్నావు?"
"ఇప్పుడివ్వనంటున్నానుగా..."
"ఎందుకని ఇవ్వవు? పదవి నా జన్మహక్కు... పదవి నా వంచప్రాణం... పదవి..."
"నీ ఊరికి ఉత్తరాన ఏముంది?"
"శ్మశానం!"
"దక్షిణాన?"
"నా బొంద! నా శ్రాద్ధం! నేనే మైనా కుర్రకారు ననుకున్నావా?"
"నీ వూరి చెల్లెలు తెలియని నీకు పదవి ఎందుకు? "
"ప్రపంచాన్ని ఏలతానికి! నా వాళ్ళ నాలుగు తరాల పాలు సుఖంగా బతకడానికి! నా విగ్రహం ప్రతిష్ఠించడానికి! నీ చరిత్ర..."
"మరి ప్రజలు, ప్రజాస్వామ్యం, ప్రజాభ్యున్నతి, ప్రజా..."
"నేనే ప్రజలు, ప్రజలే నేను. నేను అభివృద్ధి చెందానంటే దేశం..."
"అందుకనే నీకు పదవి ఇవ్వను!"
"పదవి లేకుంటే నేను బతకలేను. కనుక నిన్ను చంపి నేను వస్తా!"
"నాయుడు బావమరినన్నాడంటే..."

-అడ్డుమిల్లి పూర్ణచంద్రరావు

"చూశావా చూశావా, నాయుడు బావ ఎమన్నాడో..."
"మాడలేదు, రదివా ఒకటవ కృష్ణుడు..."
"రెండు, మూడు నాలుగవ... పావ్వ! అక్కడికి-నలుగురు ముఖ్యమంత్రులు మారిపోతారని, తన మామాశ్రీ, మళ్లా గద్దెనెక్కి...."
"నాయుడుగారు మన సంస్కృతిని మరవి, ఏమరచి..."
"మాట్లాడినా మనకు ఇబ్బంది లేదు-మన బలం మనకున్నది!"
"ఢిల్లీ అధిష్టానవర్గం సాక్షిగా!"
"నాకు పదవి కావాలి!"
"హచ్చా!"
"నాకులాంటికీ పదవి కావాలి!"
"ఇచ్చ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

జి.ఓ.ఆర్.టి.నెం.886,ఐ అండ్ సిఎడి(పి.డబ్ల్యు)శాఖ, తేదీ:25-10-1990

ఫైలు నెం./E/262/90

ప్రభుత్వమెమోరాండం నెం.32406/LAR1/90-1తేది:25-10-90

ఫారం నెం-2ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన వరంగల్ జిల్లా మండలం నల్లబెల్లి మరియు దుగ్గొండి గ్రామం లంకెలపల్లి, నల్లబెల్లి మరియు ముల్లంపెల్లిలో ఉన్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే 15 L of D.B.M.38 Km.0.000నుంచి కి.మీ. 3.000 వరకు నిమిత్తం అవసరమైనట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923, భూసేకరణ సవరణ చట్టం 1923 లో 38వ చట్టం ద్వారా సవరించిన విధంగా ఉండే 1984 భూసేకరణ చట్టంలోని 4వ విభాగపు(1)వ ఉపవిభాగంలోని నిబంధనల మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎరుకనిమిత్తం ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 4వ విభాగపు 2వ ఉపవిభాగం ద్వారా అభ్యమైన అధికారాలను వినియోగించేందుకు ప్రత్యేక ఉపకలెక్టరు, వరంగల్‌గా కి కి ఆయన సిబ్బందికి ఇందుమూలంగా అధికారమిస్తున్నారు.

(ఎ) ఆ చట్టంలోని 17వ విభాగపు (4)వ ఉపవిభాగం క్రింద ఈ విషయములో సత్వరమే చర్య తీసుకోవాల్సిన అవసరమున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 5ఎ విభాగపు నెరవేరనలు ఈ విషయానికి వర్తించవదని ఇందుమూలంగా ఆదేశించడమైనది.

భూసేకరణ చట్టం సెక్షన్ 6 ననుసరించి దిగువ నిర్దేశించిన వరంగల్ జిల్లా నల్లబెల్లి మరియు మండలం లంకెపల్లి, నల్లబెల్లి మరియు ముల్లంపెల్లి గ్రామాల లోగల భూమి సుమారు (3-15పావు) విస్తీర్ణం మేరకు కాకతీయ కాలువ కిలోమీటరు 0.000 నుండి 3.000 వరకు డిఎం 38 తవ్వకము నిమిత్తమై సదరు చట్టం సెక్షన్ 3 మరియు 7 విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు ప్రత్యేక కలెక్టరు భూసేకరణ వరంగల్ విభాగంగానిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వు జారీచేయవలసిందిగా ఆదేశించడమైందని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 17 విభాగం (1)(2)వ ఉపవిభాగంలో క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 4వ విభాగపు(1)వ ఉపవిభాగంలో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేదీ నుండి (15) రోజులు ముగిసినమీదటు తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందనికూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్రత్యేక ఉపకలెక్టరు భూసేకరణ వరంగల్ విభాగంగారి కార్యాలయంలో ఉండడమైంది. దీనిని కార్యాలయ పనివేళలో ఏ సమయంలో నైనను తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

జిల్లా:వరంగల్ మండలం:నల్లబెల్లి మరియు దుగ్గొండి గ్రామం: లంకెపల్లి,నల్లబెల్లి మరియు ముల్లంపెల్లి

సర్వే నెం.	మెట్ట తరి	పట్టా/ప్రభుత్వం	హక్కుదారు/కబ్జాదారు	కట్టడాలు	విస్తీర్ణంసాగు బంజరు
340	మెట్ట	పట్టా	నల్లబెల్లి: తనుగొండవెన్నపురెడ్డి (పట్టాదారు) నాగబోయినకొమరయ్య, ఓదేలు, కుమారస్వామి,మాలగాం, సదంకట్టయ్య కొమరయ్య, దూరబోయినసామయ్య, మాలకట్టయ్య, కుంటఅయిలయ్య, కొమరయ్య,నన్నెబోయిన నూల్లకొమరయ్య కన్నె పెదనమ్మయ్య, అయిలుకొమరయ్య కుంటపాపయ్య, దరోయినఎరకఓదేలు ..న్నెబోయినబుచ్చయ్య, రేగులపల్లిరాఘవులు, మనుపాటినర్సయ్య, నాగినబోయిన పెదకొమరయ్య చినకొమరయ్య (కబ్జాదారు)		0-13 సాగు
343	,,	,,	బత్తినిచంద్రయ్య, పెద్దబోయిన కొమరయ్య,ఓదెలు పిరికికొమరయ్య గుండ్లరాజలింగం, కొన్నెమల్లయ్య (పట్టాదారులు) కుంటఅయిలయ్య చినసాయిలు, బత్తినిసాయిలు గనిదాలనర్సయ్య, చంద్రమౌళి కనుకనమ్మయ్య, కన్నెబోయిన పెదనమ్మయ్య, కనుకమల్లయ్య చిన్నసాయిలు కన్నెబోయినఅయిలయ్య, గనిదాలరాజలింగం, సదంకొమరయ్య, పెదబోయినఎర్రఓదేలు, మేకలకట్టయ్య, ఓదేలు,రాజిరెడ్డి (కబ్జాదారులు)	-	0.22 ,,
355	మెట్ట	పట్టా	పి.విద్యాసాగర్‌రావు, వెంకటేశ్వరరావు, వేణుగోపాలరావు, రాంమోహన్‌రావు, (పట్టాదారులు) పెదబోయినకొమరయ్య, నాగబోయినరాజం, జి.స్వరాజ్యలక్ష్మి, నా.భిక్షపతి, గుండాలరాజలింగం, నా.పుల్లయ్య,కొమరయ్య, చినకొమరయ్య, పెదబోయిన ఎర్రఓదేలు,నా. పెద్దకొమరయ్య (కబ్జాదారులు)	-	0-05 సాగు 1/2
357	,,	,,	అల్లంరాయపురెడ్డి, శివారెడ్డి, పాండవులసాయిలు, (పట్టాదారులు) పా.సాయిలు,నా.ఓదేలు, పె.మాలగాం,ఓదేలు (కబ్జాదారులు)	-	0-03 ,,
356	,,	,,	పి.విద్యాసాగరరావు, వెంకటేశ్వరరావు వేణుగోపాలరావు, రాంమోహన్‌రావు, గణేసెట్టిమల్లయ్య, కన్నెబోయినకొమరయ్య కతుబండ్లవీరయ్య,(పట్టాదారులు) కొం.రాయమల్లు, ఈశ్వరయ్య, సర్వయ్య,స్వారాజ్యలక్ష్మి, ఉడ్తిరామనాథం,కన్నెబోయిన కొమరయ్య(కబ్జాదారులు)	-	0-30 ,,
361	,,	,,	పి.విద్యాసాగరరావు, కొం.రాములు కాయబండ్లవీరయ్య (పట్టాదారులు) కా.రాయమల్లు, ఈశ్వరయ్య, సర్వయ్య(కబ్జాదారులు)	-	0-08 ,,
363	,,	,,	గాదెరాయపురెడ్డి (పట్టాదారు) ముజికసారమ్మ,గండెరాంరావు, మునిక్రాములు(కబ్జాదారులు)	-	0-02 ,,
30	,,	,,	లంకెపల్లి నల్లచంద్రయ్య,కక్కర్లచంద్రయ్య సంగిరెడ్డి,కొమరయ్య, పప్పనర్సయ్య,(పట్టాదారులు) నల్లనర్సయ్య, మూడ్లలక్ష్మినర్సయ్య నల్లఅయిలయ్య,పున్నంనర్సయ్య, సి.రాజయ్య,కొమరయ్య, అయిలయ్య,పప్పరాజయ్య, సుధాకర్,సారయ్య, ఓదేలు,పండ్లరాజయ్య, చిల్లఓదేలు(కబ్జాదారులు)	-	0-06 ,,
31	,,	,,	సంగిరెడ్డిరాజయ్య,కొమరయ్య - కనకయ్య,పప్పనర్సయ్య, (పట్టాదారులు) సి.రాజయ్య,కొమరయ్య, కనకయ్య,అయిలయ్య, పప్పరాజయ్య, సారయ్య,ఓదెలు, (కబ్జాదారులు)	-	0-16 ,,
32	,,	,,	గాయంసంజీవరెడ్డి, సి.రాజయ్య(పట్టాదారులు) న.రాజయ్య,బండినమ్మయ్య, న.మల్లయ్య,నర్సయ్య, మా.అయిలయ్య,సి.రాజయ్య, నర్సయ్య,కొమరయ్య, (కబ్జాదారులు)	-	0-14 ,,
46	,,	,,	మల్లంపల్లి నంజరిభీంరావు, (పట్టెదారు) ఎండి.సర్దార్‌ఖియా,	-	0-03 ,,
			భాషబోయినఅయిలయ్య అయిలమల్లు,కొమరయ్య, కూనరాజయ్య (కబ్జాదారులు)	-	0-02 ,,
47.	,,	,,	న.భీంరావు(పట్టాదారులు) కూనచంద్రయ్య,పెదరాజం, కుడారిపెదరాజం, (కబ్జాదారులు)		
735	,,	,,	బోగిపెదవీరం,చినవీరం	-	0-07 ,, 3/4
			వీరస్వామి,భద్రయ్య, సా.పెదవీరయ్య,బాలవీరం కనకయ్య,బుచ్చయ్య, చినవీరయ్య,(పట్టాదారులు) బోడెవీరయ్య,వీరమల్లు, భద్రయ్య,కడారిరాజం, రాజమల్లు,లింగయ్య (కబ్జాదారులు)		
734	,,	,,	మామిడిరాజయ్య బాసబోయినసమ్మయ్య ఇన్‌గాంవెంకటరెడ్డి (పట్టాదారులు) ఎం.లింగయ్య,పి.సమ్మయ్య మల్లయ్య,గట్టుమల్లు,కేదారి రాజమ్మ,రాజయ్య,రాయమల్లు, వీరం,పెదరాజం (కబ్జాదారులు)	-	0-03 ,,
					మొత్తం:3-15పావు ఎకరాలు

(సం) ప్రత్యేకఉపకలెక్టరు, భూసేకరణవిభాగం, వరంగల్.

(సం) ప్రత్యేకకలెక్టరు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, మరియు శ్రీశైలంఎడమకాల్వ, హైదరాబాద్.

(సం) సెక్రటరీ, నీటిపారుదల(ప్రా.వి.)శాఖ, ఆం.ప్ర.ప్రభుత్వం, హైదరాబాద్.

DIPR RO.NO.15-343/WRG/ADI/C1/90.

దక్షిణమధ్యరైల్వే

టెండరునోటీసు నం.14/90 తేది:15-10-90 సవరణనం.3.

ఈ దిగువ పనికొరకు 20-12-90 నాడు తెలిసిన పై టెండరునోటీసులోని బహిరంగ టెండర్లు పిలుపులు వాయిదా వేయబడినది.

వ. నెం.	పనివివరణ	సుమారు అంచనా విలువ లక్షల. రూ.	డిపాజిట్టు చేయవలసిన ధరావత్తు సొమ్ము మొత్తం రూ.
1.	CONSTRUCTION OF NEW BG LINE BETWEEN ADILABAD AND PIMPALKHUTTI 1.Construction of Examination pit cum-washing line 230RM long with 50m leed drain and payment 2.0M wide on either side for washing place. 2.Construction of a Gantry 7.50 MT capacity at Adilabad for 7 lines. (Item Two only)	3.67 4.73	9175 10,000

కాబట్టి పైనతెలిపిన పనులు కొరకు టెండర్లు అందుకొను మరియు తెరుచు తేదీలు ఈ క్రింది విధముగా చదువుకొనవలెను.

1. టెండరుపారంలు జారీకై ఆఖరితేది: 16-1-1991
2. టెండరుపారంలు పొందువరము ఆఖరితేది:17-1-1991నాడు మ.3-00 గం.ల వరకు.
3. టెండర్లు తెరుచుతేది 17-1-1991నాడు మ.3-30 గం.లకు తేది 15-10-90నాటి టెండరు నోటీసులోనున్న ఇతర షరతులలో ఎటువంటి మార్పులేదు.

డివిజనల్ ఇంజనీర్/(కన్‌స్ట్రక్షన్),
ఆదిలాబాద్-పింపలకుట్టి,
సికింద్రాబాద్.

PUB 615/90-91.

పేదలనుమోసంచేసిన చంద్రారెడ్డిని అరెస్టు చేయాలి

హైదరాబాదు, డిసెంబరు 21: కూలీచేసుకు జీవించే మొగుళ్లచెరువు పేదలు ఒక బిజెపి నాయకుని మాటలకు మోసపోయిన వుదంతాన్ని జంటనగరాల రాడికల్ యువజన సంఘం ఒక ప్రకటనలో యిలా తెలిపింది. రంగారెడ్డి జిల్లా కుత్బుల్లాపూర్ మండలపరిధిలోని మొగుళ్ళచెరువులో ఈ సంత్సరం మొదట్లో సర్వేనం. 155లో బి.జె.పి. వారు 12000 గుడిసెలను వేయించి దానికి అద్వాసినగర్ అని పేరుపెట్టారు. చంద్రారెడ్డి నాయకత్వంలో ఒక్కొక్కగుడిసెకు 300 రూ.నుండి 1800రూ.ల వరకు వసూలుచేసి 8 లక్షల రూపాయలు స్వాహాచేశారు. వర్షాకాలం రావటంతో చెరువులో నీరు వచ్చి గుడిసెలు నీళ్ళలో మునిగిపోయాయి. గుడిసెలు వేసుకున్న కూలీవాలి పేదజనాలు చంద్రారెడ్డికి మొరపెట్టుకున్నారు. కేవలం డబ్బుకోసం పేదజనాన్ని గుడిసెలు వేయించి ఇప్పుడు ఏమీపట్టించుకోకుండా తన గూండాబలగాలతో తనను అడిగే పేదప్రజలను భయపెట్టి 8లక్షలు స్వాహాచేశారు.

ప్రజాసేకం స్థానికంగా భగత్‌సింగ్‌నగర్ గుడిసెవాసులు కమిటిని ఏర్పాటు చేసుకొని తమ సమస్యల పరిష్కారానికి పోరాటానికి నడుంబిగించి అధికారులకు వినతిపత్రాలు సమర్పించినా ఎవరూ పట్టించుకోకపోయేసరికి కలెక్టరేట్ ముందు ఒకరోజు ధర్నాచేసి కలెక్టరుకు వినతిపత్రం సమర్పించగా 15రోజులలో సమస్యను పరిష్కరిస్తామని చెప్పి 2 నెలలు కావస్తున్నా ఈ అభాగ్యగుడిసెవాసులను పట్టించుకొన్న పాపాన పోలేదు.

గ్రామాల్లో బ్రతలేక పట్నం వచ్చి అనేక సంవత్సరాలుగా కూలీవాలిచేసుకొని కూడబెట్టిన ఆకాస్తడబ్బు చంద్రారెడ్డికి ముట్టజెప్పి ఇప్పుడు రోడ్డుపాలై వీధుల్లో వేస్ మెంట్లపైన తమ బ్రతుకులను వెళ్ళదీస్తున్నారు.

ప్రజలనుండి అక్రమంగా గూండాయిజంతో 8 లక్షల రూపాయలు వసూలుచేసి జనాన్ని వీధులపాలుచేసిన గూండా చంద్రారెడ్డిని వెంటనే అరెస్టుచేసి సంబంధిత అధికారులు వెంటనే చెరువు తూమునుతీసి నీటిని బయటకు పంపి, గుడిసెవాసుల నివాసాలకు వెంటనే పట్టాలు ఇవ్వాలి. కూలీనాలి చేసుకోనేవారు పేద జనాల నుండి వసూలుచేసిన 8 లక్షల రూపాయలను తిరిగిఇచ్చి గూండాచర్యలకు స్వస్తి చెప్పకపోతే చంద్రారెడ్డి, సత్తయ్య, పుల్లేశ్ లకు ఇదివరలో "అలెగ్జాండర్‌కు పట్టిన గతే పడుతుందని హెచ్చరిస్తున్నాం" అని సంఘం వివరించింది.

మండల ముఖంచూడని ఎం.ఎల్.ఎ.: సర్పంచుల విమర్శ

ఆలేరు, డిసెంబరు 21: మండల వ్యవస్థ ఏర్పడ్డనాటినుండి నేటిదాకా ఆలేరు మండలంలో అడుగుపెట్టని ఎం.ఎల్.ఏ. శ్రీ మోత్కుపల్లి నర్సింహులు నైఋతిని ఈనెల 10న జరిగిన ఆలేరు మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచులు తీవ్రంగా విమర్శించారు. ప్రత్యేక మనిషిని పంపినా ఆయన రాలేదని, జి.ప. పరిషత్తు చైర్మెన్ శ్రీ బొందుగుల నరసింహారెడ్డికూడా ఆలేరు మండలాన్ని అలక్ష్యంచేస్తున్నారని వారు అన్నారు. అధికారులురాని సమావేశాలెందుకని కొలనుపాక సర్పంచు శ్రీ ధర్మవిఠల్‌రెడ్డి ప్రశ్నించారు. హైద్రాబాదు అల్లర్లలో మృతిచెందినవారి ఆత్మశాంతికి తొలుత సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించింది.

పటేల్ గూడెంలోని క్రాస్ సంస్థ భవనాన్ని ప్రభుత్వం ఆలేరు జూనియర్ కళాశాల కోసం తీసుకోవాలని సమావేశం తీర్మానించింది. సమావేశానికి ఆలేరు మండలాధ్యక్షులు శ్రీ ఎస్.ఎట్టయ్య అధ్యక్షత వహించారు. వరదల్లో నష్టపోయినరైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వకపోవడం అన్యాయమని కొల్లూరు సర్పంచు శ్రీ కె. జనార్దనరెడ్డి అన్నారు. గొలనుకొండ, షారాజీపేట, కొల్లూరు, వంగుటూరు, అమ్మనలోలు, మాటూరు, శర్భనావురం గ్రామ సర్పంచులు పశువుల ఆసుపత్రి డాక్టరును వెంటనే నియమించాలని కోరారు. ఆలేరు పశువుల ఆసుపత్రిలో మందులున్నా ఇవ్వడంలేదని కొనుక్కునే స్థితిలేని రైతుల పశువులు మరణించాయని డాక్టరు అలక్ష్యం చేస్తున్నారని మందులుండి కూడా ఇవ్వని డాక్టరుపై చర్యతీసుకోవాలన్నారు. ప్రభుత్వానుపత్రి ఉండికూడా ప్రైవేటుగా చూపించుకుంటున్నామని మంతవురిసర్పంచు శ్రీ ఎల్లయ్య అన్నారు.

రైతులకు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై ఇస్తున్నట్టు మండలంలోని గ్రామాలకు క్రిమినాశక మందులు సరఫరా చేస్తున్నట్టు వ్యవసాయాధికారి శ్రీ లక్ష్మీనారాయణ చెప్పారు. సమావేశంలో జవహర్ రోజ్‌గార్ యోజన పనులు, డి.ఆర్. డి.ఎ. ఎస్.సి. కార్పొరేషన్ నిధుల వినియోగంపై సమీక్ష జరిగింది. ఏప్రిల్ నెలనుండి అక్టోబరు వరకు 171 కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేసినట్టు నియంత్రణ పరికరాలను పంపిణీచేసినట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి చెప్పారు. మండల నివేదికను ఎం.డి.ఓ. శ్రీ లక్ష్మీనరాయణ సమర్పించారు. వీటి ప్రతులను విలేకరులకు అందజేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన భువనగిరి ఆంధ్రజ్యోతి విలేకరి శ్రీ సాయిలు కుటుంబానికి సహాయంగా సర్పంచులు మసిట్టింగ్ ఫీజును విరాళంగా సమర్పించారు. అనంతరం జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ తోట మల్లయ్య విరాళాలు ఇచ్చిన సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు.

గల్ఫ్ సంక్షోభంపై అరబ్ నేతల సమావేశం

దోహా(క్వెటార్), డిశంబరు 21: కువైట్ నుండి వైదొలగడానికి ఇరాక్‌కు ఐక్యరాజ్యసమితి ఇచ్చిన గడువు దగ్గర పడుతుండడంతో గల్ఫ్‌లో యుద్ధం జరగకుండా చూడాలన్న అరబ్ దేశాల యత్నాలు తీవ్రమవుతున్నాయి. శనివారంనుండి ఈ విషయం చర్చించడానికి అరు అరబ్ దేశాల అదినేతలు సమావేశమవుతున్నారు.

నాల్గు రోజులపాటు జరిగే ఈ సమావేశంలో సౌదీఅరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బహ్రాన్, కువైట్, ఒమన్, క్వెటార్ దేశాల నాయకులు పాల్గొంటున్నారు. యుద్ధం తప్పనిసరి అయితే అనుసరించవలసిన పద్ధతులను గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు. అయితే సద్దాం హుస్సేన్ చివరక్షణంలోనైనా తెలివిగా వ్యవహరించి కువైట్ నుండి తన దళాలను ఉపసంహరించుకోగలరని వీరు భావిస్తున్నారు. కువైట్‌లో ప్రస్తుతం నాల్గు లక్షల ఇరాకీ సైన్యం మోహరించి ఉంది.

కువైట్ నుండి ఇరాక్ దళాల ఉపసంహరణకు, అక్కడ ప్రజాప్రభుత్వ ఏర్పాటుకు ఈ సమావేశం అధిక ప్రాధాన్యతనిస్తుందని జి.సి.సి. ప్రతినిధి ఒకరు చెప్పారు. కువైట్‌పై ఇరాక్ ఆక్రమణ ఆ ప్రాంతం మొత్తంలో ఉద్రిక్తతలు రేకెత్తించినందున ఇరాకీ దళాల ఉపసంహరణే వారి చర్చల్లో ప్రధానాంశమైంది.

ఇరాక్‌తో జరిగిన 8 సంవత్సరాల యుద్ధంలో పొరుగుదేశాలన్నీ ఇరాక్‌కు మద్దతు నిచ్చినందున ఇరాక్ ఆదేశాల అభిప్రాయాలను గౌరవించవలసి ఉందని ఆ ప్రతినిధి వ్యాఖ్యానించారు. జి.సి.సి. నాయకుల పిలుపుకు ఇరాక్ అనుకూలంగా ప్రతిస్పందించగలదన్న ఆశాభావాన్ని ఆ ప్రతినిధి వ్యక్తం చేశారు. అలాకాని పక్షంలో ఇరాక్ సాకుగా అఖిలపక్ష దళాలు దాడికి సాల్పడతాయని ఆయన హెచ్చరించారు.

ప్రస్తుత సమస్య పరిష్కారం నిమిత్తం జరిగే యుద్ధం అరబ్ దేశ ప్రయోజనాల దృష్ట్యా కాని, సుస్థిరత్వం దృష్ట్యాకాని వాంఛనీయంకాదని క్వెటార్ అమీర్ షేక్ ఖలీఫా అన్నారు. ఐక్యరాజ్యసమితి తీర్మానాల పరిధిలోనే ఈ సమస్యకు పరిష్కారం కనుగొనాలన్నది జి.సి.సి. అభిప్రాయమని ఆయన వివరించారు.

'స్నేహ' ఏర్పాటు

కళాసాహిత్య, సాంస్కృతిక, సాంఘిక సేవారంగాలలో ఉత్సాహంగా పాల్గొనే ఆర్యాలతో "స్నేహ యూత్ క్లబ్" ఏర్పాటుచేశారు. అధ్యక్షులుగా శ్రీ యం.బ. నర్సింహులు. ఉపాధ్యక్షులుగా శ్రీ బొల్ల పరమేశ్వర్, ప్రధానకార్యదర్శిగా వై. పాండు, కోశాధికారిగా కె. సుభాస్ ఎన్నికయ్యారు. (కం)

కులమతాలకు అతీతంగా విద్యార్థులపోరాటం

మిర్యాలగూడ, డిసెంబరు 21: దేశంలో జరుగుతున్న కులాల, మతాల, జాతుల పోరాటాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని భారతీయ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ జి. వెంకట్ అన్నారు. మండల్ కమీషన్ నివేదికను అమలు పరచాలని, బి.సి.లకు కల్పించిన రిజర్వేషన్లను తమ సంఘం సమర్థిస్తుందని ఎస్.ఎఫ్. ఐ. జిల్లా 15 వ మహాసభల సందర్భంగా క్యాంపు గ్రౌండ్స్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ అన్నారు. నేడు విద్యావ్యవస్థ పూర్తిగా దిగజారిపోయిందని ఆయన ఆవేద వ్యక్తం చేసారు. నిరక్షరాస్యత రోజురోజుకు పెరిగిపోతుందని, అక్షరాస్యతను పెంచడానికి చిత్తశుద్ధితో ప్రభుత్వాలు కృషి చేయటంలేదని ఆయన విమర్శించారు. విద్యాలయాలు దేవాలయాలుగా ఉండాలని అయితే చాలా పాఠశాలలకు పైకప్పులు లేవనీ, చెట్ల క్రిందనే పాఠశాలలు నడిపిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. విద్యార్థులకు బోధించే పాఠ్యాంశాలుకూడా ఒక తరగతికి ఇంకోతరగతికి సంబంధం ఉండట[illegible] శన వ్యక్తం చేసారు. ఈ కా[illegible] మాజీ శాసనసభ్యులు, అరిబండ లక్ష్మీనారాయణ, నంద్యాల శ్రీనివాసరావ్, డి.వై.యఫ్..ఐ అధ్యక్షుడు శ్రీనివాస్ రావ్ ప్రసంగించారు.

మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం

మల్కాజిగిరి

నం.MKJ/E/90/30 తేది:19-12-90

చిట్ టెండరునోటీసు

1) ఈ క్రింది పనుల కొరకు ప్రతిపనికెదురుగా తెలుపబడిన విధంగా మున్సిపల్ కంట్రాక్టర్ల నుండి సీలుచేసిన టెండర్లు కమిషనర్, మున్సిపల్ కౌన్సిల్, మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లా, ఎ.పి. వారిచే 16-1-91నాడు మ.3.00 గంటల వరకు కోరబడి అదేరోజు హాజరు అయిన కంట్రాక్టరు సమక్షంలో తెరువబడును.
2) ఆసక్తిగలవారు పూర్తి వివరాలు కలిగిన టెండరునోటీసు షెడ్యూలు స్పెసిఫికేషన్లు మొదలగువాటిని కమిషనర్ వారికి అభ్యర్థన పంపి క్రింది విధంగా టెండరు షెడ్యూలు సెట్టు ఒక్కింటికి చెల్లించి పొందవచ్చును. ఈ సొమ్ము తిరిగి ఇవ్వబడదు. టెండరు డాక్యుమెంట్లు ఖరీదును మున్సిపల్ ట్రెజరీలోను లేదా బ్యాంకు ఆఫ్ ఇండియా, మల్కాజిగిరిలో చెల్లించబడులాగున కమిషనర్, మున్సిపల్ కౌన్సిల్, మల్కాజిగిరి వారి పేర్న డిమాండ్ డ్రాఫ్టు రూపంలో చెల్లించవలెను.
3) టెండరు డాక్యుమెంట్ సరఫరాకై దరఖాస్తు ఈ కార్యాలయంనకు 9-1-91నాడు లేదా అంతకుముందుగాని చేరునట్లు పంపవలెను. మరియు ఆ తేదీ తరువాత అందుకొన్నవి పరిశీలించబడవు.
4) టెండరు షెడ్యూళు మున్సిపల్ కార్యాలయంలో 14-1-91 మరియు 15-1-91 నాటి వరకు జారీ చేయబడును.
5) టెండరు మున్సిపల్ కార్యాలయం, మల్కాజిగిరి వారిచే సరఫరా చేయబడిన నిర్ణీత ఫారంలో దాఖలు పర్చవలసియుండును. మరియు దానిని సీలుచేసిన కవరులో కవరుపైన టెండరుపేరు, తెరుచుతేది ఇ.ఎం.డి. రిఫరెన్స్ వ్రాయవలసి యుండును.
6) ఆసక్తిగలవారు ధరావత్తుసొమ్మును ఏదైనా జాతీయ బ్యాంకులో డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో జమచేసి దానినిటెండర్లతో జతపర్చవలెను.
7) ధరావత్తుసొమ్ము జతపరచని టెండర్లు మరియు పైన తెలిపిన వాటిని జతపరచనివి పూర్తిగా తిరస్కరించబడును.
8) ఏ కారణములు తెలుపకుండా ఏదేని టెండర్లును పూర్తిగా లేదా పాక్షికంగా టెండరు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు అర్హత కలిగిన అధికారి హక్కు కలిగియున్నారు.
9) ఐటం నం.లు..... మరియు .....లకు టెండర్లు గుర్తించబడిన డీలరుద్వారా మాత్రమే కోరబడుచున్నవి.

వ. నం.	పని పేరు	అంచనా ఖరీదు రూ.	ధరావత్తు సొమ్ము $2\frac{1}{2}$శాతం చొప్పున రూ.	టెండరు షెడ్యూలు ఖరీదు రూ.	కంట్రాక్టు తరగతి	కంట్రాక్టు స్వభావం	పూర్తికి కాలం
1	2	3	4	5	6	7	8
1)	దాడి ఒల్డ్‌మల్కాజిగిరి నుండి సర్దార్‌పటేల్‌నగర్ వరకు ఓపెన్ డ్రయిన్, మల్కాజ్‌గిరి మునిసిపాలిటీలో కల్వర్ట్ నిర్మాణం.	1.20లక్షలు	3000/-	150/-	Iవ మరియు ఆపైన	ఎల్.ఎస్.	4నెలలు
2	సర్దార్‌పటేల్‌నగర్ నుండి మెయిన్‌రోడ్(పోలీసుస్టేషన్) వరకు బి.టి.రోడ్ చదునుచేయుట.	1.69	3,225	105	-డిటో-	-డిటో-	-డిటో-
3	మల్కాజ్‌గిరిలో అమ్ముగుడా రైల్వేస్టేషన్ నుండి (చర్చి నుండి రామకృష్ణాపురంటోల్‌గేట్) వరకు డబ్ల్యు బి.ఎమ్. రోడ్డు వేయుట.	2.55	6,325	-డిటో-	-డిటో-	-డిటో-	-డిటో-
4	మల్కాజ్‌గిరిలో రాధాకృష్ణనగర్‌నందు వర్షపునీటి డ్రయిన్ల నిర్మాణం.	2.72	6,800	-డిటో-	-డిటో-	-డిటో-	-డిటో-
5	మల్కాజ్‌గిరి మున్సిపాలిటీలో పి.ఎస్.పి.లను వేయుట మరియు కలుపుట.	43,000	1075	32-55	3 మరియు ఆపైన	-డిటో-	-డిటో-
6	ఐ.ఎస్.ఐ. స్పెసిఫికేషన్లతో మల్కాజ్‌గిరి మునిసిపాలిటీనందు పి.ఎస్.పి. మెటీరియల్స్‌ను కొనుగోలుచేయుట.	49,000	1225	-డిటో-	-డిటో-	-డిటో-	1నెల

(సం) కమీషనర్
మల్కాజిగిరి మున్సిపాలిటీ

పులిమడుగుఎన్‌కౌంటర్‌పై ఎ.పి.సి.ఎల్.సి.

చిత్రహింసలు పెట్టికాల్చేశారు!

హైదరాబాద్, డిసెంబర్ 21: ఆదిలాబాద్ జిల్లా పులిమడుగు గ్రామ శివారులో మహబూబ్‌నగర్ జిల్లా గౌరి దేవపల్లి గ్రామంలోను, జరిగిన 'ఎన్‌కౌంటర్ల'ను గురించి ఎపిసిఎల్‌సి వాస్తవాలను సేకరించింది. ఎపిసిఎల్‌సి ప్రతినిధులు రెండు గ్రామాలకూ వెళ్లి ప్రజలతోనూ, పోలీసు అధికార్లతోనూ సంబంధిత ప్రభుత్వ అధికార్లతోనూ మాట్లాడి వాస్తవాలను సేకరించారు. ఒక ప్రకటనలో వారు యిలా వివరించారు.

డిసెంబర్ 11 ఉదయం 6 గంటలప్పుడు పులిమడుగు గ్రామశివారులోని కందిచేనులో జరిగిన 'ఎన్‌కౌంటర్'లో చనిపోయినట్లు చెప్పబడిన జనరక్షణ సమితి కార్యకర్తలు పూరెల్లి తిరుపతి (ఉరఫ్ ఆనంద్), చాంద్‌పాషా (ఉరఫ్ డేవిడ్) నిజానికి 10వ తేది సాయంత్రమే అరెస్టయ్యారని నమ్మడానికి ఆధారాలున్నాయి. వాళ్లతోబాటు జనరక్షణ సమితి నాయకుడు బొగ్గులాములు మంచిర్యాలలో పోలీసుల చేతికి చిక్కినట్టే చిక్కి కొద్దిలో తప్పించుకున్నాడు. తిరుపతి, చాంద్‌పాషా మళ్లుకు అరెస్టయ్యారు. వాళ్లను పోలీసులు చిత్రహింసలకు గురిచేసి 11 ఉదయం మంచిర్యాలకూ మందమర్రికీ మధ్యనున్న పులిమడుగు గ్రామం శివారులో కాల్చేశారు. చిత్రహింసలకు సంబంధించిన సాక్ష్యాలు బయటపడతాన్న భయంతో పంచనామా అయిన రెండుగంటల వ్యవధిలో అక్కడే పోస్టుమార్టం జరిపించి ఒకేచితిమీద రెండు శవాలను తగలబెట్టారు. మరుసటిరోజు మృతుల బంధువులు వచ్చి చూసేసరికి బూడిద తప్ప వేరే ఏమీ మిగలలేదు. ప్రస్తుతం బెల్లంపల్లి అడిషినల్ ఎస్‌పిగా ఈ ప్రాంతంలో ప్రధాన పోలీసుఅధికారిగావున్న మహేందర్‌రెడ్డి గతంలో గోదావరిఖని డిఎస్‌పిగా ఉన్న రోజులలోనే జనరక్షణ సమితి కార్యకర్తలను ఎన్‌కౌంటర్ పేరిట హతమార్చడం ప్రారంభం అయింది.

డిసెంబర్ 13వ తేదిన మహబూబ్‌నగర్ జిల్లా గోపాల్‌పేట మండలంలోని గౌరిదేవిపల్లిలో జరిగిన 'ఎన్‌కౌంటర్' మరింత సిగ్గుమాలిన హత్య. కృష్ణారెడ్డి అనే యువకుడిని స్పెషల్ పోలీసులు గ్రామప్రజలంతా చూస్తుండగా గుడిగోడకు నిలబెట్టి కాల్చేశారు. కృష్ణారెడ్డి, గడ్డం బాజ్జన్న, గడ్డం నర్సింహులు, తమ స్వగ్రామమైన దేవునితిర్కులాపురం నుండి 12వ తేదిన బయలుదేరి, అచ్చంపేటలో (20వతేది) జరగనున్న రైతుకూలీ సంఘం సభకు సంబంధించిన కరపత్రాలు పంచుకుంటూ పోస్టర్లు అంటించుకుంటూ ఆ రాత్రి గౌరిదేవిపల్లి చేరుకొన్నారు. అక్కడ అంజనేయస్వామి గుడిలో పడుకున్నారు. వాళ్లు ముగ్గురూ రైతుకూలీ సంఘం సాధారణ సభ్యులు. గ్రామంలో సాధారణ జీవితం గడిపే రైతులు. వాళ్లదగ్గర ఏరకమైన ఆయుధాలు లేవు. 13వ తేదీ ఉదయం తెల్లవారుతుండగా పక్కగ్రామమైన నాగపూర్ నుండి సాయుధ స్పెషల్ పోలీసులు వచ్చి వాళ్లను పట్టుకున్నారు. ఊరి జనం వాలామంది అదిచూసి గుడి దగ్గర గుమిగూడారు. వాళ్లందరి సమక్షంలో పోలీసులు ముగ్గురినీ గోడకు అనుకుని నిలబడమని చెప్పి కృష్ణారెడ్డిని కాల్చేశారు. తక్కిన ఇద్దరినీ కూడా కాల్చేయబోగా జనం ప్రాధేయపడి వాళ్ల ప్రాణాలు కాపాడారు. ఇంత వగ్గమైన హత్యాకాండ గతంలో ఎన్నడూ 'ఎన్‌కౌంటర్' పేరిట జరగలేదు.

ముఖ్యమంత్రి ఎన్‌కౌంటర్లకు స్వస్తి చెప్పాలనీ, చెన్నారెడ్డి ప్రభుత్వంలో 20 ప్రాణాలను తీసిన 'ఎన్‌కౌంటర్ల' మీద న్యాయవిచారణ జరిపించాలని ఎ.పి.సి.ఎల్.సి. డిమాండ్ చేసింది.

క్రిస్‌మస్ నాడు బెథిలెహెమ్ బంద్

తెరుసలెమ్, డిసెంబర్ 21: క్రీస్తు జన్మస్థలం తెరుసలెమ్‌లో క్రిస్ట్‌మస్ రోజు సాధారణసమ్మె పాటిస్తూ దుకాణాలు, హోటళ్లు మూసివుంచాలని సమ్మెకు పిలుపునిచ్చిన వ్యాపారులను కోరారు. ఇస్రాయిల్ ఆక్రమణపర్వతికి మద్దతుగా ఈ సమ్మెకు పిలుపునిచ్చారు. క్రిస్‌మస్ రోజున బెథిలెహెమ్‌లో వున్న 40000 మంది ప్రజానీకం తమ గృహాలలో వుండి 'రిలీఫ్' పండుగను జరుపుకోవాలని కూడా వారు అడేశించారు. సమ్మెకు పిలుపునిచ్చిన నాయకులు తూర్పు తెరుసలెమ్‌లో యూదుల స్థావరాలకు మద్దతునిస్తున్నారు. గల్ఫ్‌సంక్షోభం తదితర కారణాలవల్ల బెథిలెహెమ్ క్రిస్టమస్ వేడుకలకు హాజరయ్యే సందర్శకులు తగ్గిపోయారు. కేవలం 7,000 మంది వరకూ ఇస్రాయిల్ ప్రజలు బెథిలెహెమ్‌ని సందర్శించవచ్చని ఇస్రాయిల్ పర్యాటకశాఖ అధికారులు భావిస్తున్నారు.గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం 30శాతం పర్యాటకులు తగ్గిపోయారు.

పాతబస్తీ హసన్‌నగర్ ప్రాంతంలోని బాధితులకు ఉచితంగా బియ్యం పంచిపెడుతున్న "ఫోరం ఫర్ వాలంటరీ యాక్షన్ అండ్ రిలీఫ్" సభ్యులు

హల్దియాకుసాయం

కలకత్తా, డిసెంబర్ 21: ప్రధాని శ్రీ చంద్రశేఖర్ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసుతో శుక్రవారం ఇక్కడి రాజ్‌భవన్‌లో ఒక గంటసేపు చర్చలు జరిపారు.

26 డిమాండ్లతో కూడిన ఒకపత్రాన్ని శ్రీ బసు ప్రధానికి సమర్పించారు. హల్దియా పెట్రో కెమికల్ ప్రాజెక్టులకవసరమైన సహాయాన్నందిస్తామని ప్రధాని హామీ ఇచ్చారు. టీస్టా మల్టిపర్పస్ బ్యారేజ్ ప్రాజెక్టుకు జాతీయ ప్రాముఖ్యత కల్పించాలని, ప్రాజెక్టుకయ్యే ఖర్చును కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సమానంగా భరించేలా చూడాలని శ్రీ బసు ప్రధానికి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టుకు రు. 695 కోట్లు ఖర్చవుతుందని, ఇందుకు కేంద్రం అదనపు సహాయం రు. 5 కోట్లేనని ఆయన చెప్పారు. ప్రణాళికా సంఘం వర్కింగ్ గ్రూప్ సూచించినట్లుగా రు. 10 కోట్ల అదనపు సహాయాన్ని వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రధానిని కోరారు.

ఢిల్లీలో వచ్చే నెలలో మరో విడత చర్చలు జరిపేందుకు వీలుగా ఆయా మంత్రివర్గశాఖలకు చెందిన పెండింగ్ ప్రాజెక్టుల వివరాలను తనకు అందజేయవలసిందిగా ప్రధాని శ్రీ బసును కోరినట్లు తెలుస్తోంది.

దేశంలో చెలరేగిన మతపరమైన అల్లర్ల దృష్ట్యా జాతీయ సమగ్రతా మండలి (ఎన్. ఐ.సి) సమావేశాన్ని జరుపవలసిందిగా ప్రధాని శ్రీ బసు ప్రధానిని కోరారు. అనంతరం డార్జిలింగ్‌కు బయలుదేరిన శ్రీ బసు విలేకరులతో మాట్లాడుతూ సమావేశం జరిపేందుకు ప్రధాని సమ్మతించినట్లు చెప్పారు.

ప్రస్తుత ఆర్థిక సంక్షోభం, ఇతర కారణాల దృష్ట్యా జాతీయ అభివృద్ధి మండలి సమావేశాన్నికూడా నిర్వహించేందుకు ప్రధాని అంగీకరించారని ఆయన చెప్పారు. జాతీయ టెక్స్‌టైల్ కార్పొరేషన్ మిల్లులను అభివృద్ధిపరిచవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. నగరంలో 18 గంటల పర్యటన నిమిత్తం గురువారం రాత్రి ఇక్కడకు చేరుకున్న శ్రీ చంద్రశేఖర్‌తో పాటు కేంద్ర ఉక్కు, గనులశాఖ మంత్రి శ్రీ అశోక్ సేన్, వాణిజ్యమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి, జనతాదళ్(ఎస్) ప్రధానకార్యదర్శి శ్రీ ఓంప్రకాశ్ చౌతాలా ఉన్నారు.

స్పీకర్ దిగ్భ్రాంతి

హైదరాబాద్, డిశంబరు 21: శ్రీ జైపాల్ కిడ్నాప్ విషయాన్ని తెలుసుకున్న స్పీకర్ శ్రీ పి. రామచంద్రారెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శ్రీ జైపాల్ యువకుడనీ, సహృదయుడనీ, సంక్షేమ కార్యక్రమాల అమలువల్ల అధికశ్రద్ధాసక్తులు కలిగిన వ్యక్తనీ స్పీకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అచ్చంపేటమృతులు15

(1వ పేజీ తరువాయి)

చిన తీవ్రవాదుల సానుభూతిపరులపై పోలీసులు కాల్పులు జరపగా ముగ్గురికి తీవ్రగాయాలు తగిలాయి. వీరిని చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా వైద్యశాలకు తరలించారు. తీవ్రంగా గాయాలు తగిలిన వీరి పరిస్థితి ఆందోళన కరంగా వున్నట్లు తెలుస్తోంది.

అచ్చంపేటలో రాడికల్స్ రాళ్లు విసిరిన సంఘటనలో ఒక ఎస్.ఐ., ఇద్దరు పోలీస్ కానిస్టేబుళ్లు, ఒకలారీ డ్రైవర్ గాయపడ్డారు. తీవ్రవాదులు ఒక ఆర్టీసీ బస్‌ను, ఒక పోలీసు జీపును ధ్వంసం చేశారు.

తీవ్రవాదులు కొల్లాపూర్‌కు చెందిన ఎం.పి. రమణయ్య, వెంకట్రావ్, సర్పంచ్ పెద్దరెడ్డిలను రాత్రి గం. 11.30 ని ప్రాంతంలో వదిలిపెట్టారు. వనపర్తి డిపో మేనేజర్, ప్రిన్సిపాల్, నాగవరం సర్పంచ్ శేఖరెడ్డిలను రాత్రి 12 గంటల ప్రాంతంలో వనపర్తికి సమీపంలోని రాజాపేటవద్ద విడిచిపెట్టారు.

పోలీసులు కాల్పులు జరిపి దాదాపు 15 మందిని చంపివేసినా, తీవ్రవాదులు కిడ్నాప్ చేసిన వారికి ఎలాంటి హాని తలపెట్టకుండా క్షేమంగా విడిచిపెట్టినందుకు సర్వత్రా ఆశ్చర్యానందాలు వ్యక్తమౌతున్నాయి. నక్సలైట్ల వైఖరిలో మార్పుచేసినట్లు భావిస్తున్నారు.

ఉన్నతాధికారులను కిడ్నాప్ చేసి, తమ సత్తా నిరూపించుకోవాలి కానీ, సామాన్య ఉద్యోగుల్ని కిడ్నాప్‌చేసి, వారికి హానితలపెట్టడం క్షేమంకాదని నక్సలైట్లు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

అయితే జిల్లా ఎస్పీడేమి సంఘటన జరుగుతుందో అని, ఎస్పీడేమి ఉపద్రవం ఏర్పడుతుందో అని ప్రజలలో ఆందోళన ఏర్పడింది. అచ్చంపేట, కొల్లాపూర్ పరిసర గ్రామాలలో ప్రజలు ఇళ్లలోనించి రావడానికే భయపడి పోతున్నారు. ఆగ్రామాలలో తుపానుకు ముందు ఏర్పడే ప్రశాంతత నెలకొన్నది.

అచ్చంపేటకాల్పులపై న్యాయవిచారణజరపాలి

హైదరాబాదు, డిసెంబర్ 21: రాడికల్ యువజన సంఘం, రైతుకూలీ సంఘాలు మహబూబ్‌నగర్ జిల్లాలోని అచ్చంపేటలో 20వ తేదిన నిర్వహించిన బహిరంగ సభకు హాజరయిన ప్రజానీకంపై పోలీసులు కాల్పులు జరిపి 7 గురిని హత్యగావించడాన్ని ఇంకా జిల్లాలో అనేక చోట్ల ప్రజలపై కాల్పులు జరపడాన్ని సి.పి.ఐ. (ఎం.ఎల్.) రాష్ట్ర కమిటీ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది. ఈ కాల్పులపై వెంటనే న్యాయవిచారణ జరపాలని ఇందుకు బాధ్యులైన పోలీసు అధికారులను తక్షణం సస్పెండ్ చేయాలని కమిటీ డిమాండ్ చేసింది.

పౌరహక్కులను అమలుపరుస్తామని, వాక్, సభా స్వాతంత్ర్యాలను కాపాడుతామని అంటూ అనేక వాగ్దానాలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం ప్రజలెదుర్కొంటున్న ఏ ఒక్క సమస్యను పరిష్కరించకపోగడమేగాక ప్రజలపైన, ప్రజా ఉద్యమాలపైన తీవ్రమైన నిర్బంధకాండను అమలు జరుపుతూ ఉన్నదని అధికారంలోకి వచ్చి సంవత్సరం తిరగకుండానే 20 మందికి పైగా ప్రజా కార్యకర్తలు బూటకపు ఎన్‌కౌంటర్లలో కాల్పులకు గురైయ్యారని తమ సమస్యల పరిష్కారానికై వీధుల్లోకొచ్చి ఉద్యమిస్తున్న రైతాంగంపైన, ప్రజానీకంపైన అనేకచోట్ల కాల్పులు జరిపారని లాకప్ హత్యలు, స్త్రీలపై అత్యాచారాలు నిత్యకృత్యమయ్యాయని కమిటీ ఆరోపించింది.

తమ స్వార్థ సంకుచిత రాజకీయ ప్రయోజనాలకోసం పాలకవర్గపార్టీల మతోన్మాదశక్తులు గత కొన్నిరోజులుగా జంటనగరాల్లో సాగించిన మారణహోమంలో పేదవర్గాలకు చెందిన ఇరువుతన్నుల దాదాపు 300 మంది ఊచకోతకు గురయ్యారని ప్రజా ఉద్యమాలను అణచివేసేందుకు, పక్కదార్లు పట్టించేందుకు నిర్బంధాన్ని, మతోన్మాదాన్ని తమ ఆయుధాలుగా దోపిడీవర్గాలు ఎంచుకుంటున్నాయని కమిటీ పేర్కొంది.

వరంగల్ జిల్లా నర్మెట్టలో శాంతి చేస్తున్న ప్రజలపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి దాదాపు 10 మందికి పైగా బలితీసుకొని 15 రోజులన్నాగడవకముందే, అనెత్తుటి తడి ఆరకముందే తిరిగి పోలిశెట్టిపల్లిలో పోలీసులు సాగించిన మారణకాండ తీవ్రరూపం దాల్చినదని రాష్ట్రంలో నానాటికీ పెచ్చుపెరుగుతున్న రాజ్యహింసను వ్యతిరేకించాలనీ, ప్రజాస్వామిక వాదులు, అన్ని విప్లవ పార్టీలు ఐక్యంగా నిర్బంధవ్యతిరేక ఉద్యమాన్ని నిర్మించేందుకు ముందుకు రావాల్సిందిగా సి.పి.ఐ. (ఎం. ఎల్.) కమిటీ కార్యదర్శి శ్రీ కె. రాజన్న ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఆపాపం మాదికాదు

(1వ పేజీ తరువాయి)

నక్సలైట్లకు స్వేచ్ఛ లభించడంవల్ల పౌరహక్కుల సంఘం నాయకులు ఆ విధంగా మాట్లాడుతున్నారనే అనుమానాలు కలుగుతున్నాయని వారు అన్నారు.

డాక్టర్ చెన్నారెడ్డి ముఖ్యమంత్రి పదవినుంచి వైదొలగిన అనంతరం నక్సలైట్ల చట్టవిరుద్ధమైన కార్యకలాపాల ఉధృతి తగ్గినదని, పాతనగరంలో హింసాకాండ కూడా తగ్గినదని వారు అన్నారు.

డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వహయాంలో శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా దిగజారిందని, ఈ విషయంలో ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించడంలేదని తాము శ్రీ రాజీవ్‌గాంధీకి పలుసార్లు ఫిర్యాదు చేశామని డాక్టర్ చెన్నారెడ్డి హయాంలో పోలీసువ్యవస్థలో నైరాశ్యం ఏర్పడిందని, పోలీసుయంత్రాంగంలో రాజకీయజోక్యం అదికమైందని, ఇప్పుడు రాజకీయజోక్యం ఏమీలేదని వారు అన్నారు.

పాతనగరంలో పోలీసుయంత్రాంగంలో తాము జోక్యం చేసుకుంటున్నామని టి.డి.పి. నాయకులు చేసిన ఆరోపణలను శ్రీ సుదీర్‌కుమార్ తీవ్రంగా ఖండించారు.

పోలీసువ్యవస్థలో తాము ఎప్పుడు జోక్యంచేసుకోలేదని, పార్లమెంట్‌సభ్యుడు శ్రీ ఎం.ఎం.పాషం తదితరుల జోక్యం వల్లనే శాంతిభద్రతల పరిస్థితి క్షీణించిందని వారు తెలిపారు.

రెండురూపాయల నాణెం త్వరలో విడుదల

న్యూఢిల్లీ, డిసెంబర్ 21: ప్రభుత్వం కొత్తగా రెండురూపాయల నాణాన్ని విడుదలచేస్తోంది. రిజర్వ్ బాంక్ ఆఫ్ ఇండియా,దీని అనుబంధశాఖల ద్వారా విడుదల కాబోయే ఈ నాణెం డిసెంబర్ 24నుంచి చెలామణిలోకి వస్తుంది.

ప్రవాసంలోఫరూక్

న్యూఢిల్లీ, డిసెంబర్ 21: సుమారు నాలుగు దశాబ్దాల నుండి నలుగుతున్న జమ్ము-కాశ్మీర్ సమస్య ఒక కొలిక్కివచ్చే అవకాశం ఏ మాత్రం కనబడడంలేదు. కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా ఈ దిశగా చేస్తున్న ప్రయత్నాలు ఏ మాత్రం సఫలం కాలేదు. దానితో విసుగెత్తిన ఆయన తిరిగి లండన్‌లో ప్రవాసజీవితం గడపడానికి వెళ్లిపోయినట్లు వార్తలు వెలువడుతున్నాయి.

ఆయన సన్నిహితులు, స్నేహితులు మాత్రం ఫరూక్ ఇంకా భారత్‌లోనే 'ఎక్కడో' ఉన్నారని అంటున్నారు. అయితే ఆయన ఎక్కడ ఉన్నారన్నదీ ఎవరూ చెప్పలేకపోతున్నారు. డాక్టర్ ఫరూక్ కుటుంబం ప్రస్తుతం లండన్‌లో వుంది. గతంలో కాశ్మీర్ గద్దెపై ఉన్నప్పుడు కూడా 'ఘారావ్' అరిచిన్నప్పుడు పేరుతో చాలాకాలం ఆయన విదేశాలలో గడిపిన విషయం పాఠకులకు గుర్తుండే వుంటుంది.

క్రిస్టమస్ ఉత్సవాలను లండన్‌లో జరుపుకొని ఆయన తిరిగి త్వరలో తిరిగి భారత్‌కు రావచ్చని డాక్టర్ ఫరూక్ సన్నిహితవర్గాలు చెబుతున్నాయి. కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి కేంద్రంలో లేదా కాశ్మీర్‌లో ఉన్నతపదవి కోసం అర్రులు చాస్తున్నట్లు తెలుస్తోంది. శ్రీ చంద్రశేఖర్ ప్రధానిగా పదవీస్వీకారం చేసిన సమయంలో ఆయన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీతో చాలా చనువుగా వ్యవహరించిన విషయం ఈ సందర్భంగా చెప్పకోదగింది.

ఒక స్థితిలో డాక్టర్ అబ్దుల్లా భారత హోంమంత్రి కాగలరన్న ఊహాగానాలు కూడా చెలరేగాయి. ఈ పదవికోసం ఆయన కాంగ్రెస్‌పై కూడా వత్తిడి తెచ్చినట్లు అప్పట్లో వెలువురు భావించారు. అయితే నేషనల్ కాన్ఫరెన్స్ నుండి ఒకరికి మంత్రిపదవినిచ్చిన ప్రధాని శ్రీ చంద్రశేఖర్ ఆ పక్షానికి చెందిన వేరెవరికీ కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకోవడానికి సుముఖత వ్యక్తం చేయలేదు.

కాశ్మీర్ సమస్యకు సంబంధించి ఢిల్లీలో డాక్టర్ ఫరూక్‌కు ఒక పదవినిచ్చే అలోచనలు జరిగినప్పటికీ ఏ కారణంవల్లో అవి అమలుకాలేదు. లండన్‌లో ప్రవాస జీవితం గడుపుతున్న ఫరూక్‌కి కాశ్మీర్‌సమస్య పరిష్కార నిమిత్తమంటూ అప్పటి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం భారత్‌కు రప్పించింది. అయితే పేర్పాటువాదం ప్రవహిస్తున్న జమ్ముకాశ్మీర్ ఉగ్రవాదులను చర్చలకు ఒప్పించడానికి సుముఖమవుతున్న సమయంలో ఆ ప్రయత్నాలకు గండిపడింది.

శ్రీనగర్‌లో మౌలానా షమాదీ హత్యతో ఈ ప్రయత్నాలు పూర్తిగా స్తంభించిపోయాయి. భారత ముస్లిం నాయకులపట్ల ఉదాసీనభావంతో వ్యవహరిస్తున్నందున షమాదీ హత్యకు గురయ్యారు.డిసెంబర్ 5న డాక్టర్ ఫరూక్ శ్రీనగర్ సందర్శించినప్పుడు ఆయన స్థానికులతో కలసి సమస్యల విషయమై చర్చిస్తారని పలువురు భావించారు. అయితే ఆయన కేవలం గవర్నర్‌తో కొంతసేపు 'టీ'లో పాల్గొని వెనుదిరిగారు.

త్వరలోనూతనపారిశ్రామికవిధానం

లఘుపరిశ్రమలకు పెద్దపీట

న్యూఢిల్లీ, డిసెంబర్ 21: ప్రభుత్వం త్వరలో పారిశ్రామిక విధానాన్ని ప్రకటించనున్నది. దారిద్ర్యనిర్మూలన, ఉపాధికల్పనా పథకాలకు ఈ విధానంలో ప్రాధాన్యత కల్పిస్తారు. అలాగే లఘుపరిశ్రమలకు ఈ విధానం ద్వారా కొత్త ప్రోత్సాహకాలు లభిస్తాయి. [illegible] శ్రీ కమల్ మొరార్కా ఈ విషయమై ప్రస్తావిస్తూ పారిశ్రామిక విధానం, 'పిడివాదం' ఆధారంగా గాక సత్ఫలితాలనిచ్చే యదార్థాలను ఆధారంగా తీసుకుని రూపొందించడం జరుగుతుందని చెప్పారు. వనరుల సమన్వయం అధికమించేందుకు ఇంటర్నేషనల్ కూనెటరీ ఫండ్ (ఐ.ఎం.ఎఫ్.) నుండి ఋణాలు కోరడాన్ని ఆయన సమర్థించారు. అయితే జాతీయసమగ్రత, సిద్ధాంతాలు రాజీపడబోవడమని ఆయన అన్నారు.

మాజీ ప్రధాని శ్రీ వి.పి.సింగ్ పారిశ్రామిక విధానంపై ప్రధాని శ్రీ చంద్రశేఖర్ చేసిన విమర్శలలో ఎలువంటి మార్పులేదని వాటి ఆధారంగానే నూతన పారిశ్రామిక విధానం రూపొందించడం జరుగుతుందని శ్రీ కమల్ మొరార్కా చెప్పారు. చిన్నతరహా పరిశ్రమల విభాగం నుంచి లఘుపరిశ్రమలను వేరుచేయటం అత్యవసరమని ఎత్తిచూపారు.16లక్షల చిన్నతరహా యూనిట్లలో 90శాతానికి పైగా యూనిట్లు అయిదులక్షలు, అంతకు తక్కువ పెట్టుబడిని కలిగివుంటున్నాయని ఆయన అన్నారు.

మోనోపోలీస్ అండ్ రిస్ట్రిక్టివ్ ట్రేడ్ ప్రాక్టీసెస్ (ఎం.ఆర్.టి.పి.) కంపెనీలను గురించి ప్రస్తావిస్తూ శ్రీ మొరార్కా ఈ కంపెనీలన్ని ఆరోగ్య పరిమితులను పెంచవలసిన అవసరం లేదని అన్నారు.అయితే కొన్ని కొన్ని సమయాలలో వ్యాపారస్థులు కోరినట్లయితే ఈ నిబంధనలను అవసరమైతే సడిలించవచ్చని ఆయన సూచించారు.

విదేశీ సహకారాలు, పెట్టుబడులు అవసరమేనని ఆయన పేర్కొన్నారు. ఉన్నత సాంకేతిక పరికరాలుగల ప్రాంతాలలో విదేశీపెట్టుబడులు అవసరమని అయితే చాక్‌లేట్లు, శీతల పానీయాలు,బొమ్మలు ఉత్పత్తిచేసే పరిశ్రమలకు విదేశీ పెట్టుబడులు అంత అవసరంకాదని ఆయన అభిప్రాయపడ్డారు.

చిన్నతరహా, లఘుపరిశ్రమలకు మార్కెటింగ్ పెద్దసమస్యగా తయారయిందని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగ నివారణకు అవసరమైన ప్రాతిపదిక సౌకర్యాలను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని ఆయనచెప్పారు. ఖాదీ, హ్యాండ్‌లూమ్ పరిశ్రమలకు అధికప్రాధాన్యం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.

ఐ.ఎం.ఎఫ్. ఋణాలను గురించి ప్రస్తావిస్తూ శ్రీ మొరార్కా అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఋణాలు కల్పించేందుకే ఆ నిధిని నెలకొల్పారని చెబుతూ "భారతదేశం ఎందుకు ఋణాలు కోరకూడదు?" అని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధికోసం చేసే ప్రయత్నాలలో వెనుకంజవేసే ప్రసక్తే లేదని శ్రీ మొరార్కా స్పష్టం చేశారు. దారిద్ర్య నిర్మూలనకు, ఉపాధికల్పనకు భవిష్యత్తులో మరింతప్రాధాన్యం కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు.

ఎలక్ట్రానిక్‌తో సవో అన్ని ఎగుమతులు కొనసాగుతాయని ఆయన ప్రకటించారు.

వెంకయ్యనాయుడుమాస్టర్ ప్లాన్

(1వ పేజీ తరువాయి)

గుదేశం ఉపసంహరించుకున్న షర్తులో మజ్లిస్‌కి కోరలు తీసినట్లవుతుందని శ్రీ వెంకయ్యనాయుడు అన్నారు. ఈ మేరకు ఆయన తెలుగుదేశం పార్టీకి విజ్ఞప్తి చేశారు. ఈ అల్లర్లకు టిడిపి కారణమని కొందరు ప్రచారం చేస్తున్నారని ఆయన అంటూ అల్లర్లు చేసేవారినీ, దాడులు ప్రతిఘటించేవారిని ఒక్కటిగా చూడరాదనీ ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సూడో సెక్యులరిజం అంటే ఏమిటి అన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ గత 40 ఏళ్ళుగా కాంగ్రెస్ పార్టీ, వామపక్షాలూ ఆచరించిందే కుటిల లౌకికవాదం (సూడో సెక్యులరిజం) అని శ్రీ వెంకయ్యనాయుడు వివరించారు.

పాతబస్తీలో సైన్యం, సిఆర్‌పి దళాలు ప్రజల్ని రక్షిస్తున్నా స్థానిక పోలీసులు మాత్రం మజ్లిస్ గూండాలనే రక్షిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ స్థానిక పోలీసులు ఇండ్లలో దొరుకుడి స్త్రీలను సైతం అమానవీయస్థితిలో, అమానుషంగా అరెస్టులకు గురిచేస్తున్నారనీ ఆయన తెలిపారు.

సాంస్కృతిక వేదిక

మతతత్వ వ్యతిరేక సాంస్కృతికవేదిక పేరుతో కొందరు "మేధావులు" ఇటీవల ఒక కరపత్రాన్ని విడుదల చేశారనీ, అందులో బి.జె.పి, ఆర్.ఎస్.ఎస్, విశ్వహిందూపరిషత్‌లు ఈ అల్లర్లకు కారణం అని దుమ్మెత్తి పోశారనీ, అయితే వారు తమ కరపత్రంలో "మజ్లిస్" ఊసెత్తలేదనీ శ్రీ వెంకయ్యనాయుడు అన్నారు. కమ్యూనిస్టుల లౌకికవాదం ఏపాటిదో ఈ 40 ఏళ్ళ చరిత్రలో తెలిసిపోయిందని ఆయన అన్నారు.

సామాన్యునికి రానున్నది గడ్డుకాలం

న్యూఢిల్లీ, డిసెంబర్ 21: ధరలు బాగా పెరిగిపోతున్నాయి. పేదే శిరుణాల చెల్లింపు పరిస్థితి తీవ్రమవుతున్నది. సామాన్యులకు రానున్నది గడ్డు కాలం.

1990 ముగింపుకొస్తున్న యీ తరుణంలో ఆర్థిక వ్యవస్థ పరిస్థితి నిరుత్సాహకరంగా వున్నదని నిశదమవుతున్నది. అసలు యీ ఏడాది పొడవునా రాజకీయ అనిశ్చిత పరిస్థితి ఏర్పడివుండడం కూడా ఒక కారణం. అందువలననే ప్రభుత్వం ఆర్థికవ్యవస్థలో దోలుచేసుకున్న ఎగుడు దిగుడులను తొలగించడానికి కఠిన నిర్ణయాలు చేయవలసివచ్చింది.

కువైట్‌పై ఇరాక్‌దాడి మూలంగా చమురు సంక్షోభం ఏర్పడి సమస్యలు మరింత జటిలమయ్యాయి. ఫలితంగా క్రొత్త ప్రభుత్వం యీ దోరణినరికట్టడానికి కఠిన చర్యలు తీసుకోవలసివస్తున్నది.

పరిస్థితి ఇలా వున్నప్పటికి 1990లో ఆర్థికవ్యవస్థ కొన్ని విధాల మేలే. ఈ ఏడాదిలో కూడా పంటలుబాగా పండాయి. పారిశ్రామిక రంగంలోను, వనతులకల్పన రంగంలోను ప్రోత్సాహకరమయిన ధోరణులు వ్యక్తమయ్యాయి.

ఆర్థిక వ్యవస్థ 4.5 శాతం పెరుగుదలరేటు సాధిస్తుంది. 8వ ప్రణాళిక ప్రారంభం ఆశాజనకంగా కనుపిస్తున్నది. సింగ్ ప్రభుత్వం పడిపోయినా ఆయన హయాంలో కానవచ్చిన లోపాలు గల్ఫ్ సంక్షోభం, మండల్‌సిఫారస్సులతో రేగిన ఉద్రిక్తతలు, అయోధ్య వ్యవహారం గొడవలు మూలంగా ఇంకా తీవ్రమయ్యాయి.

ఈనాడు ద్రవ్యరంగంలో బాధాకరమైన పరిణామం పెరిగిపోతున్న బడ్జెట్ లోటు. ఇది 1990-91 సంవత్సరం ముగింపుకు 14 వేల కోట్లు వుండగలదని అంచనా. నూతన ఆర్థిక మంత్రి శ్రీ సీన్హా సహాయక్షన్ట్స్ నుంకం, బేసిక్ ఎక్సైజ్ సుంకం విధించారు. తద్వారా రు.1340 కోట్లు ఒక్క ఏడాదిలో లభిస్తుంది. రెవెన్యూ వసూళ్లు తగ్గిపోయి, ప్రభుత్వఖర్చు పెరిగిపోయిన కారణంగా యీ విధింపు అవసరమయింది. ఇంకా ధనికవర్గాలపై పన్నులు విధించాలని మంత్రి నిశ్చయించారు. పొదుపు చర్యలుకూడా ప్రకటించారు. ధరలు పెరిగిపోయి ద్రవ్యోల్బణంరేటు రెండంకెలస్థాయికి చేరుకోవడం ఆందోళనకు కారణమయింది. ఈరేటు 10.2 శాతం వున్నది. నిరుడు ఇదే కాలానికి 7.5 శాతం వుండేది. పారిశ్రామిక కార్మికులకు సంబంధించి అఖిల భారత వినిమయదారుల ధరల సూచిక 191 వరకు అందుకున్నది. ఇది గతనెలపై 0.5 శాతం పెరుగుదల.

దిగుమతులు పెరిగిపోతున్నాయి. గల్ఫ్ సంక్షోభం తీవ్రమయింది. చమురు ధరలు పెరిగాయి. మరోవైపు ఎగుమతి మార్కెట్లు చేయిజారిపోయాయి. విదేశాలనుంచి భారతీయులు డబ్బు పంపడం బాగా తగ్గిపోయింది. ఇవన్నీ లెక్కా చూస్తే నికరంగా మనలోటు రు.12 వేల కోట్లకు అందుకుంటుంది. ఇదే 88-89లో రు.10429 కోట్లు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మొదటి ఏడు నెలల్లో భారత్ వాణిజ్యం లోటు రు.5334 కోట్లకు పెరిగింది. దిగుమతులు 25 శాతం పెరిగాయి. వాటి విలువ రు.23060 కోట్లు. విదేశీ ద్రవ్యం నిల్వలు హ

సినిమా ముచ్చట్లు

లేడీస్ స్పెషల్

సురేష్ హీరోగా నటనాలయ మూవీస్ నిర్మించిన 'లేడీస్ స్పెషల్' త్వరలో విడుదల కానున్నది. నిర్మాణం పూర్తయింది. ఇందులో దాసరి ఒక ప్రత్యేక పాత్రలో కనుపిస్తారు.

ఇతర నటవర్గం: వాణీవిశ్వనాథ్, దివ్యవాణి, సంధ్యారష్మి, శ్రీలక్ష్మి, ఝాన్సి, షబ్నం, నీలిమ, పద్మలత తదితరులు.

దర్శకుడు జంధ్యాల, సమర్పణ కోనేరు రాధాకుమారి, నిర్మాత కోనేరు రవీంద్రనాథ్.

మిథున్ చక్రవర్తిని ప్రేమిస్తున్నరష్యన్ యువతి

అమెరికా జనబాహుళ్య సంస్కృతి ప్రభావం సోవియట్ యూనియన్‌పై నానాటి అధికాధికంగా ప్రసరిస్తున్నప్పటికీ భారతీయ సినిమాల ద్వారా భారతీయ సంస్కృతి ప్రభావంకూడా సోవియట్ దేశంపై ప్రసరిస్తున్నది. భారతీయ చిత్రాలు వాస్తవికతారహితంగా, పెడతంకుగాక పిల్లకుద్దేశించిన కట్టుకథల్లాగా ఉంటాయన్నది సాధారణంగా విన్పించే విమర్శ. అయితే భారతీయ చిత్రాలను ప్రదర్శించే సినిమాహాళ్లు ఎల్లప్పుడూ నిండుగా ఉంటాయి. భారతీయ చిత్రాలను విమర్శించే పత్రికలకు డజన్లాది కోపపూరిత లేఖలు అందుతుంటాయి.

సోవియట్ భారత మహిళా పత్రికకు వచ్చే జాబులు మరోరకంగా ఉంటాయి. ఇట్టి జాబులు ప్రతి మూడింటి ఒకదాని రచయిత్రి భారతీయ నటుడు మిథున్ చక్రవర్తిని తాను గాఢంగా ప్రేమిస్తున్నానని పేర్కొంటుంది. ప్రతి ఐదు జాబుల్లోను ఒకదాని రచయిత్రి, 'భారతీయ సినిమా నటిన య్యేందుకు నేనేం చెయ్యాలి' అని అడుగుతుంది. కొన్నిసార్లు ఉత్రేకాలు పొడుపులు దాలుతాయి. 'భారతీయ ఫిలింనొకదానిని మా నగరానికి పంపకపోయినా, భారతీయ నటీనటుల ఫోటోలను వెంటనే పంపకపోయినా ఆత్మహత్య చేసుకుంటామ'ని బెదిరించే జాబులు ప్రతి వారం అందుతూనే ఉంటాయి. 'ఆత్మహత్యల ఘటనలు, వాటి కారణాల సమాచారం మాకు అందకపోయినా యిటువంటి జాబులవల్ల ఒకమేరకు అందోళన కలుగుతూనే ఉంటుంది. భారతీయ చిత్రాలకు వీడియో కాపీలు తీసి భారతీయ మిత్రుల క్లబ్బులకు పంపుతుంటాం. రష్యాలోని చలకవా పట్టణ మందలి 'వమస్తే బృందా' నికి చెందిన అమ్మాయిలు తమ చీరెలను అన్నిటి అలంకరణలు సమకూర్చుకుందులై ఒకే చిత్రాన్ని పదేపదే చూస్తున్నారు. భారతీయ నటీమణుల దుస్తుల తీరును పరిపూర్ణంగా అనుకరించగలిగే వరకూ ఆ చిత్రాలను వారు చూస్తున్నార'ని విదేశాలతో సోవియట్ మైత్రి సంఘాల సమాఖ్యకు చెందిన వ్లదిమీర్ కుద్ర్యషోవ్ చెప్పారు.

కఠినమైన జీవిత వాస్తవాలనుండి దృష్టి మళ్లించి ప్రేక్షకులు కొంతసేపయినా ఆనందంగా గడిపేందుకు యిటువంటి చిత్రాలు అవకాశం కల్పిస్తుండడమే సోవియట్ ప్రేక్షకుల్లోని ఒక వర్గంపై భారతీయ చిత్రాల ప్రగాఢ ప్రభావానికి కారణం కావచ్చునని మాస్కో విశ్వవిద్యాలయానికి చెందిన ఇండాలజిస్ట్ బరిస్ వల్కొవ్‌స్కీ అన్నారు. ఈ ప్రక్రియ రష్యన్ జానపద గాథా సాంప్రదాయానికి పూర్తిగా సరిపోలుతుందనికూడా ఆయన చెప్పారు. ఇట్టి చిత్రాలలో ప్రేక్షకులు, వారి సోవియట్ పొరుగైనా, భారతీయపొరుగైనా వాస్తవాలకు పూర్తిగా భిన్నమైన ప్రపంచాన్ని సందర్శిస్తారు. రష్యన్ ప్రజలు మరీ భావుకులు. వగటి కలలు కనడం వారికి పరిపాటి. దానికితోడు యీనాడు తమ దేశంలో ఘటిల్లుతున్న పరిణామాలు వారిని ఒక రకంగా కుదిపి వేస్తున్నాయి. అమెరికన్ ఆచరణాత్మకతావాదం వారిలో చాలా మందికి నచ్చదు. భారతీయ స్వాప్నికతయెడ వారు ఎక్కువగా ఆకర్షితులవుతారని ఆయన అన్నారు.

అశ్లీలప్రచురణల, వీడియోఫిలింలనిషేధం

అశ్లీలతా వ్యతిరేక తీర్మానం ముసాయిదానొకదానిని రష్యా ప్రజా ప్రతినిధుల సభకు కొందరు సభ్యులు సమర్పించారు. అశ్లీల ప్రచురణల, వీడియో ఫిలింల ఎంపిణీ ప్రజల ముఖ్యంగా యువజనుల నైతిక, శీల ప్రమాణాలను ప్రభావితమొనరుస్తున్నదని, అంతేగాక సోవియట్ యూనియన్ యిటీవలే సంతకాలు చేసిన పలు అంతర్జాతీయ ఒప్పందాలకు ఈ ప్రచురణలు విరుద్ధంగా ఉన్నాయని యీ ముసాయిదా తీర్మానం పేర్కొంటున్నది. ఇట్టి ప్రచురణలు, వీడియో ఫిలింలు చాటుమాటు వ్యాపారస్థులకు లాభసాటి బేరంగా పరిణమింపాయని కూడా ఈ తీర్మానం పేర్కొన్నది. ఇట్టి ప్రచురణల ఫిలింల ఉత్పత్తి, ఎంపిణీలను నిషేధిస్తూ రష్యన్ పార్లమెంట్ సత్వరమే చట్టం ఆమోదించాలని ఈ తీర్మానం విజ్ఞప్తి చేసింది.

ప్రేమపావురాలు 25వ వారం

రాజశ్రీ ప్రొడక్షన్సు వారి హిందీ చిత్రం 'మైనే ప్యార్‌కియా' యీనెల 7 నుంచి 50వ వారం నడుస్తున్నది. తెలుగు డబ్బింగు 'ప్రేమపావురాలు' యీనెల 21 నుంచి 25వ వారం నడుస్తుంది. తమిళం డబ్బింగు 'కాదల్ ఒరు కవితై' 14వ 100వ రోజు పండుగ ఇరువుకున్నది.

మండేసూర్యుడు రికార్డింగ్ ప్రారంభోత్సవ సందర్భంలో రాజ్-కోటి, రామకృష్ణ, నాగేంద్రబాబు, అరవింద్, వి.యస్.ఆర్. స్వామి.

"మండే సూర్యుడు" రికార్డింగ్

నాగేంద్రబాబు హీరోగా అరవింద్ సినీ క్రియేషన్స్ అందిస్తున్న పవర్‌ఫుల్ చిత్రం "మండే సూర్యుడు". వి.ఎస్.ఆర్.స్వామి దర్శకత్వంలో తయారవుతున్న ఈ చిత్రం తాలూకు రికార్డింగ్ కార్యక్రమాలు ఈ మధ్య విజయాగార్డెన్స్ థియేటర్‌లో ప్రారంభం అయింది.

వాణీవిశ్వనాథ్ నాయికగా నటించే ఈ చిత్రం షూటింగ్ డిసెంబరు 20 నుండి జనవరి 20 వరకు జరుగుతుంది.

సత్యమూర్తి, రాజ్‌కోటి, వెంకటరత్నం, వి.ఎ. రాజు ఈ చిత్ర సాంకేతికవర్గం.

నిర్మాత: వి. అరవింద్, కెమెరా: దర్శకత్వం: వి.ఎస్.ఆర్. స్వామి.

-కె. ఉమామహేశ్వరరావు



ప్రమాణస్వీకారోత్సవానికి కావలసిన మైకులు, కుర్చీలు మోస్తున్న కూలీలు.

కృష్ణాలో ఎందరికిదక్కేను!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, డిశంబరు 21: నేడో రేపో రాష్ట్రంలో కొత్త మంత్రివర్గం ఏర్పడనున్న స్థితిలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన కృష్ణాజిల్లాలో మంత్రి పదవులు ఎందరిని వరిస్తాయి అన్న ఆసక్తి ప్రతివారిలో అధికమవుతూ వుంది.

ఎన్నికలయి ఏడాది తిరగకముందే మూడవ మంత్రివర్గం నిర్మాణం కావలసిన స్థితి ఈ రాష్ట్రంలో ఏర్పడింది.

డా. చెన్నారెడ్డి నాయకత్వాన మంత్రివర్గం ఏర్పడిన మూడవ నెలలోనే క్యాబినెట్ మంత్రి శ్రీ కోనేరు రంగారావు రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆయన కృష్ణాజిల్లా తిరువూరు నియోజకవర్గం నుంచి శాసన సభలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

వాస్తవానికి ఆయన తూర్పు కృష్ణా ప్రాంతానికి చెందిన వారయినప్పటికీ ఈ తడవ తొలినారిగా పశ్చిమ కృష్ణా నుంచి అవ్వట్లో పోటీ చేయాల్సివచ్చింది.

డా. చెన్నారెడ్డి పునర్నిర్మాణం చేసిన మంత్రివర్గం రెండు మాసాల వ్యవధిలోనే తప్పకోవలిసి వచ్చింది.

ఏడాదిగా ఖాళీగావున్న కార్పొరేషన్లు, బోర్డుల చైర్మన్ పదవులకు ఒక నెల రోజులుగా డా. చెన్నారెడ్డి భర్తీ చేసుకొంటూ వస్తున్నారు.

ఒకటి రెండు రోజుల్లో మంత్రివర్గం రాజీనామా చేయనున్నదన్న వార్తలు వస్తున్న తరుణంలో కూడా కొన్ని నియామకపు ఉత్తర్వులు వెలువడ్డాయి. వాటిని కొందరు సవాలు చేశారు.

న్యాయస్థానం ఏ తీర్పు ఇస్తుందన్నది వేరే విషయం.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి, ఇక మంత్రివర్గ సభ్యులను ఖరారు చేసుకొనేడంలో తలమునకలై వున్నారు. కృష్ణాజిల్లాకు సంబంధించినంతవరకు తొలిమంత్రివర్గంలో నియమించబడిన వారిలో శ్రీ కోనేరు తప్పకొన్నా, శ్రీ మొక్కపాటి వెంకటేశ్వరరావు (నందిగామ), శ్రీ కరారి ఈశ్వరకుమార్ (గుడివాడ) చివరి కంటా వుండగా, శ్రీ కనుమూరి భాపిరాజు (కైకలూరు) తాజాగా మంత్రివర్గంలో చేరినవారిలో వున్నారు.

ఆ విధంగా నలుగురు మంత్రులు ప్రాతినిధ్యం వహించిన కృష్ణాజిల్లాకు ఈసారి ఎన్ని లభించనున్నాయన్నది ప్రతివారిలో చర్చనీయాంశంగా వుంది.

గత ఏడాది ప్రాతినిధ్యం వహించి వున్న వారిలో ఎంకీ తిరిగి అవకాశం రాక

పదవుల వెంపర్లాట

పోవచ్చునని చెబుతున్నారు. శ్రీ జనార్దనరెడ్డి తొలి విడత మంత్రివర్గంలో ఈ జిల్లాకు సంబంధించి ప్రస్తుతానికి ఒకరిద్దరికి మించి పదవులు రావని భావిస్తున్నారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు అయిన శ్రీ చనుమోలు వెంకట్రావుకు "ఆప్షిల్" చైర్మన్ పదవి ఇచ్చినట్లు వార్తలు వచ్చినా, అది ఆయనకు కాదని, పేరే శాసన సభ్యుడికి అభించిందని ఆ తరువాత వివరం తెలిసింది.

గత ముఖ్యమంత్రిపై వ్యతిరేకతను వ్యక్తం చేస్తూ రావడంలో బందరు పార్లమెంటు సభ్యుడు, శ్రీ కావూరి సాంబశివరావు ప్రధాన పాత్ర వహిస్తూ రాగా, విజయవాడ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి విద్య అనుకూలంగా వుంటూవచ్చారు. శ్రీ కావూరి నడపన చూజిబీడు శాసన సభ్యురు మాజీ మంత్రి శ్రీ పాలడుగు వెంకటరావు నిలబడి, అసమ్మతివాదిగా విన్పిస్తూ వచ్చారు.

జిల్లాలో పలుకులడి కలిగిన వరిష్ఠ చైర్మన్ శ్రీ పిన్నమనేని వర్గం డా. చెన్నారెడ్డిపై ఒక దశలో ధ్వజమెత్తినా, ఆ తరువాత, తమ వాదిని తగ్గించి, సమసమ్మతి జిల్లా మంత్రులమీద మాత్రమేనని, డా. చెన్నారెడ్డిపైన కాదని, తమ ధోరణిని మార్చుకొన్నది.

డా. చెన్నారెడ్డిపై అసమ్మతి వ్యక్తంచేస్తూ వచ్చినదారిలో ఈ జిల్లాకు సంబంధించి మరో ప్రధానమైన వ్యక్తి విజయవాడ శాసన సభ్యురాలు శ్రీమతి వంగవీటి రత్నకుమారి శాసనసభ పక్ష నాయకత్వ తరుణంలోనే డా. చెన్నారెడ్డిని ఆమె వ్యతిరేకించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే ఈసారి శ్రీ జనార్దనరెడ్డి అభ్యర్థిత్వాన్ని గట్టిగానే ఆమె సమర్థించారు. మంత్రి పదవి ఈసారి ఆమెకు తప్పని పరిస్థితి అని ఆమె అభిమానులు వాదిస్తుండగా, శ్రీ జనార్దనరెడ్డి పి.సి.సి. అధ్యక్షుడుగా కొద్ది మాసాలపాటు పనిచేసిన కాలంలో ఆమె సహచరులు విజయవాడలో ఆయనపట్ల వ్యవహరించిన తీరును ఆమె ప్రత్యర్థులు జ్ఞప్తిచేస్తూ ఆ అభిమానుల ఆశలను కొట్టిపారేస్తున్నారు.

బందరు మునిసిపల్ చైర్మన్‌గా పని చేసి, ఆ తరువాత శాసన సభ్యుడుగా ఎన్నికై, ప్రముఖ కార్మిక నాయకుడుగా వుంటున్న శ్రీ పేర్ని కృష్ణమూర్తికి మంత్రివర్గంలో అవకాశాలు వుండగలవని కొందరు అంచనా వేస్తూండగా, తూర్పు గోదావరి జిల్లా కాపులకు మంత్రివర్గంలో స్థానం లభిస్తుంది గనుక శ్రీ పేర్నికి రాకపోవచ్చునని మరి కొందరు వాదిస్తున్నారు.

అదే విధంగా శ్రీ కనుమూరికి మళ్లీ అవకాశం రావచ్చునని కొందరు భావిస్తుండగా, పశ్చిమ గోదావరి జిల్లా రాజులకు (వాస్తవానికి శ్రీ కనుమూరి ఆ ప్రాంతం వారే) స్థానం లభిస్తే, శ్రీ కనుమూరికి రాకపోవచ్చునన్నది మరి కొందరి వాదనగా వుంది.

ఇలా కూడికలు, తీసివేతలు చేసుకొంటూపోతే చివరకు శ్రీ పాలడుగు వంటి ఏ ఒకరిద్దరికో యేంచి అవకాశం తొలివిడత మంత్రి వర్గంలో రాకపోవచ్చునని అంచనావేస్తున్నారు.

జిల్లాలోని 17 నియోజకవర్గాల్లో 4 స్థానాలు ప్రతిపక్షం చేతుల్లో వున్నాయి.

ములాయంకాబినెట్‌లో కొత్తగా 46 మంది

లక్నో, డిశంబరు 21: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ములాయంసింగ్ యాదవ్ తన మంత్రిమండలిని విస్తరిస్తూ, కొత్తగా 46 మంది మంత్రులను చేర్చుకున్నారు.

ఇంతకుముందు శ్రీ యాదవ్ మంత్రిమండలిలో 15 మంది మంత్రులుండగా నవంబర్‌లోగా జరిగిన జనతాదళ్ చీలిక వల్ల అయిదుగురు మంత్రులు రాజీనామా చేశారు.

ప్రస్తుత మంత్రిమండలిలో 18 మంది క్యాబినెట్ హోదావున్నవారు, 22 మంది సహాయమంత్రులుగా వున్నారు. ఆరుగురు డిప్యూటీ మంత్రులుగావున్నారు.

గవర్నర్ శ్రీ బి.సత్యనారాయణ రెడ్డి, రాజ్‌భవన్‌లోని ఒక కార్యక్రమంలో నూతనమంత్రులచే ప్రమాణస్వీకారం చేయించారు.

మంత్రిమండలి విస్తరణతో మూడంచల హోదా సంతరించుకుంది. మొత్తం 53 మంది మంత్రులలో శ్రీమతి సుక్దామిత్రా ఒక్కరే మహిళా మంత్రిగా వున్నారు.

సరైన సమయంలో మంత్రి మండలిని విస్తరించడం జరిగిందని, ఉపమంత్రులుగా వున్నవారు వారి బాధ్యతలను సక్రమంగా నిర్వహించే విధానాన్ని బట్టి వారి హోదా పెంచడంగాని, తీసివేయడంగాని జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ యాదవ్ తెలిపారు.

రేసుల ఎంపికలు

హైదరాబాదు, డిసెంబరు 21:

శనివారం (22-12-90) నాడు జరిగే హైదరాబాద్ రేసుల ఎంపికలు.

1వ రేసు : 1. సోవాక్రాఫ్ట్
2. నుగల్‌లోఫ్
2వ రేసు : 1. ఫోర్స్‌మెజార్
2. టిటాన్
3. ఎయిర్ వింగ్స్
3వ రేసు : 1. నూరిస్తాన్
2. సిటిబ్యూటీ
3. లేడీస్‌ఫస్ట్
4వ రేసు : 1. గెస్ట్‌డాన్సర్
2. రాయల్ ఎక్స్‌ప్రస్
3. చిత్రావతి
5వ రేసు : 1. ఫైర్‌యారో
2. లార్డ్‌ట్యూడర్
3. నియోమానిషా
6వ రేసు : 1. స్వీట్‌నైటింగేల్
2. గోల్డ్‌స్పార్క్
3. రెడ్‌స్కర్ట్
7వ రేసు : 1. షంషీర్
2. సిల్వర్‌లైట్
3. సీక్రెట్ ఒపీనియన్
8వ రేసు : 1. స్నోమాన్
2. డాన్సింగ్‌బ్రిడ్
3. ముస్తాంగ్
9వ రేసు : 1. ఒలింపిక్‌స్టైమ్
2. రివర్ బెండ్
3. గాలపింగ్ బ్యూటీ
10వ రేసు : 1. బోల్డ్‌యాంజిల్
2. పైల్‌అప్
3. ధ్వని
11వ రేసు : 1. సిటిప్రిన్సెస్
2. స్లైన్‌ట్రాఫ్ట్
3. లీడ్‌సింగర్

డేస్‌బెస్ట్ : షంషీర్

జాక్‌పాట్: 7,8,9,10,11
మొదటిట్రిబుల్: 2,3,4
రెండవ ట్రిబుల్: 9,10,11
తనాలా: 3,8,10,11

టి.వి 22-12-90 శనివారం

ఉ. 7.00 ఉదయంప్రసారాలు
9.00 పెలిస్కూల్
మ. 1.00 ఉన్నతవిద్యా కార్యక్రమాలు
2.00 హిందిలోవార్తలు
2.05 ఘర్‌బాహర్
2.30 వైరైటీకార్యక్రమాలు
3.00 ఇంగ్లీషులోవార్తలు
3.05 యూత్‌టైమ్
3.30 సీరియల్
4.00 ఉన్నతవిద్యాకార్యక్రమాలు
సా. 5.00 క్రిస్టమస్‌గీతాలు
5.30 హిందీచలనచిత్రం
7.30 వార్తలు
7.50 హిందీచలనచిత్రం తరువాయిభాగం

జాతీయకార్యక్రమాలు

8.30 సమాచార్
9.00 చరిత్రహీన్-సీరియల్
9.30 ది న్యూస్
10.00 ఇన్స్పిరేషన్ ఆఫ్ టిప్పు సుల్తాన్-సీరియల్
11.00 దూసరాకదమ్ ఫెలిఫిలిమ్

ఆకాశవాణి 22-12-90 శనివారం

హైదరాబాద్ "ఎ"

ఉ. 5.55 వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తి గేయం
6.10 భక్తిరంజని
6.30 జ్యోతిపదం
7.00 ఈనాటిప్రసారవిశేషాలు
7.15 ఉదయతరంగిణి
7.45 ప్రసారతరంగిణి
ఉ. 2.30 బాలానందం
రా. 8.00 తాగృతి
8.15 రంగస్థలం
11.10 వాతావరణసూచన

హైదరాబాద్ "బి"

ఉ. 6.30 వందేమాతరం, మంగళధ్వని
7.15 యువవాణి-ఇంగ్లీషు
8.00 యువవాణి-తెలుగు
8.25 యువవాణి-హిందీ
మ. 1.30 రైల్వేసమాచారం, రఘునాథ్‌సేఠ్-వేణువాద్యం
సా. 7.05 యువవాణి-తెలుగు
రా. 8.30 శాస్త్రీయసంగీతం
9.30 రైల్వేసమాచారం, నయీరంగ్-ఉర్దూకార్యక్రమాలు
10.30 వాతావరణసూచన

ఉపాధ్యాయసంఘాలతో చర్చలుజరపాలి

హైదరాబాద్, డిసెంబర్ 21: ఉపాధ్యాయుడుగా పనిచేసి విద్యాసంస్థలతో దీర్ఘకాల సంబంధమున్న శ్రీ ఎన్.జనార్దన్‌రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన వెంటనే విద్యాసంస్థలలో తిరిగి వారానికి ఆరు రోజుల పనివిధానాన్ని ప్రవేశపెట్టినందులకు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ హర్షం వెల్లడిస్తూ ముఖ్యమంత్రి త్వరగా ఈ చర్య తీసుకున్నందుకు అభినందించింది. గత సంవత్సరకాలంలో ఉపాధ్యాయులు కొత్త సౌకర్యాలు పొందుటకు బదులు డిపార్టుమెంట్‌వారి అనుచిత ఉత్తర్వుల కారణంగా అనేక విధాల రికవరీలు పొందుతూ మనోవేదనకు గురైవున్నారు. ఈ సమస్యలు చర్చించుటకు ఎంత ప్రయత్నించినా శ్రీ చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా వున్న కాలంలో ఉపాధ్యాయ సంఘాలతో ఒక్కసమావేశంకూడా జరుపలేదు.

ఉపాధ్యాయుల ఆవేదనను గమనించి శ్రీ జనార్దన్‌రెడ్డి త్వరలో ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు శ్రీ డి.రామిరెడ్డి, ఎ.వెంకటస్వామి విజ్ఞప్తి చేశారు. వారు ఆ ప్రకటనలో ప్రభుత్వ కార్యాలయాలలోకూడా వారానికి ఆరు రోజుల పనివిధానం ప్రవేశపెట్టాలని, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు, మతసామరస్యానికి గట్టి చర్యలు గైకొనాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రైల్వే పింఛన్ అదాలత్

సికింద్రాబాద్, డిసెంబర్ 21: ఐదవ పింఛన్‌అదాలత్ యీనెల 17న రైల్ నిలయం ఆడిటోరియంలో నిర్వహించారు. హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి.వెంకట్రామిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన ప్రసంగిస్తూ ఉద్యోగుల సంక్షేమాన్ని వారు పనిచేసే సంస్థ గుర్తించాలని కోరారు. రైల్వేలు సకాలంలో క్లెయిములు పరిష్కరిస్తున్నందుకు పొగిడారు. జి.ఎం.శ్రీ మదన్, ఎం.ఎల్.శర్మ కంప్యూటర్లు తదితరసాధనాలు వాడడంద్వారా వ్యవహారనిర్వహణ మరింత సులభంగా త్వరగా జరుగుతుందన్నారు.

సికింద్రాబాదు, విజయవాడ, హుబ్లీ, గుంతకల్లులలో 271 క్లెయిములు అందినవి. 75 కేసులను పరిష్కరించి వెంటనే చెల్లింపులకు ఏర్పాటుచేశారు. సికింద్రాబాదులో 32 క్లెయిములు అందాయి. వాటి క్రింద రు.160 వేలు చెల్లించే ఏర్పాటు జరిగింది.

శ్రీ మురుగన్ స్వాగతం చెప్పారు. శ్రీ జె.ఆర్.జ్యోతి ధన్యవాదాలర్పించారు.

ఆర్.బి.ఐ.గవర్నర్ వెంకటరమణన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 21: మాజీ ఆర్థికకార్యదర్శి శ్రీ ఎస్.వెంకటరమణన్ రిజర్వ్‌బాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్‌గా నియమితులయ్యారు. ఈ నియామకాన్ని శుక్రవారం ఇక్కడ అధికారికంగా ప్రకటించారు.

7,10,ఇంటర్ పరీక్షలు ఒకేసారినిర్వహించాలి

హైదరాబాద్, డిసెంబర్ 21: ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యా సంస్థలు లేటుగా అనగా జూలై నుండి ప్రారంభించబడిన దృష్ట్యా, ఇదే సంవత్సరం 1 నెలవరకు సెన్సస్ పనిలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొనిన దృష్ట్యా, ఇంకా 8 ఫిబ్రవరి 1991 నుండి 5 మార్చి వరకు తిరిగి సెన్సస్ పనిలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొనవలసి ఉన్న కారణంగా 7, 10, ఇంటర్ పరీక్షలు ఏప్రిల్ 1991కి ముందు నిర్వహించరాదని రాష్ట్రీయ ఉపాధ్యాయ పరిషత్ సూచించింది. రాజధానీ నగరం హైద్రాబాద్‌లోనే కాక రంగారెడ్డి జిల్లాలో కూడా కర్ఫ్యూ కారణంగా పాఠశాలలు మూతపడ్డాయని, తమ ఆందోళన వ్యక్తపరుస్తూ ఈ పరీక్షలన్నింటినిని మే, 1991 మొదటివారంలో నిర్వహించి విద్యార్థి లోకానికి న్యాయం చేకూర్చాలని శ్రీ గౌడు ప్రభుత్వ పరీక్షల కమిషనర్‌కు, ఇంటర్ బోర్డు సెక్రటరీలకు మనవి చేసారు. ఇంకా ఈ 3 పరీక్షలు ఒకేరోజు నుండి ప్రారంభిస్తే బాగుంటుందని, ఉదయం 8 గంటల నుండి 11 గం.ల వరకు ఇంటర్ పరీక్షలు, 11.30 గం.ల నుండి 2.00 గం.ల వరకు 10వ తరగతి ప్రభుత్వ పరీక్షలు, 2.30 గం.ల నుండి 5.00 గం.ల లోపు 7వ తరగతి ప్రభుత్వ సాధారణ పరీక్షలు నిర్వహిస్తే బాగుంటుందని వారు సలహా యిచ్చారు.

అర్థవార్షికపరీక్షలుఇప్పుడేవద్దు

రాష్ట్రంలో 2, జనవరి 1991 నుండి పాఠశాలల విద్యార్థులకు అర్థవార్షిక పరీక్షలు జరుగనున్నాయని, ఇప్పటి పరిస్థితులలో వాటిని నిర్వహించకుండా, 4వ యూనిట్ పరీక్షలు నిర్వహించి, 4వ యూనిట్ నిర్వహించాల్సిన సమయాన అర్థవార్షిక పరీక్షలు నిర్వహిస్తే బాగుంటుందని, ఈ విషయంలో జిల్లా విద్యాశాఖ అధికారులు తగు చర్య వెంటనే తీసుకోవాలని శ్రీ ప్రకాశ్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు.

గురువారం కాచిగూడా పోలీసులు స్వాధీనం చేసుకున్న మారణాయుధాలు.

వీడియోఛాంబర్ హెచ్చరిక

హైదరాబాద్, డిసెంబర్ 21: ఆంధ్రప్రదేశ్‌లోని దాదాపు 30 మంది వీడియో క్యాసెట్ ఉత్పత్తిదారులు, విజయవాడలోని స్వర్ణాప్యాలెస్‌లో సమావేశమై, చలనచిత్రపరిశ్రమ వీడియో పరిశ్రమలు, కేబుల్ టివి, డిష్ యాంటినా వంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్న దృష్ట్యా సంఘటితంగా పోరాడాలని వీడియో ఛాంబర్‌ని ఏర్పాటు చేశారు.

ఈ వీడియో ఛాంబర్ అధ్యక్షులుగా ఆర్.వి.ఆర్. చౌదరి, ఉపాధ్యక్షులుగా ఎ. దుర్గాప్రసాద్, కోశాధికారిగా టి.అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

తెలుగుచలనచిత్ర పరిశ్రమకు సెన్సర్ కన్‌సర్నగా వీడియో ఇప్పటివరకూ పని చేస్తోంది. అయితే ఇక్కడ కేబుల్ టివి, డిష్ యాంటినా లాంటి సాధనాలు వచ్చి తెలుగుచలనచిత్ర పరిశ్రమను వీడియో పరిశ్రమను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఈ డిష్ యాంటినా, కేబుల్ టివి ఇలానే కొనసాగితే తెలుగు చలనచిత్రపరిశ్రమ వీడియో పరిశ్రమ మూతపడ పలసిందే. ఈ సమస్యల్ని పరిష్కరించేందుకు ఛాంబర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఛాంబర్ అధ్యక్షులు పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

కేబుల్ టివిలోగాని డిష్ యాంటినా లోగాని ప్రసారం చేసేందుకు ఏ వీడియో లైబ్రరీవారు, ఏ వీడియో ఉత్పత్తిదారులు పర్మిషన్ ఇవ్వరు. గనుక కేబుల్ టివి కనక్షన్‌గాని, డిష్ యాంటినా కనక్షన్‌గాని పెడతామని వస్తే వెంటనే వినియోగదారులు అడగాలి. మీ దగ్గర ఏవి క్యాసెట్స్‌కు ప్రసారానికి పర్మిషన్ ఉన్నదని, సాధారణంగా వి.సి.ఆర్.లో వి.సి.పి.లో ఇళ్లలో వేసుకునేందుకే క్యాసెట్స్ ఇస్తుంటారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలి" అని వీడియో ఛాంబర్ అధ్యక్షులు ఆర్.వి.ఆర్.చౌదరి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏ పట్టణంలోనైనా కేబుల్ టి.వి ద్వారాగాని, డిష్ యాంటినా ద్వారాగాని అక్రమంగా చట్టవిరుద్ధంగా వీడియో క్యాసెట్స్ ప్రసారం చేసినట్టు వీడియో ఛాంబర్‌కు తెలిస్తే మాత్రం చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని శ్రీ చౌదరి హెచ్చరించారు.

హౌస్‌ఫుల్ హౌస్‌ఫుల్

శోభన, లక్ష్మీకళ, గీత(రామచంద్రాపురం)నందు రోజూ 4 ఆటలు ఇతర థియేటర్లలో రోజూ 3 ఆటలు.

ముఖ్య గమనిక: అన్ని థియేటర్లలో ఉదయం ఆటలు ప్రదర్శించబడుచున్నవి. ప్రేక్షకుల సౌకర్యార్థం సెకండ్‌షోలు రద్దు చేయడమైనది.

ప్రతిరోజూ రాత్రి 9.00 గం.ల తరువాత వివిధ భారతినుండి ప్రత్యేక రేడియో కార్యక్రమంను వినగలరు.



దేవి70ఎం.ఎం/సి, హైదరాబాద్, రోజూ 3 ఆటలు 10.45, 1.45, 5.45; మనోహర్ ఎ/సి, సికింద్రాబాద్, 10.45, 2.00, 6.00; పరమేశ్వరి 35ఎం.ఎం ఎ/సి, హైదరాబాద్, 10.45, 2.45, 6.45; ఎంరాధియేటర్ ఎ/సి, ఖైరతాబాద్, 11.00, 2.00, 6.00; సత్యం70ఎం.ఎం/సి, అమీర్‌పేట్, 11.45, 2.45, 6.45; కోణార్క్70ఎం.ఎం/సి, దిల్‌సుక్‌నగర్, 11.45, 2.45, 6.45; శ్రీద్వారకామాయి/సి, మల్కాజిగిరి, 12.00, 2.45, 6.45; శ్రీరమణ70ఎం.ఎం/సి, అంబర్‌పేట, 11.00, 2.00, 6.00; అరాధన70ఎం.ఎం/సి, తార్నాక, 12.15, 2.45, 6.45; శోభన ఎ/సి, బాలానగర్; లక్ష్మీకళా70ఎం.ఎం.ఎ/సి, మూసాపేట, 11.00, 2.00, 6.00, 9.00; గీతఎ/సి, రామచంద్రాపురం, 12.00, 3.00, 7.00, 10.00

ఉదయం ఆటలు

శాంతిఎ/సి, నారాయణగూడ, ఉదయం 11.30 గం.లకు; మరజ ఎ/సి, సికింద్రాబాద్, ఉదయం 11.15 గం.లకు.

అడ్వాన్స్ బుకింగ్: దేవి70ఎం.ఎంనందు ఉదయం 11.00 గం.ల నుండి 1.00 గం.వరకు, సా.4.00 గం.లనుండి 5.00 గం.ల వరకు కలదు.

రామయ్యచిత్రమందిర్ ఎ/సి, వరంగల్; సునిల్ ఎ/సి, వరంగల్; శ్రీదేవిఎ/సి, హన్మకొండ; శ్రీనివాస, ఖమ్మం; లలితమహల్ 70ఎం.ఎం ఎ/సి, నిజామాబాద్; నటరాజ్ ఎ/సి, నిజామాబాద్; సత్యం70ఎం.ఎం/సి, ఖమ్మం, ఉదయంఆటలు; వెంకటసాయి70ఎం.ఎం/సి, కరీంనగర్; తిరుమల70ఎం.ఎం/సి, కరీంనగర్; శకుంతల